Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సారస్వత వికాస ప్రచురణలు-1

మన జాతి నిర్మాతలు

కూర్పరి :
డి. చంద్రశేఖర రెడ్డి

సారస్వత పరిషత్తు
తిలక్ రోడ్ - హైదరాబాద్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Foundation

urukul Ka

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

गुरुकुल कांगड़ी विश्वविद्यालय
कृपया पुस्तक के ऊपर कोई निशान आदि
न लगायें।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సారస్వత వికాస ప్రచురణలు-1

మన జాతి నిర్మాతలు

కూర్పరి :

డి. చంద్రశేఖర రెడ్డి

ఆంధ్ర సారస్వత పరిషత్తు

తిలక్ రోడ్ - హైదరాబాద్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ముద్రణ : 1982 మార్చి
సర్వస్వామ్య సంకలితము

మూల్యం :
రూ. 4-00

ముద్రణ
శివాజీ ప్రెస్,
సికింద్రాబాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొలి పలుకు

ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహించే కార్యక్రమాలలో గ్రంథ ప్రచురణ ముఖ్యమైనది. ఇంతవరకు ఈ ప్రచురణలు మూడు విభాగాలకు చెంది ఉండేవి. అవి పండిత సాహిత్యం, ప్రజాసాహిత్యం, బాల సాహిత్యం. వీటితో పాటు కొత్తగా వయోజన విద్యా సాహిత్యాన్ని కూడా పరిషత్తు ప్రచురించ దలచుకొన్నది. ఆ ప్రయత్నంలో భాగమే ఈ గ్రంథం.

తెలుగు భాష ఆధునిక భాషగా రూపొందడానికి, సాధారణ విద్యాగంధం కలిగిన వారిలో పఠనాసక్తిని పెంపొందించడానికి, వారికి లోకజ్ఞానాన్ని కలగ జేయడానికి తగిన గ్రంథాలు తెలుగులో చాలా తక్కువగా ఉన్న విషయం అందరికి తెలిసిందే. ఈ రంగంలో తగు మాత్రంగా కృషి చేయాలని పరిషత్తు నిశ్చయించు కొన్నది. ఇందుకు గాను 'సారస్వత వికాస ప్రచురణలు' అనే పేరిట వరుసగా సులభ శైలిలో గ్రంథాలను పరిషత్తు ప్రచురిస్తుంది. శ్రీ దేవులపల్లి రామానుజరావు, శ్రీ గడియారం రామకృష్ణ శర్మ, డా॥ కె. కె. రంగానాథాచార్యులు- వీరితో దీనికొక సంపాదక మండలిని పరిషత్తు కార్యనిర్వాహక వర్గం ఏర్పరచింది. జాతీయ నాయకులు, మన నదులు, ఇరుగు పొరుగు దేశాలు, మన దేశంలోని రాష్ట్రాలు, విజ్ఞాన వేత్తలు, తెలుగు సాహిత్య పరిచయం మొదలైనవాటి పైన వరుసగా పుస్తకాలు వెలువడుతాయి. ఈ వరుసలో 'మనజాతి నిర్మాతలు మొదటి ప్రచురణ.

కోరగానే ఈ గ్రంథం వ్రాతప్రతిని సిద్ధంచేసి ఇచ్చిన వారు శ్రీ డి. చంద్ర శేఖర రెడ్డిగారు. వారికి మా కృతజ్ఞతలు. ఈ గ్రంథాన్ని అందంగా ముద్రించి ఇచ్చిన శివాజీ ప్రెస్ వారికి కూడా కృతజ్ఞతలు.

మా ప్రచురణ కార్యక్రమానికి చేయూత నిచ్చి ఆర్థిక సహాయం చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాము.

మా ఈ కృషిని సహృదయులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు
కార్యదర్శి
ఆంధ్ర సారస్వత పరిషత్తు
తిలక్ రోడ్, హైదరాబాదు.

20- 10 -1981

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయ సూచిక

1. బంకిం చంద్ర చటర్జీ 1
2. కందుకూరి వీరేశలింగం 19
3. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 44
4. ప్రేమ్ చంద్ 73
5. సుబ్రహ్మణ్య భారతి 103

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బంకించంద్ర చటర్జీ



వందే మాతరం
సుజలాం సుఫలాం
మలయజ శీతలాం, సస్యశ్యామలాం
మాతరం వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకితయామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధురభాషిణీం
సుఖదాం వరదాం మాతరం
వందేమాతరం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్లా సాగే ఈ గీతం ఆనందమఠం అన్న నవలలోది. ముందు 'వంగ దర్శన్' అన్న పత్రికలో సీరియల్‌గా వచ్చిన ఆనందమఠం 1882లో పుస్తకరూపాన్ని ధరించింది. ఈ గీతం అలా అలా పాకి పోయి పదేళ్ళలో తనంతతనే జాతీయగీతంగా రూపొందింది. 1896 కాంగ్రేసు మహాసభలో రవీంద్రుడు దీన్నిగానంచేశాడు. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో వందేమాతరం నినాదం అయింది. నాటిబ్రిటీషు ప్రభుత్వం బెంగాలు విభజన చేసినప్పుడు ప్రజలు గొప్ప ఆందోళన జరిపారు. ఆ ఆందోళనలో వందేమాతరం ఉద్యమరూపం ధరించింది. అది ఆందోళనకారుల యుద్ధగీతమయింది. అరవిందుడు ఈ ఉద్యమ దిన పత్రికకు 'వందేమాతరం' అని పేరుపెట్టాడు. ఒక ఉద్యమచరిత్రలో, ఒకదేశ స్వాతంత్ర్య సంగ్రామానికి చిహ్నంగా ఏ యితరగీతమూ ఇంత ప్రముఖస్థానాన్ని నిర్వహించి ఉండదు. ఏనోటవిన్నా వందేమాతరమే. ఈ నినాదానికి జంకి బ్రిటీషు ప్రభుత్వం దీనిపై ఎన్నోఆంక్షలు విధించింది. అయినా ఆ అంక్షలు గీతం ప్రాధాన్యాన్ని తగ్గించడానికి బదులుగా మరింత పెంచాయి. గీతం స్వాతంత్ర్యయోధుల ఊపిరి అయింది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రవీంద్రనాథ టాగూరు రచించిన 'జనగణమన' గీతం జాతీయగీతమయింది. వందేమాతరానికి ప్రజలలో ఎంతోగౌరవం ఉంది. అందువల్ల దాన్ని ప్రభుత్వం సహాయక జాతీయ గీతంగా అంగీకరించింది. 1976లో ఈ గీతం శతజయంత్యుత్సవం జరిగింది.

ఈ శక్తివంతమైన 'వందేమాతరం' గీతాన్ని రచించింది బంకిం చంద్ర చటర్జీ.

* * *

బంకిం చంద్ర చటర్జీ క్రీ.శ. 1838 జూన్ 27వ తేదీన బెంగాలు రాష్ట్రంలో నైహాటీ దగ్గర కాంటాలపాడాలో జన్మించాడు. తండ్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాదవ చంద్ర చటోపాధ్యాయ. బంకిం చంద్రుని బాల్యం మిడ్నపూరులో గడిచింది. ఆయన తెలివితేటలు చిన్నతనంలోనే అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తాయి. వర్ణమాలను ఒక్కసారి చదవడంతోనే నేర్చేసుకొన్నాడు. ఆ స్కూల్లో ఆయన పేరు ఒక సామెత అయింది. ఎవరైనా తెలివైనా పిల్లవాడు కనిపిస్తే "నీవు త్వరలోనే ఇంకో బంకిం చంద్రుడివౌతావు" అనేవాళ్ళుఉపాధ్యాయులు. ఎక్కువగా చదువు చెప్పడం వల్ల బంకించంద్రుడి సహజ సిద్ధమైన తెలివితేటల్ని పాడుచేస్తామేమోనని భయపడే వాళ్ళు. జాగ్రత్తపడి ఆయన్ని ఒక్కసారే పెద్ద తరగతిలోకి పోకుండా చూశారు. ఎక్కువ చదవకుండానే బంకిం చంద్రుడు అతి తేలిగ్గా ఉత్తీర్ణుడయ్యేవాడు. హుగ్లీ కాలేజీలో చదువుతున్నప్పుడే ఒక పండితుడి దగ్గర సంస్కృతం నేర్చుకున్నాడు. ఒక్క సంవత్సరంలోనే ముగ్ధబోధ, రఘువంశం, భట్టి, మేఘదూత కావ్యాలు చదివాడు. నాలుగేళ్ళలో సంస్కృత భాషమీద అధికారం సంపాదించాడు.

ఐదేళ్ళ విద్యాభ్యాసం తర్వాత పదిహేడేళ్ళ వయస్సులో హుగ్లీ కాలేజీ విడిచి పెట్టాడు. చాలామంది మేధావుల్లాగానే బంకించంద్రుడి అలవాట్లుకూడా క్రమబద్ధమైనవి కావు. సంవత్సరమంతా లైబ్రరీలో ఒక మూల కూర్చుని ఏవేవో పుస్తకాలు చదివేవాడు. తీరా పరీక్షలు దగ్గరకు వచ్చిన తర్వాత ఒకసారి పాఠ్య పుస్తకాలు చదివి రాసేవాడు. ఆ మాత్రానికే ప్రథముడుగారావడమూ, ఎన్నో బహుమతులు సంపాదించడమూ జరిగేది. హుగ్లీ కాలేజీ తర్వాత బంకిం ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు. ఈ కాలేజీనే అంతకుముందు హిందూ కాలేజీ అనేవాళ్ళు. ఇక్కడ బంకిం న్యాయశాస్త్రం అధ్యయనంచేశాడు. హైకోర్టు న్యాయవాది కావాలనుకున్నాడు. ఇంతలో కలకత్తా విశ్వవిద్యాలయం ఏర్పడింది. న్యాయ శాస్త్రానికి బదులుగా సాహిత్యంతో డిగ్రీ తీసుకున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలకత్తా విశ్వవిద్యాలయం మొదటి పట్టభద్రుల్లో బంకిం ఒకడు. తర్వాత మూడేళ్ళకు న్యాయ శాస్త్రంలో కూడా డిగ్రీ తీసుకున్నాడు.

*　　*　　*

న్యాయ శాస్త్రంలో పట్టం తీసుకున్న తర్వాత జెస్సోర్‌లో డిప్యూటీ మేజిస్ట్రేట్ ఉద్యోగంలో చేరాడు బంకింబాబు. అప్పుడు ఆయన వయస్సు ఇరవై సంవత్సరాలు మాత్రమే. జెస్సోర్‌లోనే ఆయనకు దీనబంధు మిత్రాతో పరిచయం అయింది. మిత్రా బెంగాలీలో ప్రముఖ నాటక రచయిత. వీళ్ళిద్దరి స్నేహమూ తుది వరకూ కొనసాగింది. ఇక్కడే బంకిం భార్య చనిపోయింది. బంకింబాబుకు తర్వాత కాంతికి బదిలీ అయింది. ఇక్కడ ఆయన మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. తర్వాత ఖుల్నాకు బదిలీ అయింది. ఖుల్నా జిల్లాలో సుందర వనాలు వ్యాపించి ఉన్నాయి. భయంకరమైన దట్టమైన అడవి ప్రాంతం. అనారోగ్యకర వాతావరణం. మలేరియా ఎక్కువ, సముద్రపు దొంగలు స్మగ్లర్లు ఎక్కువ, పైగా తెల్ల గూండాలు. అధికారం తెల్లవాళ్ళది కాబట్టి వళ్ళు విరుచుకు తిరుగుతుండేవారు. మొత్తంమీద నివాసయోగ్యం కాకుండా మారిన జిల్లా ఖుల్నా. బంకింబాబు ఇక్కడికి డిప్యూటీమేజిస్ట్రేటుగా రాగానే విషయమంతా ఆకళింపు చేసుకున్నాడు. స్మగ్లర్లనీ, దొంగల్నీ వేటాడి పట్టుకున్నాడు. విపరీతంగా అపరాధ శుల్కం (fine) విధించాడు. జైలు శిక్షలు వేశాడు. నల్ల తెల్ల భేదం లేకుండా చట్టప్రకారం శిక్షలు విధించాడు. అతి కొద్ది కాలంలోనే ఖుల్నా జిల్లాలో మలేరియా బాధ తప్ప మరే బాధ లేకుండా చేయగలిగాడు బంకింబాబు. ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేయాలని తలచుకుంటే ఎట్లా చేయవచ్చో చేసి చూపించాడు. ఒక భారతీయ అధికారి ఇంగ్లీషు వాళ్ళని కూడా లెక్క చేయకుండా నేరాలను కఠినంగా అణచి వేయడం సాహసమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖుల్నా తర్వాత బంకింబాబు కొంతకాలం బర్నిపూర్‌లో, బెర్హాంపూర్‌లో, మాల్దేలో, హూగ్లీలో పని చేశాడు. సమర్థుడైన న్యాయాధికారికి పై ఉద్యోగం ఇవ్వడానికి బదులు ఇంగ్లీషు ప్రభుత్వం కలకత్తా సెక్రటేరియట్‌కు బదిలీచేసింది. ఇక్కడ ఆయన తాత్కాలిక సహాయ కార్యదర్శిగా పని చేశాడు. ఆ కాలంలో ఒక భారతీయుడు పొందిన ఉన్నతమైన పదవి ఇదే. సెక్రెటేరియట్‌లో బంకిం మెకాలే అనే అధికారి కింద పని చేయవలసి వచ్చింది. ఈ అధికారి మేధావి కాకపోయినా చాలా కష్టపడి పనిచేసేవాడు. లెఫ్టినెంట్ గవర్నర్ కావాలనే లక్ష్యంతో పనిచేసేవాడు. ఆఫీసుటైం అయిపోయింతర్వాత కూడా కూర్చుని పని చేసుకునేవాడు. తనలాగే అంతా పనిచేయాలని భావించేవాడు. కాని బంకింబాబు మాత్రం ఆఫీసుటైం పూర్తికాగానే వెళ్ళిపోయేవాడు. ఒకసారి మెకాలే బంకింబాబును ఈ విషయంలో తీవ్రంగా మందలించాడు. అప్పుడు ఆయన చెప్పిన సమాధానం "నీవు కష్టపడి పనిచేయడం సహజమే. ఎందుకంటే నీవు పాలకవర్గానికి చెందినవాడివి. పైకిపొయ్యే అవకాశాలున్నాయి. ఏమో ఎవరు చూడవచ్చారు? లెఫ్టినెంటు గవర్నర్‌వి కూడా అవుతావేమో. కాని నేను నీ ఉదాహరణని ఎందుకు పాటించాలి? నేనింతకంటే పైకి పోయేదేమీలేదు. ఇదే నా చివరి ప్రమోషను. ఇంకాపైన నాకేమొస్తుందని. విపరీతంగా పనిచేసి చావును కొని తెచ్చుకోవడం నా కిష్టంలేదు అని" ఈ సమాధానానికి ఫలితమే అలీపూర్‌కు బదిలీ. అక్కడ మన్రో అనే ప్రెసిడెన్సీ కమీషనరుండేవాడు. ఒకరోజు త్రోవలో కన్పించిన మన్రోకు నమస్కారం చేయకుండానే, గమనించకుండానే వెళ్ళిపోయాడు బంకింబాబు. కనిపించిన ప్రతి తెల్లవాడికీ నమస్కారం పెట్టడం ఆయన కిష్టంలేదు. దీంతో ఆగ్రహోదగ్రుడై మన్రో ఒరిస్సాలోని జహాజ్‌పూర్‌కు బదిలీ చేయించాడు. జహాజ్‌పూర్ చేరీ చేరకముందే మళ్ళీ హూగ్లీకి బదిలీచేశారు. కొంత కాలం తర్వాత అలీపూర్‌కి బదిలీ చేశారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1858లో ఉద్యోగంలో చేరిన బంకింబాబు 1891లో పదవీ విరమణ చేశాడు. అప్పటికే అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. విశ్రాంతి తీసుకోవాలనుకున్నాడు. 1894 మొదట్లోనే తీవ్రంగా జబ్బు పడ్డాడు. అదే సంవత్సరం ఏప్రిల్ ఎనిమిదిన కన్ను మూశాడు.

*   *   *   *

బంకింబాబు యవ్వనంలో అడుగు పెట్టేనాటికి 1857 లో సిపాయీల తిరుగుబాటు జరిగింది. దీన్నే మనం భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం అంటున్నాం. ఈ తిరుగుబాటు ఓడి పోయింది. ఇంగ్లీషు వారి పలుకుబడి పరాకాష్ఠకు చేరుకుంది. 19వ శతాబ్దం రెండోభాగంలో ఉన్నంతగా ఇంగ్లీషు వాళ్ళ ప్రభావం భారతదేశం మీద మరెప్పుడూ లేదని చెప్పవచ్చు. అప్పటికే రాజా రామమోహనరాయ్, రాజ నారాయణ్ బోస్, దేవేంద్రనాథ టాగూరు, ఓఖయ్‌కుమార్ దత్త్, మైకేల్ మధుసూదనదత్త్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌లు రంగ ప్రవేశం చేశారు. ఈ మేధావుల వరుసలో చివరివాడు బంకింబాబు. వీళ్ళు ఏది చేసినా పెద్ద ఎత్తున చేసేవాళ్ళు. మైకేల్ మధుసూదనదత్త్ ఇంగ్లీషు, బెంగాలీ, సంస్కృతం, గ్రీకు, లాటిన్, ఇటాలియన్, ఫ్రెంచి భాషల్లో పండితుడు. ఫ్రెంచిలో మాతృభాషలో లాగానే రాయగలడు.

ఆంగ్ల సంస్కృతి ప్రభావం విస్తారంగా ఉండి, ఇంగ్లీషు చదువుకున్న మధ్యతరగతి ప్రజలు ఇంగ్లీషు వాళ్ళను అనుకరించ సాగారు. మధ్య తరగతిలో చాలామంది ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకులు కాదు. ఆనాడు ఇంగ్లీషులో కవిత్వం రాయడం, ఇంగ్లీషులోనే మాట్లాడటం 'సభ్యత'గా భావించే వాళ్ళు. బెంగాలీలో రాయడం 'అనాగరికత' అని ఆంగ్ల విద్యార్థులు తలచేవాళ్ళు. సంస్కృత పండితులు బెంగాలీని 'గ్రామ్యం' అని నిరసించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇటువంటి సమయంలో మైకేల్ మధుసూదనదత్త్, ఈశ్వర చంద్రగుప్త మొదలైనవాళ్ళు బెంగాలీలో రాయడం ప్రారంభించారు. చాలా మంది లాగానే బంకింబాబు కూడా మొదట్లో ఇంగ్లీషులోనే రాశాడు. ఆయన తొలినవల 'రాజ మోహన్స్‌వైఫ్' కిశోరీచంద్ మిత్రా పత్రిక 'ఇండియన్ ఫీల్డ్'లో ధారావాహికంగా వచ్చింది. అయితే ఈ ప్రయత్నాన్ని బంకింబాబు కొనసాగించలేదు. ఈ విషయంలో మధుసూదనదత్త్‌తో ఈయన్ను పోల్చవచ్చు. మధుసూదనదత్త్ తొలి కవిత కాప్టివ్‌లేడీ (Captive Lady). తర్వాత ఇంగ్లీషులో మళ్ళీ కవిత్వం రాయలేదు దత్త్. బంకింబాబు కూడా 'రాజమోహన్స్ వైఫ్' తర్వాత మళ్ళీ ఇంగ్లీషులో నవల రాయలేదు.

ఒకప్పుడు బెంగాలీభాష ధర్మసంకీర్తనకు మాత్రం పనికి వచ్చింది. బంకింబాబు కాలానికి అద్భుత రసప్రధానమైన కథలు, ఉబుసుపోకకు చదువుకునే రచనలు మాత్రమే బెంగాలీలో వస్తూఉన్నాయి. బంకింబాబుకు కొంచెం ముందుగా మాత్రమే బెంగాలీలో సృజనాత్మక రచనలుచేసే ప్రయత్నం ప్రారంభమయింది. సంస్కృత పదభూయిష్ఠంగా రచనలుండేవి.

బంకింబాబు స్వయంగా సంస్కృతంలో మంచి పండితుడు. ఆయన సంస్కృతపాండిత్యం నిరాడంబరమైన బెంగాలీ రచనకు ఏమీ అడ్డంరాలేదు. తన సంస్కృతపాండిత్యాన్ని ఒక నూతన రచనాశైలిని సృష్టించుకోవడానికి వినియోగించుకున్నాడు. అంతకుముందున్న సంస్కృతభాషాదాస్యం నుండి బెంగాలీని విముక్తం చేశాడు. తరువాతి రచయితలకు ఒక ఆదర్శాన్ని సృష్టించాడు.

వచన రచన ఎలా ఉండాలన్న విషయంలో బంకింబాబుకు స్పష్టమైన అభిప్రాయం ఉంది. 'గద్య ఎంత సుబోధమైతే సాహిత్యం అంత ఉన్నతికి వస్తుంది. ఏ సాహిత్యం అయిదారుగురికోసం రాయబడుతుందో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ సాహిత్యం జగత్తులో ఎందుకూ పనికిరాదు' అన్నాడు బంకింబాబు. తన అభిప్రాయానికి అనుగుణంగానే రచనలు చేశాడు.

* * *

బంకింబాబు మొదట కవిత్వం రాశాడు. తొలికవిత 'సంవాద ప్రభాకర' అన్న పత్రికలో వచ్చింది. 'రాజమోహన్స్ వైఫ్' అన్న ఇంగ్లీషు నవల 'ఇండియన్ ఫీల్డ్' పత్రికలో ధారావాహికంగా వచ్చింది. బెంగాలీ సాహిత్యంలో బంకింబాబు మొదట ప్రయత్నం దుర్గేశనందిని. 1865లో వ్రాశాడు, నవలారచనలో భారతీయ సాహిత్యంలోనే ఇది నూతన శకారంభం. ఖుల్నాలో ఉన్నప్పుడు ఈ నవల రాయడం ప్రారంభించి బర్నిపూర్‌లో పూర్తిచేశాడు. కొన్ని చారిత్రకాంశాలను తీసుకొని ఎన్నో కల్పనలను చేర్చి ఈ నవలను రచించాడు బంకిం. ఈ నవలలో శృంగార వీర రసాలను పోషించాడు. కథానిర్మాణంలో అంత పటిష్ఠత లేకపోయినా ఉత్కంఠ పుట్టించే నవల ఇది. చారిత్రకమైన యుద్ధ గాథలో ప్రేమ గాధను కలిపాడు.

బర్నిపూర్‌లో ఉండగానే కపాలకుండల, మృణాళిని, విషవృక్ష అనే నవలల్ని కూడా రచించిచాడు. కపాల కుండల ఆయన రెండవ నవల. 1866లో రాసింది. బంకింబాబుకు భవభూతి నాటకాలంటే ఇష్టం. అందుకే మాలతీ మాధవంలోని కపాలకుండల పాత్రను గుర్తుపెట్టుకొని తన నవలకు ఆపేరే పెట్టుకున్నాడు. కళాత్మకంగా ఈ నవల పరిపూర్ణతను సాధించింది. ఈ నవలలో పూర్తిగా భిన్నధృవాలకు చెందిన ఇద్దరు స్త్రీల చరిత్రను వర్ణించాడు బంకింబాబు. కపాల కుండల ఆనందానికి, అధికారానికి దూరంగా, అలౌకికంగా, సమాజానికి సంబంధం లేకుండా ఎక్కడో సముద్ర తీరంలో ఒక కాపాలికుడి దగ్గర పెరిగింది. కాపాలికుడు తాంత్రికుడు. అతడు బలిచేసే మనుషులంటే కపాలకుండలకు జాలి. ఆ జాలి వల్లే ఆమె నవకుమారుని రక్షించింది. వివాహం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
చేసుకుంది. తన వివాహ జీవితం విషాదమయ మౌతుందని ఊహించు కుంటుంది. అనుకున్నట్లుగానే ఆమె జీవితం విషాదాంతమౌతుంది. మోటీ బీబీ అధికారయుతమైన దర్బారు జీవితానికలవాటుపడ్డస్త్రీ. కుట్రలు, కుతంత్రాలు, అధికారంవల్ల వచ్చిన ఆనందం ఆమెకు పరమార్థం. మెహరున్నీసా పరిచయంతో వీటిపై విసుగుపుట్టి భర్త నవకుమారుణ్ణి మళ్ళీ ప్రేమించడం ప్రారంభిస్తుంది. అప్పటికే అతడు కపాలకుండలను పెళ్ళి చేసుకుంటాడు. జీవితంలో ఆనందాన్ని మరొక స్త్రీతో పంచుకోవడం ఆమెకిష్టంలేదు. అందుకనే కపాలకుండలను అడ్డం లేకుండా చేసుకుంది.

బంకింబాబు మూడోనవల మృణాళిని. 1869లో రాశాడు. ఈ నవలలోని యితివృత్తం కల్పితమే అయినా ఒక చారిత్రకాంశాన్ని పున ర్నిర్మించే ప్రయత్నం చేశాడు బంకింబాబు. చరిత్రలో భక్తియార్ ఖిల్జీ కేవలం పదిహేడుగురు గుఱ్ఱపురౌతులతో బెంగాల్‌ను ఆక్రమించుకున్నా డని చెప్తారు. బంకిం ఈ విషయాన్ని నమ్మలేదు. అది అబద్ధం అని చూపించడానికి ఈ నవల రాశాడు. బెంగాల్ మొత్తాన్ని ఖిల్జీ ఆక్ర మించుకోలేదంటాడు. కొద్ది భూభాగాన్ని మాత్రమే ఆక్రమించుకున్నా డంటాడు. ఈ ఆక్రమణ వెనుక మూడంశాలున్నాయి. ఒకటి వృద్ధరాజు అసమర్థత, మూఢ విశ్వాసాలు. రెండు మంత్రి పశుపతి చేసిన ద్రోహం. మూడు వెనుక దాగి వస్తున్న భక్తియార్ ఖిల్జీ ఇరవై అయిదు వేల సైన్యం. ఈ నవలలో విశిష్టమైన పాత్ర మనోరమ. బంకింబాబు ఈ నవలలో విధ్యుక్త ధర్మాన్ని గూర్చి, ఆత్మ సంయమనం గూర్చి పదే పదే చెప్తాడు. కాని మనోరమ విశృంఖలమైన వాంఛల ఉన్నతత్వాన్ని అద్భుతంగా సమర్థిస్తుంది.

బంకించంద్రుని నాలుగో నవల విషవృక్షం. 1873లో రాశాడు. ఏవిధమైన చారిత్రక స్పర్శ లేకుండా రాసిన మొదటి సామాజిక నవల ఇది. ఈ నవలలో విధవా వివాహం, బహు భార్యాత్వం అన్న రెండు అంశాలు చోటు చేసుకున్నాయి. బంకింబాబు వీటిని సమస్యలుగా స్వీక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రించలేదు. పరిష్కారం చూపించాలని ప్రయత్నించలేదు. ఈ కథలో పాత్రలు విధి నడిపించినట్లుగా నడుస్తాయి. పాత్రలు ముందు జరగబోయేది హెచ్చరికగా తెలిసినా అటువేపే నడుస్తాయి. కీడు జరుగుతుందని తెలిసినా దానినుండి తప్పించుకోలేవు. గ్రీకు విషాదాంత నాటకాల పద్ధతిలో సాగిన కథ ఇది.

1873లో 'ఇందిర' అన్న కథను, 1874లో 'ఉంగర ద్వయం' అన్న కథను రాశాడు బంకింబాబు. వీటిని కథలనడంకంటే చిన్న నవలలనడం బాగుంటుంది. 'ఇందిర' సమకాలీనమైన కథే. ఇందిర పెళ్ళయిన తర్వాత భర్త ఉద్యోగాన్వేషణకు వెళ్తాడు. మళ్ళీ తిరిగి వచ్చే టప్పటికి ఎనిమిదేళ్ళు పడుతుంది. ఈ మధ్య కాలంలో ఆమె తండ్రి గారింట్లోనే ఉంటుంది. జీవితం సుఖంగానే గడుస్తున్నా భర్తనుకలుసుకోవాలన్న ఆకాంక్ష బలంగా ఉంటుంది. భర్తతిరిగి వచ్చాడని తెలియగానే భర్త వద్దకు బయల్దేరుతుంది. పల్లకీలో వెళ్తుండగా బందిపోటు దొంగలు దోచుకుంటారు. ఎలాగో తప్పించుకొని సాహసయాత్ర చేసి భర్తను కలుసుకొంటుంది ఇందిర.

ఉంగర ద్వయం సమకాలీనమైన కథకాదు-ఎప్పుడో ప్రాచీన కాలంలో తామ్రలిప్తి పశ్చిమ తీరంలో ప్రధాన రేవు పట్టణంగా ఉన్న కాలం నాటిది.

బంకింబాబు తర్వాత నవల 'చంద్రశేఖరుడు'. 1875లో రచించాడు. ఇందులో మళ్ళీ చారిత్రక ఇతి వృత్తాన్ని తీసుకున్నాడు. మీర్‌ఖాసిం ఇంగ్లీషువాళ్ళను తరిమే ప్రయత్నం చేసి విఫలుడు కావడం ఇతివృత్తం. మీర్‌ఖాసింకు జ్యోతిషం మీద నమ్మకం. అతని జ్యోతిష్కుడు చంద్రశేఖరుడు. ఇతని భార్య శైవలిని. ఆమె చిన్నతనంలోనే ప్రతాపుడనే యువకుణ్ని ప్రేమిస్తుంది. వివాహం జరుగదు. ఇద్దరూ ఆత్మ హత్య చేసుకోవాలనుకుంటారు. శైవలిని వెనుకాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుంది. చంద్రశేఖరుని వివాహం చేసుకుంటుంది. అయినా ప్రతాపుని కలుసుకోవాలనే ప్రయత్నిస్తుంది. కలుసుకుంటుంది. ప్రతాపుడు ప్రభుత్వంతో సాహసంగా పోరాడి మరణిస్తాడు. శైవలిని పునః శుద్ధి పొంది ఇల్లు చేరుతుంది. కట్టుబాట్లకే విజయం లభించింది.

బంకింబాబు 1877లో 'రజని' అనే నవలను రచించాడు. ఇది రజని అనే అంధ బాలిక కథ. రజని భావాలను, ఆవేశాలను, కోరికలను, వ్యక్తపరచి ఆవిష్కరించే ప్రయత్నం చేశాడు బంకింబాబు. ఈ విషయంలో సఫలుడయ్యాడు కూడా. ఈ నవలలోనే లవంగలత కథ ఉపాఖ్యానంగా వస్తుంది. ఈ కథ శరత్‌బాబు 'దేవదాసు' కు మూలమనదగింది. దేవదాసులోని పార్వతిలాగానే ఇందులో లవంగలత కూడా ప్రేమించిన యువకుడికి బదులు రెండో పెళ్ళి ముసలివాణ్ణి వివాహం చేసుకుంటుంది. ఇతనికి మొదటి భార్యకూడా జీవించే ఉంటుంది. లవంగలత భర్తను ప్రేమించడానికి తన జీవితాన్ని భర్త చుట్టే అల్లుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఈ ప్రయత్నంలో భాగంగానే ప్రేమించిన యువకుణ్ణి ద్వేషిస్తుంది. కాని యీ విరక్తి ఆత్మవంచనలాగా కనిపిస్తుంది. దగ్గరకు వస్తే తన సంయమనం చెడిపోతుందేమోనన్న భయం ఆమెది. తనకు పరీక్ష పెట్టవద్దని, దగ్గరకు రావద్దని ప్రార్థిస్తుంది.

బంకించంద్రుడు 1878లో 'కృష్ణకాంతుని వీలునామా' రచించాడు. దీనికి 'విషవృక్ష'నికీ పోలికలున్నాయి. 'విషవృక్షం' లో లాగానే ఇందులోకూడా ఒక విధవ ప్రాధాన్యత వహించింది. గోవిందలాల్ సుఖప్రదమైన వైవాహిక జీవితాన్ని గడుపుతుంటాడు. అతనిని రోహిణి అన్న వితంతువు ఆకర్షించింది. ఆమెతో లేచిపోతాడు. కొంతకాలం సుఖంగానే గడుస్తుంది. తర్వాత ఆమె మరో వ్యక్తి వైపు ఆకర్షింపబడుతుంది. అది భరించలేక గోవిందలాల్ రోహిణిని హత్య చేస్తాడు. రోహిణి పాత్రపై బంకింబాబు సానుభూతి చూపించలేదని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలామంది విమర్శించారు. తన నవల లన్నింటిలో ఆయనకు ఎక్కువ నచ్చిన నవల ఇదే నంటారు.

రజని, కృష్ణకాంతుని వీలునామా ఈ రెండు నవలల మధ్య కాలంలో బంకింబాబు 'రాధారాణి' అన్న చిన్న నవలను రాశాడు.

1882లో బంకింబాబు 'రాజసింహుడు' అన్న చారిత్రాత్మక నవలను రచించాడు. ఆయన నవలల్లో చాలా నవలలకు చారిత్రకమైన పునాది ఉన్నది. అయినా ఆయన వాటిని చారిత్రక నవలలుగా భావించ లేదు. 'రాజసింహుడు' మాత్రం ఆయన దృష్టిలో చారిత్రక నవలే. హిందువుల వీరత్వాన్ని నిరూపించడంకోసం ఈనవల వ్రాశాడు. ఔరంగ జేబుకు, రాజపుత్ర వీరుడు రాజసింహునికి జరిగిన పోరాటమే ఇందులో ఇతివృత్తం. బంకింబాబు ఔరంగజేబును ముసలితనం వల్ల మతి తప్పిన వ్యక్తిగా చిత్రించాడు.

'ఆనందమఠం' బంకింబాబు రచనలన్నింటిలోకి ప్రసిద్ధి చెందిన నవల. అందుకు కారణం 'వందే మాతరం' గీతం ఈనవలలో భాగం కావడమే. బంకింబాబు వందేమాతరం గీతాన్ని చాలాముందే రాశాడు. ఆ గీతాన్ని ఇముడ్చుకోకలిగిన నవలను తర్వాత అల్లాడు. ఈగీతం భారత జాతి చైతన్యానికి ప్రతీక అయింది. 'ఆనందమఠం' రచనా కాలం 1882. ఇతివృత్తం అంత పటిష్ఠమైందికాదు. 1770 ప్రాంతంలో ఉత్తర బెంగాల్‌లో సన్యాసులు తిరుగుబాటు చేశారు. ఆ తిరుగుబాటును ఆధారంగా చేసుకొని బంకింబాబు ఈ నవల రాశాడు. దేశంలో వచ్చిన క్షామానికి నాటి బ్రిటీషు ప్రభుత్వం కారణమని సన్యాసులు నిర్ణయించారు. అందు వల్ల బ్రిటీషు ప్రభుత్వాన్ని నాశనం చేయాలని ప్రతిన పూనారు. సత్యానందుడనే సన్యాసి 'ఆనందమఠ' స్థాపకుడు. అతడు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. సన్యాసుల తిరుగుబాటుకు బంకింబాబు మత రాజకీయపరమైన అర్థాన్నిచ్చాడు. వారిని స్వార్థంలేని దేశభక్తులుగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిత్రించాడు. భగవద్గీత ననుసరించి జీవించే నిష్కామయోగులుగా చిత్రించాడు. తమకంటే ఎన్నో రెట్లు బలమైన బ్రిటీషు సైన్యాన్ని ముందువెనుకలు చూడక ఎదుర్కొన్న సాహస వీరులుగా వర్ణించాడు. ఈ తిరుగుబాటు విఫలం కావడానికి వారిలో ఉన్న లోపాలే కారణమని చూపించాడు బంకింబాబు. ఆయన ఈ నవలలో మరో మౌలికమైన అంశాన్నికూడా వెలుగులోకి తెచ్చాడు. అది విప్లవకారుల కుటుంబ జీవనం. విప్లవకారుడికి భార్యాపిల్లలూ ఉండాలా? వాళ్ళు అతని కార్య క్రమానికి అడ్డంకులు కారా? బంకిం సహజసిద్ధమైన జీవన విధానానికే అనుకూలుడుగా కనిపిస్తాడు. 'ఆనందమఠం' వందేమాతరం' రెండూ బెంగాల్‌నే ఆధారం చేసుకున్నా అవి మొత్తం భారతదేశానికి సంబం ధించినవి.

బంకించంద్రుడి తరువాతి నవల 'దేవీ చౌధరాణి', 1884 లో రాశాడు. వారన్ హేస్టింగ్స్ భారతదేశంలో బ్రిటీషు పరిపాలనా యంత్రాంగాన్ని ఇంకాపటిష్ఠంచేయక ముందటికథ. చివరి మహమ్మ దీయ నవాబులు పరిపాలిస్తున్నారు. దేశమంతా అరాచకం వ్యాపించింది. దోపిడీలు దొంగతనాలు ఎక్కువయ్యాయి. బెంగాలులో జిల్లాలకు జిల్లాలనే దోపిడి దొంగలు ధ్వంసంచేశారు. ఆ దొంగల్లో భవానీ పాఠక్, దేవీ చౌధరాణి అనే వాళ్ళున్నారు. ఈ అస్పష్టమైన చారిత్రకాంశాన్ని తీసుకుని బంకింబాబు ఈ నవల రాశాడు. బంకిం ఈ దోపిడి దొంగల్ని ధర్మ సంస్థాపనకోసం కంకణం కట్టుకున్న యోధులుగా చిత్రించాడు.

ప్రఫుల్లముఖి ఒక సామాన్య స్త్రీ. మామగారికి తమకుటుంబం గురించి ఒక ఆధార రహితమైన అపనింద తెలిసింది. అందువల్ల భర్త ఇంట్లో స్థానాన్ని కోల్పోయింది. భవానీపాఠక్ అనే బందిపోటు నాయకుణ్ణి కలుసుకుంది. భవానీ పాఠక్ పండితుడు. ధర్మ రక్షణకోసం నిలబడినవాడు. ఆమెను తీర్చి దిద్దుతాడు. దేవీ చౌధరాణిగా మారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్తాడు. దేవీ చౌధరాణి నాయకత్వం వహించి శిష్టరక్షణ, దుష్ట శిక్షణ చేస్తుంది. వ్యక్తిగత స్వలాభం, భయంలేని అనాసక్తగా రూపొందు తుంది. కాని కొంతకాలం తర్వాత భర్తను కలుసుకోగానే గృహ జీవితం పైకి మనసు మళ్ళుతుంది. కొన్ని దైవికమైన సంఘటనలు జరుగు తాయి. చౌధరాణి భర్త యింటిని చేరుకొంటుంధి. గృహధర్మ నిర్వ హణలో అందరి అభిమానాన్ని చూరగొంటుంది. గృహస్థధర్మానికే బంకింబాబు ప్రాధాన్య మిచ్చినట్లు కన్పిస్తుంది.

బంకింబాబు చివరి నవల సీతారాం. దీన్ని 1887లో రాశాడు. మోహ పాశంలో చిక్కుకున్న ఒక వ్యక్తి పతనం ఇందులో ఇతి వృత్తం. ఒక స్త్రీ కోసం కథానాయకుడు సీతారాం సర్వస్వం కోల్పో తాడు. ఈ నవలలో కూడా బంకిం స్త్రీ సామాన్యమైన గృహిణీ ధర్మాన్ని నిర్వర్తించవలసిన అవసరాన్ని సూచించాడు.

* * *

బంకించంద్ర చటర్జీ నవలలన్నింటిలోనూ స్త్రీ పాత్రలు ప్రముఖ మైనవి. అనేక రకాల స్త్రీ పాత్రల్ని సృష్టించాడు బంకింబాబు. 'దుర్గేశ నందిని'లో విమల, 'కపాలకుండల'లో కపాల కుండల, మాటీబీబీ, 'మృణాలిని'లో మనోరమ, 'విషవృక్షంలో సూర్యముఖి. కుందనందిని, 'ఇందిర'లో ఇందిర, 'చంద్రశేఖరుడు'లో శైవలిని, 'రజని'లో రజని, లవంగలత, 'కృష్ణకాంతుని వీలునామా'లో భ్రమర, రోహిణి, 'రాజసింహుడు'లో జేబున్నీసా, ధారియా, 'దేవీ చౌధరాణి'లో ప్రఫుల్లముఖి, 'సీతారాం'లో శ్రీ విశిష్టమైన పాత్రలు.

బంకింబాబు స్త్రీ సమస్యల్ని సమస్యలుగా గుర్తించలేదు. విధవా వివాహాన్ని రెండు నవలల్లో చర్చించాడు.దానిపట్ల ఆయనకెంతసుముఖత ఉందో తెలియదు. ఆయన రచనల్ని బట్టిచూస్తే విముఖతే ఉన్నట్లని పించవచ్చు. ఎందు కంటే కథకు దూరంగా ఆయన సమస్యని విచా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రించలేదు. రెండునవలల్లోనూ వితంతువులు వివాహితులైన పురుషుల పట్లే ఆకర్షింపబడ్డారు. మరో స్త్రీ వైవాహిక జీవనాన్ని భగ్నంచేసే సందర్భాలను ఎవరూ హర్షించరు. బంకింబాబు ఇంకో రకమైన సంఘటనలనెందువల్ల కల్పించుకోలేదో.

ఆయన నవలల్లో ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీల సందర్భాలెక్కువ. గృహిణిగా స్త్రీ స్థానాన్ని గుర్తుచేయడానికి బంకింబాబు ఎక్కువగా ప్రయత్నించాడు.

*   *   *

కేవలం కాల్పనిక నవలల రచనతో బంకింబాబు తృప్తిచెందలేదు. బెంగాలు ప్రజల మేధా సంపత్తికి పదును పెట్టడం, సాంస్కృతిక పునరుజ్జీవనం తీసుకురావడం ఆయన లక్ష్యాలు. ఈ ఆదర్శాలతో రచనలు సాగించాడు. ఈ ఆశయంతోనే బెర్హాంపూరులో ఉన్న కాలంలో 1872లో 'వంగదర్శన్' అనే మాస పత్రికను స్థాపించాడు. నాలుగేళ్ళు సంపాదకుడుగా ఉన్నాడు. ఇందులో ధారావాహికంగా వచ్చిన బంకించంద్రుడి మొదటి నవల 'విషవృక్షం' దాదాపు తర్వాత వచ్చిన ఆయన నవలలన్నీ మొదట 'వంగదర్శన్'లోనే ప్రచురితమయ్యాయి. ఇందులో నవలలు, వ్యాసాలు, హాస్యరచనలు, విషయ వివరణచేసే వచనరచనలెన్నో వచ్చాయి. ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాహిత్య విమర్శలు, పుస్తకసమీక్షలుకూడా ఇందులో వచ్చేవి. 1877లో బంకింబాబు సోదరుడు దీనిని పునరుజ్జీవింప జేశాడు. బంకిం దానికి పట్టుకొమ్మగా నిలచాడు. బంకిం 'వంగదర్శన్'లో తన రచనలు ప్రచురించడమేకాక, అందులో ప్రచురించబడే రచనలకు ఒక స్థాయిని కల్పించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బంకింబాబు నవలల్లో హాస్యం పాలుతక్కువ. ఆయన తన వ్యాసాల్లో ఈలోటు తీర్చాడు. 'వంగదర్శన్'లో ఎన్నో హాస్య రచనలుచేశాడు. ఇవి తరువాత 'లోకరహస్య' అనే పేరుతో గ్రంథ రూపాన్నిధరించాయి. ఆయన 'కమల కాంతేర్ దఫ్తార్' విశిష్టమైన రచన. దీనికి ఇంగ్లీషులో డీక్విన్సీ రాసిన 'Confession of Opium Eater' అన్న రచనతో చాలాస్వల్పమైన పోలిక మాత్రండుంది. ఊహా కల్పితమైన భ్రమ, వ్యంగ్యం, పాండిత్యం, చమత్కారం అన్న ఈ వ్యాసాలు ఆదర్శవాదంతోకూడి ఉన్నాయి. బంకింబాబు ఎన్నో వైజ్ఞానిక వ్యాసాలు కూడారాశాడు.

* * *

బంకించంద్రచటర్జీ గొప్పవిమర్శకుడుకూడా. సంస్కృతం బాగా చదువుకున్నాడు. అయినా సంస్కృత లాక్షణికుల విమర్శ సూత్రాలను గుర్తించలేదు. తనే ఒక ప్రత్యేకమైన సాహిత్య విమర్శనాపద్ధతిని కల్పించుకున్నాడు. గీత కావ్యానికి ఆయన మంచినిర్వచనం ఇచ్చాడు. 'మానవుడు ఇతిహాసం ద్వారా, నాటకంద్వారా కొన్ని ఉద్వేగాలను వ్యక్తీకరించలేడు. అటువంటి ఉద్వేగాలు, భావాలు ఏకపాత్రముఖంలో లేక ఆత్మాశ్రయంగా గీతరూపాన్ని సంతరించుకుంటాయి. తక్కిన రచనలకంటే ఇందులో ఉద్వేగం ఎక్కువ. అని చెప్తాడు. గీతకావ్యాల మీద, విద్యాపతి జయదేవులమీద రాసిన వ్యాసాలు ఆయన పరిశీలనా దృష్టికి ఉదాహరణలు. అనుభవం, సానుభూతి, సృజనాత్మకమైన ఊహ ఈ మూడింటి సమ్మేళనమే గొప్పరచయిత లక్షణంగా విశ్లేషించాడు.

బంకింబాబుకు శ్రీకృష్ణతత్వం ప్రీతిపాత్రమైనది భారత, భాగవత, హరివంశాది పురాణాలను పరిశోధించాడు. కృష్ణ తత్వాన్ని తెలియజెప్పటానికి కృష్ణ చరిత్ర, ధర్మతత్వమనే రెండు గ్రంథాల్నీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాశాడు, తన నవలల్లో కూడా అక్కడక్కడా వైష్ణవతత్వం గురించి చర్చించాడు. ఆయన దృష్టిలో శ్రీకృష్ణుడు సంస్కృతీమూర్తి. ఈ గ్రంథాలు ఆయన పరిశోధనా శక్తినివిమర్శ ప్రతిభనూ వెల్లడిస్తాయి.

* * * *

బంకింబాబు సంస్కర్తకాదు. ఏ సంఘ సంస్కరణలనూ ప్రచారం చేయలేదు. పైగా సంస్కర్తలను కొంత పరిహాస దృష్టితోనే చూచాడు. సాంఘిక దురాచారాలు నైతిక, రాజకీయ చైతన్యంవల్లే తొలగి పోతాయంటాడు.

ప్రభుత్వం స్వదేశీయమైందా, విదేశీయమైందా అన్న ప్రశ్నకూడా బంకింబాబుకు ముఖ్యమైంది కాదు. సంపూర్ణంగా ప్రజల ప్రగతికి పనిచేస్తే ఏ ప్రభుత్వమైనా పరవాలేదు. మొగల్, బ్రిటిషు ప్రభుత్వాలు భారతీయ మేధావుల్ని సరిగ్గా ఉపయోగించుకోలేదని బంకిం చింతించాడు. బహుశా తనఉద్యోగ జీవితమే దృష్టిలో ఉంచుకొని ఉంటాడు. ప్రజా శ్రేయస్సు అంటే కొంతమంది వ్యక్తుల శ్రేయస్సుకాదు, సమాజంలో అన్నివర్గాలకు చెందిన ప్రజల శ్రేయస్సని చెప్పాడు. బంకింబాబు సర్వజన సమానతావాది. కిందటి శతాబ్దంలోనే దున్నే వాడిదేభూమి అన్నాడు. కాని ఆయనకు భగవంతుని మీద నమ్మకం ఉంది. సమస్త కార్యాల్నీ భగవదంకితం చేయాలన్నాడు. భక్తి హీనమైనప్పుడు ప్రాణత్యాగం కూడా ఎందుకూ కొరగాదన్నాడు.

* * *

బంకింబాబు గొప్ప పండితుడు, కవి నవలా కారుడు, వ్యాసకర్త, తత్త్వవేత్త, న్యాయవాది, విమర్శకుడు భాషావేత్త, మత తత్త్వాన్ని కనుక్కున్నాడు. ఆయన తన రంగాన్ని ఎన్నుకున్నాడు. అది వచనరచన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అందులో తన పాండిత్యాన్ని, వివిధ విషయ పరిజ్ఞానాన్ని చూపించే ప్రయత్నం చేయలేదు. వాటిని నిరాడంబరంగా రచించాడు.

ఆనాటి కవిత్వం కంటే బంకింబాబు నవలలే ఎక్కువగా బెంగాలీ సమాజాన్ని స్పష్టంగా చిత్రించాయి. తరువాత బెంగాలీ వచన రచయిత లంతా బంకింబాబునే అనుసరించారు.

బెంగాలీ సాహిత్యంలో బంకింబాబుతో పోల్చదగిన మరోవచన రచయితలేడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కందుకూరి వీరేశలింగం

పందొమ్మిదో శతాబ్దం రెండో సగం భారతదేశ చరిత్రలో చాలా ముఖ్యమైంది. ఈ కాలాన్ని భారతదేశంలో సాంస్కృతిక పునరుజ్జీవన యుగం అనవచ్చు. భారతీయ సంస్కృతి అభ్యుదయ మార్గంలో వికాసం చెందినకాలం. సామాజిక ఆచారాలు, మతం. సాహిత్యం, భాష మొదలైన అన్ని విషయాల్లోనూ చెప్పుకోదగిన పరిణామం ఈ కాలంలో జరిగింది. హిందూ మతంలోని అన్ని మూఢాచారాల మీదా ఆధునికులు యుద్ధం ప్రకటించారు. బ్రహ్మసమాజం, ఆర్యసమాజం, దివ్యజ్ఞాన సమాజం, రామకృష్ణ మఠం మొదలైన సంస్థలు వెలిశాయి. సమాజ సంస్కర్తలు రంగప్రవేశం చేశారు ఆంగ్ల సాహిత్య పరిచయం వల్ల భారతీయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్య స్వరూపమే మారసాగింది. సాహిత్యభాష విషయంలో కూడా మార్పు వచ్చింది.

ఈ యుగంలో ప్రధానంగా సాంఘిక దురాచారాల మీద దాడి జరిగింది. సంఘాన్ని సంస్కరించే ప్రయత్నం విస్తారంగా జరిగింది. రాజారామ మోహన్‌రాయ్, దయానంద సరస్వతి, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కందుకూరి వీరేశలింగం, రఘుపతి వెంకటరత్నం నాయుడు పలువురు సంస్కర్తలు బయలుదేరి సంఘ సంస్కరణకు కంకణం కట్టుకున్నారు. అందుకనే ఈ యుగాన్ని సంస్కరణయుగం అనికూడా అంటాం. హైందవ సమాజంలోని బాల్య వివాహాలు, సతీసహగమనం, అస్పృశ్యత మొదలైన దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం సాగింది. స్త్రీ, విద్య,వితంతు వివాహాలను ప్రోత్సహించారు. పత్రికలద్వారా, ఉపన్యాసాలద్వారా, చర్చలద్వారా, ఆచరణద్వారా, ప్రభుత్వంలో శాసనాలు చేయించడం ద్వారా ఈ సంస్కరణ ప్రయత్నం జరిగింది. భారతదేశం మొత్తాన్ని ఈ సంస్కరణోద్యమం ఊపివేసింది. ఈ ఉద్యమానికి ప్రధాన కార్యస్థానాలు బెంగాల్, ఆంధ్రదేశాలు. చాలమంది సంస్కర్తలు ఇక్కడ జన్మించి కృషిచేశారు.

కందుకూరి వంశంవాళ్ళు జమీందార్ల దగ్గర దివాన్లుగా పనిచేస్తూ జాగీర్లతో వైభవంగా జీవితం గడిపేవాళ్ళు. శక్త్యోపాసన వారికి వంశ పారంపర్యంగా లభించిన సంపద. వీరేశలింగం పంతులుగారి తండ్రి కాలానికి ఇది కేవలం ఒక బీద బ్రాహ్మణ కుటుంబం. అప్పటికే ఈ వంశాన్ని దారిద్ర్యం అలముకుంది. వీరేశలింగం పంతులుగారి తండ్రి, సుబ్బారాయుడుగారూ, ఆయన సోదరుడు వెంకటరత్నంగారూ వారసత్వంగా వస్తున్న భవనాన్ని, దాన్నంటుకొని వస్తూన్న పొలంపుట్రానూ ఆశ్రయించుకొని జీవిస్తుండేవారు. ఇరువురికి తెలుగు సాహిత్యంలో బాగా పరిచయం ఉండడం మాత్రమేకాక, ఆంగ్ల భాషలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రవేశంకూడా ఉంది. తింటూ కూర్చుంటే కొండలైనా తరుగుతాయి. ఆస్తిఅంతా హారతి కర్పూరం అయిపోయి ఉన్న ఇల్లుకూడా అమ్మే దశవచ్చేటప్పటికి అన్నదమ్ములిద్దరూ కళ్ళు తెరిచారు. ఉద్యోగాలవేట ప్రారంభించారు. సుబ్బారాయుడుగారు కాకినాడలో ఓ ప్రభుత్వ కార్యాలయంలో గుమస్తా ఉద్యోగం సంపాదించారు. దీంతో ఆయన పరిస్థితి కొంత చక్కబడింది. ఆయన భార్య పున్నమ్మగారు. ఈ దంపతులకు 1848 ఏప్రియల్ 16వ తేదిన రాజమహేంద్రవరంలో వీరేశలింగంగారు జన్మించారు. ఆ కాలంలో భారతదేశంలోని అందరు స్త్రీలలాగానే పున్నమ్మగారూ నిరక్షరాస్యురాలు. కావలసినంత సాంప్రదాయం, ఛాందసం మాత్రం వారసత్వంగా వచ్చాయి. ఆవిడకున్న సంప్రదాయాన్ని పుణికిపుచ్చుకోక పోయినా అనారోగ్యం మాత్రం రంగరించుకున్నారు పంతులుగారు. తుమ్ములు, జలుబు, మూర్ఛా ఎప్పుడూ వెంట ఉండే సంపదలు. పైగా ఉబ్బసం వ్యాధి ఒకటి, వీటికి తోడు ఆరునెలల పసికందుగా ఉన్నపుడే అమ్మవారు సోకింది. పంతులుగారి మీద అన్ని ఆశలూ వదులుకున్న తర్వాతగానీ వారీ ప్రపంచంలో అడుగుపెట్టలేదు. ఈ రకంగానే 1870లో మూడుసార్లు మృత్యుముఖంనుండి బయట పడ్డారు. ఇన్ని జబ్బులతో, మృత్యువుతో ఆయన జరిపిన పోరాటం ఆయన భవిష్యజ్జీవితంలో కొనసాగించిన పోరాటాలకూ, విజయానికి ప్రతీకలేమో. ఆయన జీవితమే ఒక మహాసంగ్రామం.

పంతులుగారి నాలుగోయేట అనారోగ్యంతో సుబ్బారాయుడుగారు మరణించారు. కుటుంబం వీధినిబడకుండా ఆధారంగా నిలబడ్డారు వెంకటరత్నంగారు. కష్టకాలంలో పున్నమ్మగారిని, వీరేశలింగంగారినీ చేరదీశారు. ఉన్నంతలో పున్నమ్మగారు పంతులుగార్ని గుళ్ళోను. వీధి బళ్ళోనూ చదివించారు. గుడి చదువువల్ల తెలుగులో ఉన్న ముఖ్యమైన పురాణాలు, ప్రబంధేతిహాసాలు తలకెక్కాయి. పున్నమ్మగారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బంధువుల సహాయంతో వీరేశలింగంగారిని రెవెన్యూ శాఖలో చేర్చారు. అక్కడ ఉద్యోగం చేసిన రెండేళ్ళలో తీరిక సమయాల్లో ఆంగ్లాన్ని, పెద నాన్నగారివద్ద గణితాన్ని, ఒక కుటుంబమిత్రుడి వద్ద సంస్కృతాన్నీ నేర్చుకున్నారు. 1860లో ఆయన జీవితం ఒకముఖ్యమైన మలుపు తిరిగింది. పున్నమ్మగారు వీరేశలింగంగారిని ఉద్యోగం మాన్పించి మళ్ళీ చదివించాలని నిశ్చయించారు. జిల్లాప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. పంతులుగారి జ్ఞాపకశక్తి అద్భుతం. ఆయన ఏక సంధాగ్రాహి. అందువల్ల పాఠశాలలో అనేక మర్యాదలాయనకు జరిగాయి. ఒకసారి పర్యవేక్షణాధికారి పంతులుగారి మేధాశక్తికి మెచ్చి ప్రత్యేక బహుమానాన్నికూడ ఇచ్చాడు.

మొదటినుండి పంతులుగారి పట్టు ఉడుంపట్టు. ఆయన ఒక విషయం అనుకుంటే సాధించినదాకా నిద్రపోడు. పంతులుగారికి తెలుగు ప్రబంధాలలో ప్రౌఢమైన వసుచరిత్ర చదవాలనిపించింది. ఇంట్లోఉన్న తాళపత్ర ప్రతులన్నీ గాలించారు. లభించలేదు. ఆయన అంతటితో నిరాశచెందలేదు. ఊళ్ళోఉన్న పుస్తకాల దుకాణంలో చూశారు. తన ఖర్చులకని ఉంచిన అర్ధరూపాయిని, స్కూలుఫీజుకని ఉంచిన మరో అర్ధరూపాయిని అడ్వాన్సు చెల్లించి, మిగిలిన మూడు రూపాయల్ని, మరోమూడు వాయిదాల్లో చెల్లిస్తానని చెప్పారు. దుకాణదారు అతి జాగ్రత్తగా అడ్వాన్సు తీసుకొని మొత్తం ఇచ్చేదాకా పుస్తకం ఇవ్వ నంటూనే మిగిలింది చెల్లించేదాకా దుకాణంలోనే కూర్చొని చదువుకో వచ్చని చల్లగా చెప్పాడు. పంతులుగారు ఆ మాత్రం కన్సెషనుకే ఉబ్బొంగి పోయారు. పున్నమ్మగారికి ఈ విషయం తెలిసింది. కుమారుడి పఠనాసక్తికి పులకరించిపోయి, మిగిలిన మొత్తంకట్టి పుస్తకం విడిపించి ఇచ్చారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయనలోని నాయకత్వలక్షణం స్కూల్లోనే బయటపడింది. పాఠశాల మొత్తంలోకీ మంచి విద్యార్థి ఎవరంటే కింది తరగతులవాళ్లూ, పై తరగతుల వాళ్లూ కూడా ఏకగ్రీవంగా వీరేశలింగంగారినే సూచించే వాళ్ళు. ఆయన చదువుకుంటున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ఆంగ్ల భాషా పరిజ్ఞానం అంతంతమాత్రమే. పైగా విద్యార్థుల్ని తన అసమర్థతను కప్పి పుచ్చుకోడానికా అన్నట్లు శిక్షిస్తూండేవాడు. ఆయన అక్రమ ప్రవర్తనకు వ్యతిరేకంగా విద్యార్థులు క్రమబద్ధమైన సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకి వీరేశలింగం గారే నాయకత్వం వహించి విజయవంతంగా నడిపి ఆ హెడ్మాస్టరును బదిలీ చేయించారు.

వీరేశలింగం గారికి చిన్నతనంలో పేకాడే దురలవాటు ఉండేది. ముందు చింతగింజల్తో ప్రారంభమయిన ఈ ఆట కేడీల్తోనూ, పైసల తోనూ ముగిసింది. దేవదాసి ఇంట్లో సాగుతున్న ఈ ఆటలో ప్రారంభంలో పంతులుగారే మూడో నాల్గో గెల్చుకొని ముందడుగు వేసినా, చివరికి ఆ దేవదాసి చేతుల్లో ఓడిపోవడంతో ఇకముందు ఆడనని లెంపలు వాయించుకున్నారు.

పున్నమ్మగారు పంతులు గారికి వివాహం తలపెట్టారు. పెళ్ళి కూతుర్ని అన్వేషించడం మొదలు పెట్టారు. 1861లో రాజమండ్రికి ప్రక్కనేఉన్న ఊళ్ళో బాపమ్మ అనే అమ్మాయిని కుదిర్చారు. బాపమ్మ రాజ్యలక్ష్మి అయింది. వధువు తొమ్మిదోయేట, పంతులుగారి పదమూడో యేట వివాహం జరిగింది. అప్పుడు జరుగుతూ ఉండిన అన్నివివాహాల్లా గానే ఇదీ బాల్యవివాహమే. సహజంగానే వధూవరులిద్దరికి పెళ్ళంటే ఏమిటో తెలియదు. కొత్తబట్టలు, అరువు సొమ్ము అందమైన నగలు. విందుభోజనం, పల్లకీ ఊరేగింపు. ఇదీ కొత్త అనుభవం.

పెళ్ళయిన యేడాదికే రాజ్యలక్ష్మిగారికి అమ్మవారు పోయడం, ఆ మరుసటేడు వీరేశలింగం గారు పడకేయడం జరిగింది. అనవరతంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చే అనారోగ్యపు ఇబ్బందుల్ని అధిగమిస్తు, అల్పాదాయంతో ఎలాగైతేనేమి చదువుని కొనసాగించి 1868లో మెట్రిక్యులేషన్ పరీక్షకు కూర్చోవడమూ, తప్పడమూ జరిగింది. మళ్ళీ మరుసటి సంవత్సరం ప్రైవేటుగా పరీక్ష రాసి పాసయ్యారు.

ఒక స్థానికన్యాయవాది వద్ద ఇంగ్లీషుకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు చూసే చిన్న ఉద్యోగానికి కుదిరినారు పంతులు గారు. రోజు మూడుగంటల పని నెలకు ముప్పది రూపాయల జీతం. నెల తిరగకముందే ఉద్యోగం వదిలేశారు. తర్వాత ఇంగ్లీషు వాళ్ళకు తెలుగు నేర్పే మరో ఉద్యోగంలో చేరారు. ఈ సమయంలోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టరు బారోగారితో పరిచయం ఏర్పడింది. ఆయనకు పంతులుగారి పాఠం నచ్చింది. పాఠశాలలో ఒక తాత్కాలిక ఖాళీలో నెలకు ఇరవై అయిదు రూపాయల జీతంతో నియమించారు.

న్యాయవాదవృత్తి చేపట్టాలన్న ఆకాంక్ష ఆయనకుండేది. 1871లో హైయర్‌గ్రేడ్ పరీక్షరాశారు. న్యాయవాద వృత్తికి అవసరమైన ఇతర పరీక్షలన్ని పాసయ్యారు. ఇంతా చేసింతర్వాత ఆవృత్తిలోని నిజాయితిని శంకించి ఉపాధ్యాయవృత్తిలో స్థిరపడడానికే నిశ్చయించుకొన్నారు.

1872లో కోరంగిలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కాలంలో తెలుగుకు సంగ్రహ వ్యాకరణాన్ని రచించారు. విద్యార్థులకు చిన్నయసూరి బాలవ్యాకరణానికి బదులుగా ఈ వ్యాకరణాన్నే బోధించే వారు. తరవాత ధవళేశ్వరంలో ఉన్న భిన్నభాషా పాఠశాలకు నెలకు నలభైనాలుగు రూపాయల జీతంమీద ప్రధానోపాధ్యాయుడుగా పనిచేశారు. రెండేళ్ళ తరవాత ఉద్యోగాన్ని విడిచిపెట్టి ప్రజాసేవకే అంకితం కావాలని తలపెట్టారు. కాని మళ్ళీ బంధువులు, హితవరుల సలహా ననుసరించి ఉద్యోగంలో చేరవలసి వచ్చింది. జీతం ఇరవై అయిదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపాయలే అయినా భావి భారత పౌరుల్లో నూతన సంస్కారాన్ని ముద్రించడానికి ఎంతైనా ఉపయోగపడింది.

1897లో రాజమండ్రి, కాలేజిలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ రెండేళ్ళు సెలవుపెట్టి మద్రాసు వెళ్ళారు. తమ పూర్తి సమయాన్ని సాహిత్య వ్యాసంగంలోనే గడపాలని ప్రయత్నం. కాని ప్రభుత్వం ఆయన్ను మద్రాసు ప్రెసిడెన్సి కాలేజిలో ప్రధాన పండితుడిగా నియమించింది. అక్కడ అంతవరకు పనిచేస్తున్న కొక్కొండ వెంకట రత్నం పంతులుగారిని రాజమండ్రికి బదిలీచేశారు. ప్రెసిడెన్సీ కాలేజిలో వీరేశలింగం పంతులుగారు ఎనిమిదేళ్ళు పనిచేశారు.

నన్నయనుంచీ సూరసదాకా వచ్చిన రచనల్ని క్షుణ్ణంగా చదివిన అనంతరం యవ్వనంలో అడుగిడబోయేముందు పంతులు గారు శతకరచన ప్రారంభించారు. భక్తి జ్ఞాన వైరాగ్య మార్గాల్ని తెలియచెప్పే భర్తృహరి శతకాన్ని, ప్రజాహృదయం విప్పిచూపే వేమన శతకాన్ని ఆపోశనం పట్టిం తర్వాత పంతులుగారి శతకరచన కమనీయంగా సాగాల్సింది. కాని తీసుకొన్న విషయాలుగాని, చెప్పే శైలిగాని సంప్రదాయ భిన్నం కాకపోవడంచేత రచన మన్ననలందుకోలేక పోయింది. శైవభక్తుల కుటుంబంలో, ఆ సంప్రదాయంలో పుట్టినా విష్ణుస్తుతి పూర్వకమైన శతకాలు వ్రాయడం చిత్రమే. రెండు శతకాలు రాసినా అవి ప్రచురణకు నోచుకోకుండానే మరుగున పడిపోయాయి. జీవిత చరిత్రలో మటుకు ఒకటి రెండు పద్యాలు మచ్చుకి కన్పిస్తాయి.

మన ప్రాచీన సాహిత్యంలో కవితాప్రక్రియలో అనేక చమత్కారా లున్నాయి. చిత్రమేమిటంటే వీరశలింగం గారు ఈ చమత్కృతిలో పడి పోయారు. అందుకే చిత్ర, బంధ, గర్భ కవిత్వాలు వ్రాశారు. పొన్నిగంటి తెలగన్ననూ, కూచిమంచి తిమ్మకవిని అనుసరించి అచ్చ తెనుగులో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామాయణ భారత కథల్ని రచించారు. తిక్కన నిర్వచనోత్తర రామాయణం రచించాడు. తెలగన్న అచ్చతెనుగు యయాతి చరిత్ర రచించాడు. మరొకరిద్దరు శుద్ధాంధ్ర, నిరోష్ఠ్య కావ్యాలు రచించారు. ఈ అన్ని నియమాలలోను, అనుసరించి శుద్ధాంధ్ర నిర్వచన నిరోష్ఠ్య నైషధాన్ని రాశారు. తరవాత అవధానాలు చేయడం మొదలు పెట్టినారు. రెండు మూడు అష్టావధానాలు చేసి పండితులచేత భళీ అనిపించుకున్నారు. ఆయన కావ్యానికి పండితుల ప్రశంస లభించింది. పట్ట పరీక్షకు దాన్ని పాఠ్యగ్రంథంగా నిర్ణయించారు. తర్వాత కొన్ని నియమాలను త్యజించి 'రసికజనమనోరంజనం' రచించారు. ఇది అచ్చ తెనుగు కావ్యం మాత్రమే. ఈ కావ్యం గద్యలో నైషధ కావ్యరచనను సగర్వంగా చెప్పుకున్నారు. ఇది ఎఫ్. ఏకు పాఠ్యగ్రంథమైంది. వచనాన్ని తలపించే శైలిలో విగ్రహ తంత్రాన్ని రచించారు. ఈ రచనలన్ని పండితుల ప్రశంసలకు పాత్రమయ్యాయి. పంతులుగారు ఇదే ఒరవడిలో తమ రచనల్ని కొనసాగించినట్లయితే చరిత్ర భిన్నంగా ఉండేది.

అప్పటికి వీరేశలింగం పంతులు గారు శుద్ధ సాంప్రదాయవాది, ఛాందసుడు కూడా. మూడు కాలాల్లో సంధ్యావందనం చేయడం, సహస్ర గాయత్రీ జపం, సూర్యుడికి అర్ఘ్యప్రదానం చేయడం, ఆలయాల్లో పూజలు చేయడం అన్నీ నమ్మకాలు ఉన్నాయి. చిన్నతనంలో అందరు పిల్లలకీ ఉండే అద్భుతాల మీద ఆసక్తి ఉంది. హిమాలయాలకు వెళ్ళి తపస్సుచేసి మహిమలు సాధించాలన్న కోరిక బలంగా ఉండేది. ముగ్గురి మిత్రులతో కలసి వెళ్ళాలని ప్రయత్నించారు కూడా. కాని ఫలించలేదు. ఆనాడు వస్తున్న పత్రికలను చదివేవారు. సంస్కరణ వాదుల మంచి మాటలు ఆయనకు నచ్చాయి. అభ్యుదయ భావాలు తలకెక్కసాగాయి. అంతవరకు తాను నమ్మిన అనేక విషయాలమీద సందేహాలు ఆరంభమయ్యాయి. ఆలోచన చిగురించింది. 1868

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాంతంలో ఆత్మూరి లక్ష్మీనరసింహంగారు బందరునుండి రాజమండ్రికి బదిలీ అయి వచ్చారు. ఆయన బ్రహ్మసమాజంవారు. ఆయన పరిచయం వీరేశలింగంగారిలో గుణాత్మకమైన మార్పుకు కారణం అయింది. ప్రతి విషయాన్ని నమ్మకూడదు. ఆలోచించి సత్యమని నిర్ణయమైనప్పుడే ధృఢమైన విశ్వాసం కలుగుతుంది. నమ్మినదాన్ని ఆచరించి తీరాలి అన్న అభిప్రాయానికి వచ్చారు వీరేశలింగంగారు. మిత్రులతో కలసి ఒక చర్చావేదిక నేర్పాటు చేసుకొన్నారు. ఈ చర్చా సమావేశాలు పంతులు గారిలో అభ్యుదయ భావాలు వికసించడానికి తోడ్పడ్డాయి. కేశవ చంద్రసేన్ ఉపన్యాసాలను చదివారు. రాజారామ మోహన్‌రాయ్. దేవేంద్రనాథ్‌టాగూర్‌లవంటి వారిగురించి తెలుసుకున్నారు. గమ్యం సుస్పష్టం అయింది. అయినా మార్గం సుగమం కాదని గ్రహించారు. అంతవరకు సంప్రదాయంవైపు మొగ్గుఉన్న పంతులుగారు నెమ్మదిగా మబ్బుతెరల చాటునుంచి వెలుగులోకి వచ్చారు.

పురుషార్థ ప్రదాయిని, తత్వబోధిని పత్రికల్లో స్త్రీవిద్యమీదా, స్త్రీపునర్వివాహం మీద చర్చలు సాగుతుండేవి. మొదట స్త్రీవిద్యా వ్యాప్తికి పూనుకొన్నారు వీరేశలింగంగారు.

సాహిత్యం విషయంలోకూడా ఆయన ఆలోచనా ధోరణిలో స్పష్టమైన మార్పు వచ్చింది. చిత్ర, బంధ, గర్భ కవిత్వాలను రచించి అదోగొప్ప విషయంగా ఒకప్పుడు భావించిన పంతులుగారు తమ శుద్ధాంధ్ర నిర్వచన నిరోష్ఠ్యనైషధం గొప్పకావ్యం కాదనికొట్టిపారేశారు. బహుజనపల్లి సీతారామాచార్యులవంటి పండితులచేత సన్మానాలు చేయించిన తమ విగ్రహ తంత్రరచన నిరర్థకమని భావించారు. చిన్నప్పుడు ఎంతో శ్రమపడి సంపాదించి ఉత్సాహంతో చదివిన 'వసుచరిత్రాది గ్రంథములు సహితమంతగా చదువ తగినవి' కావన్నారు. 'అవి సహితము పరిమళయుక్తమైన విషస్వభావములుగల పుష్పమాల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలె తమ. సౌరభము ననుభవింప బూనువారిని కామోన్మత్తుల చేయక మానవు.' అని అభిప్రాయపడ్డారు. తారాశశాంక విజయంలాంటి శృంగార ప్రబంధాలను తగుల బెట్టాలన్నారు. చిత్రకవిత్వాలకు లక్ష్యగ్రంథం అయిన ప్రబంధరాజ వెంకటేశ్వర విజయవిలాసాన్ని నిరసించారు. ఈ గ్రంథం అముద్రిత గ్రంథ చింతామణిలో ప్రచురిస్తున్నపుడు ఈ గ్రంథాన్ని, గ్రంథకర్త గణపవరపు వెంకటకవినీ తెగమెచ్చుకుంటున్న పండితులనుచూసి వీరేశలింగంగారు విచారించారు. అతిశయించిన చమత్కారాలు కవిత్వానికి ఏవిధంగా భారమయ్యాయో గుర్తించారు. కవిత్వానికున్న పరమార్థాన్ని ఆయన గ్రహించారనడానికి 1887లో ప్రచురించిన 'సరస్వతీ నారద సంవాదం' చాలును. సాహిత్యంలో వస్తున్న క్షుద్ర ప్రయోగాలకు సరస్వతి బాధపడుతూ నారదునితో సంభాషించడం ఇందులో ఇతివృత్తం. "కుమతు లొడలెల్ల విరిచి ప్రాణములు తీయ, నొడలి పసలేక శుష్కించియున్నదాన'' అంటుంది సరస్వతి. ఈ రచన ఆంగ్లంలో స్పెన్సర్ రాసిన 'టియర్స్ ఆఫ్ ది మోజెస్' అన్నదాన్ని పోలిఉంది. కవి రచనల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించుకొన్నారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యేట్లు రాయడమే అని సమాధానం చెప్పుకొన్నారు. రచనలు జన సామాన్యం కోసమే కాబట్టి వారి కర్థమయేట్లు రాయాలని నిశ్చయించుకొన్నారు. విషయం, భాష రెండు ప్రయోజనకరంగా ఉండాలని భావించారు. ఇటువంటి ఆలోచనా విధానమే పంతులుగారిని రోజురోజుకూ అభ్యుదయ వాదిగా మార్చింది.

ఇతర భారతీయ భాషల్లోలాగానే సాహిత్య ప్రక్రియగా గద్యం తెలుగులోకూడా చాల ఆలస్యంగా వచ్చింది. తెలుగులో కేవలం గద్య రచనలు 19వ శతాబ్దం దాకా చాలా తక్కువే. గద్యం ప్రాధాన్యతను 19వ శతాబ్దంలోనే గుర్తించడం జరిగింది. విభిన్న విషయాల బోధనకు గద్యం అనుకూలతను రచయితలు గుర్తించారు. కావ్యభాషాధోరణిలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిన్నయసూరి - కొక్కొండ వేంకటరత్నం మొదలైన వారిశిష్య పరంపరా రచనలుచేసి ఒక వచన రచనాశైలిని నెలకొల్పారు. దీన్ని వ్యతిరేకించి 'వివేకవర్ధని 'కి అనుబంధంగా హాస్యసంజీవనిని వెలువరించినారు వీరేశలింగం పంతులుగారు. తిరుగుబాటుకు సత్ఫలితం 'విగ్రహతంత్రం' ద్వారాలభించింది. ఆర్థికంగా వేయిరూపాయల లాభంతో పాటు వీరేశలింగంగారికి గద్య రచయితగా తెలుగులో శాశ్వతస్థానాన్ని ప్రసాదించింది. వీరేశలింగంగారు గ్రాంధిక భాషకున్న పరిమితి ఏమిటో అవగాహన చేసుకొన్నారు. పాతపదాలకు కొత్త అర్థాలు కల్పిస్తూ కొత్త ప్రయోగాలను ఉదాహరిస్తు కొత్తతరంలో అడుగు పెట్టారు. వీరేశలింగంగారి రచనల విశేషాన్ని ఆనాటి ప్రజానీకం గుర్తించిందనడానికి ఆనాడు 'హిందూ' పత్రికలో ఆయన పుస్తకాలపై వచ్చిన విమర్శే ఉదాహరణ.

సంఘసంస్కరణ, వచనరచన ఈ రెండు విషయాల్లో వీరేశలింగం గారిని ఈశ్వరచంద్ర విద్యాసాగరునితో పోల్చవచ్చు.రాజారామ మోహన్ రాయ్ తరవాత వచ్చాడు కాబట్టి ఈశ్వరచంద్రునికి సంఘసంస్కరణ కార్యక్రమం కొంత తేలికయింది. తెలుగుభాషలో ఆధునిక వచనానికి ఆద్యుడు వీరేశలింగం గారు .నేటి తెలుగు వచనం కడు శక్తివంతమైంది. ఆశక్తి వీరేశలింగం గారిచ్చిందే.

ప్రారంభంలో సంప్రదాయవాదిగా కన్పించినా వీరేశలింగంగారు కొద్ది కాలంలోనే ఆ సంప్రదాయముల సామంజస్యాన్ని ప్రశ్నించడం మొదలుపెట్టారు. ఎన్నో నమ్మకాల హేతుబద్ధతను విచారించడానికి పూనుకొన్నారు. చాదస్తపు ఆచారాల మీదా, మంత్ర తంత్రాలమీదా ఆయనకు మొదటినుంచి అపనమ్మకం. పదేపదే ఎంతమంది హెచ్చరిస్తున్నా లెక్కచేయకుండా మొండికొమ్మకు వేసిన అరటిగెలను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిన్నారు. ఇంట్లోని తేనెతెట్టెను దులపకపోగా దానినుంచి తేనె తీసుకున్నారు. పౌర్ణమినాడే ఉద్యోగంలో చేరారు. మద్రాసులో ఉన్నప్పుడు సుడులున్న గుర్రాన్ని కొన్నారు.

తల్లి పున్నమ్మ గారికి దయ్యాలమీద నమ్మకం ఉండేది. దయ్యాలు లేవని నిరూపించడానికి పూనుకొని తల్లిగారిని దయ్యాలు లేవని నమ్మించగలిగారు. ఆమెకుమారుడి ప్రయత్నాన్ని అభినందించింది.

స్వతంత్ర భారతదేశంలో జన్మించిన వారికి 19వ శతాబ్దపు పరిస్థితులు కొంచెం వింతగా కన్పించవచ్చు. కాని నేటికీ మనలో ఉన్న మూఢ విశ్వాసాలను, ఆచారాలనూ గమనించినపుడు నూరేళ్ళ కిందటి పరిస్థితిని గురించి ఆశ్చర్య పడనక్కరలేదు. బాల్య వివాహాలు, స్త్రీ నిరక్షరాస్యత లంచగొండితనం, బాల వితంతువులు, పతిగమనానంతర సంస్కారాలు మొదలైన సమస్యలెన్నో ఉండేవి. రాజారామమోహన్‌రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కేశవచంద్ర సేన్‌ల ప్రభావం వీరేశలింగం గారి మీద పడింది. ఇన్ని సమస్యల నెదుర్కోడానికి ప్రేరణనిచ్చింది రాజారామ్ మోహన్‌రాయ్ గారు. విద్యాసాగర్, రామమోహన్‌రాయ్‌లు తమ జీవితాల్లో సంప్రదాయంవల్ల వచ్చిన కష్టాలను స్వయంగా అనుభవించారు. వీరేశలింగం గారికి అటువంటి అనుభవంలేదు. సంఘసంస్కరణాభిలాష ఆయనకు సమాజాన్ని దర్శించడంవల్ల కలిగినదే విగ్రహారాధనను ఖండించడము, వితంతు వివాహాలను జరిపించడం, అంటరానితనాన్ని నిర్మూలించడం, సహపంక్తి భోజనాలు ఏర్పరచడం కోసం ఉద్యమాన్ని ప్రారంభించారు. లంచగొండితనాన్ని నిర్మూలించే ప్రయత్నంకూడా చేశారు.

వీరేశలింగం పంతులుగారు స్త్రీవిద్యకు, వితంతు వివాహానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. ఒక శతాబ్దం క్రిందటి సమాజంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
స్త్రీ స్థానాన్ని వీరేశలింగం పంతులుగారు గుర్తించారు. స్త్రీలనూ, పురుషులనూ సమానంగా గౌరవించుకొన్నంత కాలం మనదేశం ఎంతో ఉన్నత స్థితిలోనే ఉందని, స్త్రీలను తక్కువగా చూడడమే మన సాంఘిక పతనానికి కారణమని ఆయన చెప్పారు. అందుకని స్త్రీల అభ్యుదయానికి ఆయన మొదట పూనుకొన్నారు. 'ఆంధ్రభాషా సంజీవని,' 'పురుషార్థ ప్రదాయిని పత్రికల ద్వారాప్రచారం చేశారు. పంతులుగారి బోధనల కారణంగానే 1874లో రాజమండ్రిలో స్త్రీల పాఠశాల ప్రారంభమయ్యింది. బహుశః తెలుగుదేశంలో ఇదే మొదటి స్త్రీల పాఠశాల అని చెప్పవచ్చు. 1881 నాటికి పంతులుగారే స్వయంగా విద్యాసంస్థను స్థాపించారు. స్త్రీల కోసం 'సతీహితబోధిని' అన్నపత్రికను ప్రారంభించారు.

పత్రిక నడిచిన మూడేళ్ళలోనూ అందులో వచ్చిన కథలు, ఆరోగ్య సలహాలు, నీతిసూత్రాలు, ఇతర సలహాలు చరిత్ర సృష్టించాయి. స్త్రీలకోసమే ప్రత్యేకంగా కొన్ని రచనలు చేశారు. 'సత్యవతి చరిత్ర' 'చంద్రమతి చరిత్ర' 'సత్యసంజీవని ఇటువంటివే. పంతులుగారు సంఘాన్ని సంస్కరించడానికి పూర్వమే తమ వివాహ కాలంనాటికి నిరక్షరాస్యురాలిగాఉన్న భార్య రాజ్యలక్ష్మికి చదువు నేర్పడంతో సంస్కరణకు పునాది వేసారు. కొద్దికాలంలోనే ఆమెను చదివించి ఉపాధ్యాయినిగా తీర్చిదిద్దారు. తరువాతి కాలంలో ఆయన చేపట్టిన అనేక కార్యక్రమాలు విజయవంతం కావడానికి రాజ్యలక్ష్మిగారి తోడ్పాటు ఎంతో ఉపయోగపడింది.

స్వయంగా చందాలువేసి, వేయించి ఎన్నో విద్యాసంస్థలను పంతులుగారు ప్రారంభించారు. హరిజనులకు ఉచితవిద్యాబోధన చేశారు. సాంఘిక న్యాయం నీతి నిజాయితీలు పెరగాలంటే విద్య అవసరమని గుర్తించారు. ప్రత్యేక పాఠశాలల్లో స్త్రీవిద్య కొంతవ్యాప్తి పొందిన తర్వాత సహ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారు. ఉపాధ్యాయులకోసం ఓ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిక్షణా పాఠశాల నెలకొల్పారు. రాజమండ్రిలో ఈ పాఠశాల నెలకొల్ప డానికి పిఠాపురం రాజా డెబ్బైవేల రూపాయల విలువచేసే స్థలాన్ని, పరికరాల్ని సమకూర్చి పెట్టడమేకాక పంతులుగారికి తెలియకుండానే కళాశాలకు ఆయన పేరుపెట్టారు.

ధర్మవరం రామకృష్ణమాచార్యులు బళ్ళారినుంచి, తగాదాలు మరచి కొక్కొండ వెంకటరత్నంగారు మద్రాసు నుంచి 1875లో పరవస్తు వెంకట రంగాచార్యులుగారు విశాఖపట్నంనుంచి స్త్రీ పునర్వివా హంపై తమ అంగీకారాన్ని ప్రకటించారు. ఈ ఉద్యమంలో పంతులు గారితో కలసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. 1874లోనే మద్రాసులో దివాను బహుద్దరు రంగనాధరావు, చెంచల్ రావులు పునర్వివాహ సంస్థను ప్రారంభించారు. ప్రజాదరణ లభించేసరికి రెండేళ్ళు పట్టింది. ఇటువంటి సంస్థల సహాయంలో మరో పన్నెండుమంది అనుచరులతో వీరేశలింగం పంతులుగారు 1878లో సంఘ సంస్కరణ సమాజాన్నీ స్థాపించారు. 1879లో స్త్రీపునర్వివాహ విషయంమీద ఉపన్యాసాలు చేయడం ఆరంభించారు. ఆ ఉపన్యాసాలు అచ్చుపడడంలో చాలామంది ప్రత్యర్థులు బయలుదేరారు. అనేక వాగ్వివాదములు జరిగాయి. పీఠాధిపతులు రాజమండ్రికి వేంచేశారు. వాదనలో అందరిని ఓడించి ప్రత్యర్థులచేతకూడా పునర్వివాహం చేయవచ్చుననిపించారు. కేవలం ఉపన్యాసాలు, వాదాలు, నాటకాలు వీటితో పనికాదని పంతులు గారు గ్రహించారు. ఏదైనా ఆచరణతోనే లోకానికి ఆదర్శం లభిస్తుందని గుర్తించారు. అందుకే స్త్రీ పునర్వివాహం చేసిచూపించడానికి పూను కొన్నారు. దీనికి చాలా సమస్యలున్నాయి. మొదటిది ఆర్థికసమస్య. పెళ్ళి జరిపించడానికి, పెళ్ళి తర్వాత ఆ దంపతులకు జీవనాధారము చూపించడానికి చాలాడబ్బు అవసరం. పైడా రామకృష్ణయ్య అనేవారు ముప్పైవేల రూపాయలు ఇవ్వడానికి అంగీకరించారు. ధైర్యంచేసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముందుకువచ్చే వితంతువులు వాళ్ళను వివాహమాడడానికి సిద్ధపడే యువకులుకూడా దొరకడం కష్టమే. వివాహం అన్ని సాధారణ వివాహాల్లాగానే జరగాలి. అంటే బ్రాహ్మణులు భోజనానికి రావాలి. వంట బ్రాహ్మణులు, నీళ్ళుమోసేవాళ్ళు, బాజాభజంత్రీలు అన్ని హంగులు ఉండాలి. సంప్రదాయవాదులు బహిష్కరణకు తిరస్కారానికి భయపడ కుండ వీళ్ళందరు పాల్గొనడంకూడా కష్టమే. వీరేశలింగంగారు ఈ సమస్యలన్నింటిని ఎదుర్కొని 1881 డిసెంబరు 11 వ తేదిన మొదటి వితంతువివాహం జరిపించారు. ఈ పెళ్ళి సంస్థానాధిపతుల వివాహం కంటే వైభవంగా జరిగిందని పంతులుగారు స్వీయచరిత్రలో రాసు కున్నారు. ఈ పెళ్ళితర్వాత నాలుగు రోజులకే రెండోపెళ్ళి సాధించారు. సంవత్సరము తిరక్కుండానే మూడోపెళ్ళి చేశారు. తర్వాత స్నేహితుల ద్వారా, సహచరులద్వారా, విజయనగరం, బళ్ళారి, గుంటూరు, బెంగుళూరులలో వివాహాలు జరిపించారు. వితంతువుల సంరక్షణ కోసం రెండు భవనాలు ఒకటి మద్రాసులోను, ఒకటి రాజమండ్రిలోను నిర్మిం చారు. ఈ కార్యక్రమాలన్నింటిలోను రాజ్యలక్ష్మిగారు ఇచ్చిన చేయూత యింతింతనరానిది. వితంతువులను చేరదీయడంలో, సంఘబాహ్యతనించి రక్షించడంలో ఆమె తల్లిగా వ్యవహరించింది. కేవలం వితంతు వివాహములేగాక కొన్ని సంస్కరణ వివాహాలనుకూడ వీరేశలింగంగారు జరిపించారు. సరోజనినాయుడు వివాహాన్ని జరిపించిందికూడా ఆయనే.

1874లో వీరేశలింగం పంతులు గారి సంపాదకత్వంలో 'వివేకవర్ధని' పత్రిక వెలువడడానికి పూర్వం తెలుగులో కనీసం ఏడు, ఎనిమిది పత్రికలైనా వచ్చాయి. మొదట ఈ పత్రిక కొక్కొండ వెంకట రత్నంగారి సంజీవని ముద్రణాలయం నించి వచ్చింది. మొదట నాలుగు పెద్దపేజీలలో ప్రారంభమై కొద్ది కాలంలోనే పద్దెనిమిది పేజీలకు పెరిగింది. విజ్ఞాన వర్ధకంగా ఉండాలని ప్రజల్ని చైతన్య వంతుల్ని చేయాలని ఈ పత్రికలో అనేక శీర్షికలు పెట్టారు. లంచగొండి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తనం నిర్మూలనకు ఎన్నో ఉత్తరాలు రాయడమే కాక పత్రికలో సూటిగా విమర్శించేవాళ్ళు కూడా ఈ విషయంలో చాలమంది బెదరింపులకు లోను కావాల్సి వచ్చింది. పత్రికకున్న అధిక ప్రచారమే ధవళేశ్వరంలో కార్యాలయాన్ని, మద్రాసులో ముద్రణాలయాన్ని సమకూర్చి పెట్టింది. కార్యాలయానికి, ముద్రణాలయానికి ఉన్న ఈ దూరం పనిలో చాలా కష్టాన్ని కల్గించింది. అందుకని రాజమండ్రిలో ముద్రణాలయం నెలకొల్పారు. 1876 నుంచి హాస్యసంజీవని అనుబంధంతో పక్షపత్రికగా వివేకవర్ధని కొనసాగింది. విపరీతమయిన నష్టం మూలంగా 1890లో రఘుపతి వెంకట రత్నం నాయుడుగారి అనునయ వాక్యాలతో పత్రిక మూతపడింది. వీరేశలింగం పంతులుగారు వివేకవర్ధని గాక 'సతీహిత బోధిని' 'సత్యసమవర్ధని' సత్యవాదిని అన్న పత్రికలు కూడా నడిపారు. న్యాయపతి సుబ్బారావుగారి చింతామణి పత్రికకి రాయసం వెంకటశివుడి గారి తెలుగు జననికి సంపాద సహాయం చేశారు పంతులుగారు.

పత్రికలలో పంతులుగారు స్థానిక సమస్యల మీద పోరాడినట్లు కనిపించినా అంతర్లీనంగా విశ్వమానవతా వాది. ప్రతివిషయాన్ని శాస్త్రీయంగా ఆలోచించిన మేధావి.

వీరేశలింగంగారి 'రాజశేఖర చరిత్రము' 1878 నుంచి వివేకవర్ధనిలో ధారావాహికంగా వెలువడింది. దీనికంటె ముందే నరహరి గోపాలకృష్ణమ్మ చెట్టిగారి 'రంగరాయచరిత్రము' కొక్కొండ వెంకట రత్నంగారి 'మహాశ్వేత' రాయడం జరిగిందని అంటున్నారు. కాని తెలుగులో తరువాతి నవలలకు మార్గదర్శకమైనది రాజశేఖర చరిత్రమే అందుకే వీరేశలింగం గారిని మొదటినవలాకారుడగను, నవలా పితామహుడుగాను గుర్తించడం జరుగుతున్నది. నవల సమకాలీన సమాజాన్ని ప్రతిబింబిస్తుంది. సమకాలీన జీవనాన్ని అర్థం చేసుకోవడానికి నవల ఒక మాధ్యమం. పంతులుగారు ముందు ఆంగ్లంలో ఆలివర్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోల్డ్‌స్మిత్ రాసిన 'వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్' అనే నవలను అనువాదం చేయడానికి పూనుకొని మూడధ్యాయాలు రాసింతర్వాత చించివేశారు. తెలుగువారి జీవితాన్ని ప్రతిబింబించడం కోసం ఇంగ్లీషు కథను ఆధార మాత్రంగా తీసుకొని ఆంధ్రదేశానికి చెందిన మధ్యతరగతి కుటుంబ గాథగా మలిచారు. ఇందులో వాస్తవికమైన వర్ణనలకు ప్రాధాన్య మిచ్చారు. వీరేశలింగంగారు ఏరచనచేసిన లక్ష్యరహితంగా చేయరు. రాజశేఖర చరిత్రకూడా ఒక ప్రయోజనాన్ని ఆశించి చేసిందే. ఇందులో మూఢవిశ్వాసాలు దురాచారాలు, దురభిమానాలు, మోసాలు, ముఖస్తుతులు, భూతవైద్యాలు మొదలైన వాటిని నిరసించారు. ఈ నవల 'వీక్ ఆఫ్ ఫార్చ్యూన్' అన్న పేరుతో ఆంగ్లంలోకి అనువాదమయింది. 1883లో 'సత్యవతీ చరిత్రను 'ప్రకటించారు. ఇది తమిళ, కన్నడాలలో కూడ వచ్చింది. తర్వాత 'చంద్రమతి చరిత్ర' 'సత్య సంజీవని' కథలను ప్రకటించారు.

వీరేశలింగం పంతులుగారు వివేకవర్ధనిలో హాస్యసంజీవని అనుబంధం పెట్టింతర్వాత సున్నితమైన హాస్యంతో కూడిన ప్రహసనా లెన్నో రాశారు. 1876లో 'బ్రాహ్మ వివాహం' హాస్యసంజీవనిలో ధారావాహికంగా వచ్చింది. పెద్దయ్య మూడోభార్య చచ్చిపోయిం తర్వాత మూడేళ్ళ అమ్మాయిని పెళ్ళిచేసుకోవడం ఇందులో కథావస్తువు. మూర్ఖులైన జ్యోతిష్యులు పెద్దయ్య వయస్సును ముప్పైఏళ్ళకు పైగా కుదించి పెళ్ళికూతురునుంచి వెయ్యిరూపాయల కన్యాశుల్కం ముట్టేలా చేస్తారు. నాటకంలో ప్రధానపాత్ర పెద్దయ్య ప్రధాన సన్నివేశం ఆయన పెళ్ళి. అందుకే తర్వాతి కాలంలో అధిక ప్రాధాన్యతను సంపాదించుకొని 'పెద్దయ్యగారి పెళ్ళి' గా పేరుకెక్కింది. 'హాస్యసంజీవని' కేవలం హాస్యంకోసం ప్రారంభించింది కాదు. అతి బాల్యవివాహం, వృద్ధ వివాహం, కన్యాశుల్కం మొదలయిన దురాచారాలను తొలగించే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉద్దేశంతో ప్రారంభించింది. 'పెద్దయ్యగారి పెళ్ళి' వెలువడిం తర్వాత చాలా రోజులవరకు జనం గుంపులు గుంపులుగా అరుగులమీద కూర్చొని చదివి పక పక నవ్వుకొనేవారట. దీని తరవాత వీరేశలింగంగారు రాసిన రెండో ప్రహసనం 'వ్యవహార ధర్మబోధిని'. ఇందులో న్యాయ వాదుల దురన్యాయాలు ఇతివృత్తం కావడంచేత దీనికి 'ప్లీడరు నాటకం' అనే పేరు ప్రచారంలోకి వచ్చింది. ప్రభుత్వోద్యోగుల లంచగొండి తనం, వేశ్యాలోలత్వం, కపటవేషాలు ఈ నాటకంలో తీవ్రమైన విమర్శకు గురి అయినాయి. తెలుగుదేశంలో ప్రదర్శించబడ్డ మొదటి ఆధునిక నాటకం ఇదే. తర్వాత 'వివేకదీపిక' అనే స్త్రీ పునర్వివాహాన్ని గూర్చిన నాటకాన్ని ప్రారంభించి మూడంకాలు మాత్రమే రాశారు. 'వ్యవహార ధర్మ బోధిని' నుంచి ఈ విధమైన రచనలకు పంతులుగారు వ్యావ హారికాన్నే ఉపయోగించారు. తర్వాత 46 ప్రహసనాలు రచించారు.

1880లో ధార్వాడ నాటక సమాజం వారు రాజమండ్రిలో హిందుస్థానీ నాటకాలు ప్రదర్శించారు. నాటక ప్రదర్శన శాలలు ప్రత్యేకంగా లేకపోవడంవల్ల వాళ్ళు తాత్కాలికంగా ఒక పాకవేసి అందులో ప్రదర్శనలిచ్చారు. ధార్వాడ సమాజం నాటకాలాడి పోయిం తర్వాత ఆ పాక విప్పకముందే అందులో తెలుగు నాటకాలాడించాలన్న కుతూహలంతో వీరేశలింగంగారు చాలస్వల్పకాలంలోనే హర్షుడి 'రత్నావళీ' నాటకాన్ని, షేక్స్పియర్ 'కామెడి ఆఫ్ ఎర్రర్స్' నాటకాన్ని అనువదించారు. ఈ రెండు నాటకాల్ని విజయవంతంగా ప్రదర్శించారు.

అభిజ్ఞాన శాకుంతలాన్ని తెలిగించాలనే ఆయన కోర్కె 1881 నాటికి పూర్తయింది. 1883లో శాకుంతలం అచ్చయింది. సరళమైన శైలిలో వచ్చిన ఆయన శాకుంతలాన్ని తరువాత వచ్చిన మరే అను వాదమూ మించలేకపోయింది. శకుంతలపై కణ్వుడి మమకారాన్ని చక్కగా చిత్రించారు. బహుశా నిత్య జీవితంలో వీరేశలింగంగారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిర్వహించిన కణ్వుడి పాత్రే, ఆయనకీ విషయంలో ప్రేరకమై ఉంటుంది.

'ప్రహ్లాద' 'దక్షిణగోగ్రహణాల్ని' శంకర కవి హరిశ్చంద్రో, పాఖ్యానాన్ని నాటకీకరించారు. సంస్కృతాంగ్ల నాటకాలను అనువదించారు. కాళిదాస 'మాళవికాగ్ని మిత్రాన్ని' కృష్ణమిశ్రుడి 'ప్రబోధ చంద్రోదయాన్ని', షేక్స్పియర్' కామెడిఆఫ్ ఎర్రర్స్', మర్చంట్ ఆఫ్ వెనిస్'లనూ, షెరిడన్ రచించిన 'దిడ్యూమెన్నా' 'ది రైవల్స్ అన్న రెండు నాటకాల్ని అనువదించారు. ఇంగ్లీషు నాటకాలను అనువదించేటప్పుడు పాత్రల పేర్లని', ప్రదేశాన్ని, నాటకం పేరునీకూడా తెలుగు చేశారు.

తమ నాటకాలకు ఇతివృత్తాలుగా పురాణ విషయాలను తీసుకున్నా సాంఘిక ప్రయోజనాన్ని మాత్రం వీరేశలింగంగారు మరచిపోరు. ఇది ఆయన ప్రత్యేకత.

వీరేశలింగంగారు 'సత్యరాజా పూర్వదేశయాత్రలు' అనే వ్యంగ్య రచన చేశారు. ఇంగ్లీషులో జోనాథన్ స్విఫ్ట్ రాసిన 'గలివర్ ట్రావెల్స్' చదివిం తర్వాత ఆయనకి ఆలోచన వచ్చింది. నాలుగు భాగాలుగా రాయాలనుకున్న పుస్తకంలో రెండు భాగాలు మాత్రమే రాశారు. మొదటి భాగం 'ఆడమళయాళం', రెండో భాగం 'లంకాద్వీపం' ఈ రచన 'గలివర్ ట్రావెల్స్' పద్ధతిలో రచించినా విషయం మాత్రం భిన్నం. 'ఆడ మళయాళం'లో మన దేశంలోని స్త్రీలబాధల్ని పురుషలకుపెట్టి ఆడవాళ్ళ బాధలెట్లా ఉంటాయో చూపించారు. పురుషలకు సంవత్సరానికి ఏడువందల ముప్పైనోములు, ఇక్కడ పతీ సహగమనం అమలులో ఉంటుంది. దీనివల్ల కలిగే పుణ్యాలన్ని ఏకరువు పెట్టడంజరిగింది. శాస్త్రాలన్నీ అవేగాని స్త్రీలకు బదులు పుషులు, పురుషలకు బదులు స్త్రీలుఉంటారంతే.లంకాద్వీపంలో జ్యోతిషశాస్త్రంమీది మూఢ నమ్మకాన్ని, మూఢచార వ్యవహారాల్నీ కలిగిన మహాకాయులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉంటారు. 'సత్యరాజా పూర్వదేశ యాత్రలు' మనదేశంలోని పరిస్థితుల్ని వ్యంగ్యంగా విమర్శించడానికి రాసిన గ్రంథం.

మన దేశంలో చదువుకున్న వారిసంఖ్య ఇప్పటికి చాలా తక్కువే. వీరేశలింగంగారి కాలంలో మరీతక్కువ. స్త్రీలలో చదువుకున్న వాళ్ళు లేనివాళ్ళతో సమానమే. విద్యలేక పోవడం వల్ల స్త్రీలలో ఎన్నో మూఢాచారాలు చోటు చేసికొన్నాయి. స్త్రీలలలో అజ్ఞానాన్ని తొలగించ డానికి విద్యప్రచారమే మార్గమని నమ్మిన వీరేశలింగంగారు వారికి పాఠశాలలు స్థాపించి విద్య నేర్పడంతో తృప్తి పొందలేదు. చదువుకోవ డానికి మంచి పుస్తకాల అవసరాన్ని గుర్తించి రచించారు. శాస్త్రవిషయా లను, మతవిషయాలను. సాంఘిక విషయాలను వారి మనస్సులకు హత్తుకొనేటట్లు సులభమైన శైలిలో రాశారు. స్త్రీలకోసం ఎన్నో వ్యాసాలు కథలు రాశారు. వారికి ఆదర్శంగా ఉత్తమ స్త్రీల చరిత్రలను వ్రాశారు.

'జీసస్‌క్రైస్తు', 'రామమోహన్‌రాయ్', విక్టోరియారాణి జీవిత చరిత్రలను రాసి వీరేశలింగంగారు ఈ ప్రక్రియలో మొదట రచన చేసిన వారైనారు. మొట్టమొదట స్వీయ చరిత్రను రాసుకున్నారు.

ప్రకృతిశాస్త్ర పరిచయంవల్ల జనుల్లో అజ్ఞానం నశిస్తుందని వీరేశలింగంగారి ధృఢవిశ్వాసం. అందుకని ప్రకృతిశాస్త్ర రచనకు పూనుకొన్నారు. ఇంగ్లీషులోను, సంస్కృతంలోను శాస్త్ర గ్రంధాల నెన్నింటిని చదివారు. శరీరధర్మశాస్త్రం, జ్యోతిషశాస్త్రం, జీవశాస్త్రాలను ప్రకటించారు. ఈ గ్రంథాలను అచ్చువేయడంకోసం కలకత్తానుంచి, లండన్‌నుంచి బొమ్మల బ్లాకులను తెప్పించుకో వలసి వచ్చింది. ఎంతో శ్రమపడ్డారు. భౌతిక, భూగోళ శాస్త్రాలనుకూడా మొదలు పెట్టారు గాని ముగించలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరేశలింగం పంతులు గారికి తెలుగు సాహిత్య సేవలో చాలా ముఖ్యమైన ఘట్టం తెలుగు కవుల చరిత్ర రచన. అనేక గ్రంధాలను పరిశీలించి, చరిత్రాధారాలను పరిశోధించి ప్రామాణికంగా ఈ రచనచేశారు వీరేశలింగం పంతులుగారు. దీన్ని కవుల చరిత్ర అన్నావాస్తవానికి సాహిత్య చరిత్ర అనే చెప్పాలి. తర్వాతి కాలపు సాహిత్య చరిత్ర గ్రంధాలకు ఆదర్శప్రాయంగా వీరేశలింగంగారీ రచన చేశారు. ఈ గ్రంధరచనా సందర్భముగ దాదాపు ఇరవై ప్రాచీన గ్రంధాలకు సంపాదకత్వం వహించి ప్రకటించారు. ఎన్నో తాళపత్ర గ్రంధాలను పరిష్కరించారు. పంతులుగారి ఈ కవుల చరిత్ర ప్రతి ముద్రణంలోనూ నూతన విషయాలను చేర్చుకుంటూ పెరిగింది. 1886లో 72 పేజీలున్న మొదటిభాగం, మొదటిముద్రణ ప్రతి 1917లో 684 పేజీల గ్రంధ మయింది. నిరంతర పరిశోధనవల్ల పంతులుగారు వెలికితీసిన విషయాలతో గ్రంధం ఇట్లా పెరిగింది.

వీరేశలింగం పంతులుగారు అన్యాయం ఎక్కడున్న ఎదుర్కొన డానికిముందుకు వచ్చేవారు. అది చిన్నది కావచ్చు. ఒకసారి రాజమండ్రిలో రామబ్రహ్మం అనే ఆయన ఇంటిమీద ఆయన అల్లుడు రాళ్ళు విసురుతూ ఉంటే, రామబ్రహ్మంగారి అభ్యర్థన ననుసరించి దీన్ని ఆపుచేయించారు. అయితే ఈ పనిలో ఆయన తర్వాత కోర్టులచుట్టు తిరగవలసి వచ్చింది. వీరేశలింగం గారి జీవితంలో కోర్టులలో ఎన్నో కేసులలో పాల్గొనవలసి వచ్చింది. ఆయనది మొండిపట్టు. దేనికి లొంగేవ్యక్తి కాదు. ముందేమో జరుగుతుందన్న భయం అసలేలేదు. అందుకనే ఏ విషయాన్నైన అంతుచూసిందాకా వదలరు.

అన్యాయాలను ఎదిరించడానికి ఆయన తమ 'వివేకవర్థని' పత్రికను చక్కగా వినియోగించుకున్నారు. తమకు అన్యాయముతోచిన ఏ విషయాన్నైనా నిర్భయంగా సూటిగా విమర్శించేవారు. ఆయన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రహసనాలలో తమనే దృష్టిలో పెట్టుకుని పాత్రల్ని సృష్టించారని పరువునష్టం దావాలు వేసిన పెద్దమనుషులెందరో ఉన్నారు. కేసులో రాజీపడడానికి అవకాశం ఉన్నా రాజీపడే మన స్తత్వం కాదు వీరేశలింగం గారిది. తమ తప్పు లేనప్పుడు ఎందుకు రాజీ పడాలన్నది వారి ప్రశ్న.

ఆయన ఏ కార్యక్రమాన్ని చేపట్టినా విజయవంతంగా నిర్వహించేంతవరకూ ఊరుకోరు. తాలుకా బోర్డులోనూ, జిల్లా బోర్డులోను సభ్యులుగా పనిచేశారు. మద్రాసు విశ్వవిద్యాలయం వారు ఆయనను ఎన్నో పరీక్షలకు పరీక్షాధికారిగా నియమించారు. ఎన్నో సంస్థలలో కార్యనిర్వాహక సభ్యులుగా ఉన్నారు. కొన్నాళ్ళు దక్షిణభారత బ్రహ్మ సమాజానికి, దక్షిణదేశపు సంస్కరణ సంస్థకూ అధ్యక్షుడిగా పనిచేశారు. మొదట గ్రాంధికవాదిగా ఉన్న చివరి రోజుల్లో 'వర్తమానాంధ్ర భాషాప్రవర్తక సమాజాన్ని స్థాపించారు.

రాజమండ్రిలో బ్రహ్మసమాజానికి భవనం కట్టించారు. వితంతు భవనాన్ని, ప్రార్థనా మందిరాన్ని నిర్మించారు. బెంగుళూరులో ఒక ప్రార్థనామందిరాన్ని నిర్మించారు. ఆయన జీవితంలో ఉద్యోగం చేయడంద్వారా, పుస్తకాలు రాయడంద్వారా సంపాదించిన డబ్బంతా సమాజాభివృద్ధికి వినియోగించారు.

వీరేశలింగంగారి సంస్కరణ కార్యక్రమం చాలా పటిష్టమయింది. తాత్కాలికమైన ఫలితాలతో తృప్తిపడే మనస్తత్వం కాదాయనది. దీనికి ఆయన వితంతు వివాహ కార్యక్రమమే ఒక ఉదాహరణం వితంతు సమాజాన్ని స్థాపించి వారికి ఉపాధి కల్పించారు. తర్వాత పునర్వివాహాలు చేశారు. వివాహమయిన తర్వాత ఆ దంపతులకు జీవనోపాధిని కల్పించారు. తమ భవిష్యజ్జీవితానికి పంతులుగారు కల్పిస్తున్న రక్షణ పలువురు ఈ వివాహాలవైపు మొగ్గు చూపించేట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
చేసింది. అందుకే 1897లో రాజమండ్రివిడిచి మద్రాసుకు బయల్దేరే టప్పటికి వీరేశలింగంగారు 27స్త్రీ పునర్వివాహాలు చేయించగలిగారు.

ఆయన సేవను గుర్తించి ఆయనకు ఎన్నో సంస్థలు సన్మానాలు చేశాయి. బిరుదులిచ్చాయి. తెలుగు గద్యానికి ఆయన్ను గద్య తిక్కన అన్నారు. సంస్కరణకు, గద్యరచనకు ఆయన్ను దక్షిణభారత విద్యాసాగరుడన్నారు. కాని ఈ రెండు బిరుదులు ఆయన విషయంలో పరిమితాలె ఈ రెంటికీ అందని విశాలవ్యక్తి పంతులుగారు. 1893లో ఆంగ్ల ప్రభుత్వం ఆయనకు రావు బహుద్దుర్ బిరుదాన్నిచ్చి సత్కరించింది.

తమ పుస్తకాలను సంపుటాలుగా ముద్రించుకోవాలనీ, అప్పుడు రాజధానిగా ఉన్న మద్రాసులో సంఘసంస్కరణ విషయంలో కృషి చేయాలని వీరేశలింగం పంతులుగారు 1897లో మద్రాసు చేరారు. రాజమండ్రిలోని 'వివేకవర్ధని' ప్రెస్సును అమ్మివేశారు. తమ పూర్తి సమయాన్ని సంఘ సంస్కరణకే వినియోగిద్దామనుకున్నారు. కాని మద్రాసు ప్రసిడెన్సి కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా చేరవలసి వచ్చింది. మద్రాసులో ఉన్నకాలంలో పది స్త్రీ పునర్వివాహములు జరిపించారు. తమ ఇంట్లోనే వితంతు శరణాలయాన్ని నడిపారు. మద్రాసులోకూడా ఆయనకు తెలుగువారే తోడయ్యారు. రాజధానిలో ఉండి చేసే సంస్కరణ కార్యక్రమాలలో అరవవారు పాలుపంచుకోలేదు. తెలుగువారిలోనే చేసే సంస్కరణ కార్యక్రమంకోసం మద్రాసులో ఉండడం ఎందుకనిపించింది. తగినంత సహాయము లభించలేదు. పని భారమయింది. ఆరోగ్యం చెడిపోయింది. ఇక ఉద్యోగానికి పనికి రాదన్న సర్టిఫికేటు సంపాదించి ఉద్యోగంనుంచి విశ్రాంతిని పొంది 1905లో మళ్ళీ రాజమహేంద్ర వరం చేరారు.

రాజమహేంద్రవరం చేరింతర్వాత 1906లో డిసెంబరు 15న హితకారిణీ సమాజాన్ని స్థాపించారు. ఈ సమాజ స్థాపక సభ్యులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముప్పై ఆరుగురు. తమ ఆస్తిమొత్తం దాదాపు యాభై వేల రూపాయల విలువచేసేది సమాజానికి ఇచ్చేశారు పంతులుగారు. అదే సంవత్సరము జందెం తీసివేశారు. ఒక పతితయువతీ రక్షణశాలను స్థాపించారు. 1908లో ప్రభుత్వం ఆయనను గోదావరిజిల్లా వివాహాది రిజిస్ట్రారుగా నియమించింది. 1908 ఏప్రిల్ 14న షష్ఠిపూర్తి జరుపుకున్నారు.

1910 ఆగష్టు 11వ తేదిన రాజ్యలక్ష్మిగారు మరణించారు. పంతులుగారు ఒంటరి అయిపోయారు. చాలా క్రుంగిపోయారు. అయినా ఆయన సంస్కరణ కార్యక్రమంమాత్రం మూలపడలేదు. కొనసాగిస్తూనే వచ్చారు. 1911లో ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మించి పాఠశాలను స్థాపించారు. అనారోగ్యంవల్ల, తోడులేకపోవడంవల్ల, అన్నపానాదులు సరిగ్గా చూసేవారు లేక పంతులుగారు బాధపడ్డారు.

1919 వేసవి కొమర్రాజు వారింట జీవితచరిత్రరాస్తూ గడిపారు. మే 27న ఆయన జీవిత పరిసమాప్తిచెందే ఘడియలు సమీపించాయి. నలభయి పేజిరాస్తూ ఆకస్మాత్తుగా కలం వదిలేశారు. లక్ష్మణరావుగారు దగ్గరలేరు. శబ్దం విని డాక్టరు,లక్ష్మీపతిగారు పరిగెత్తి వచ్చారు. "జీవిత కాలంలో ముగించలేని పనులెన్నో చేపట్టాను. అన్నీ ముగించకుండానే వెళ్ళిపోతున్నాను. సన్నిహితులు, హితవరులు ముగించని ఈ కార్య భారాన్ని చేపడతారని ఆశ. ప్రజలకున్న చాదస్తాన్ని, అజ్ఞానాన్ని తొలగించాలి. వారికి సామాజికావగాహన నేర్పి సంస్కృతిని, స్వేచ్ఛను తెలియ చేయాలి. న్యాయం చేకూర్చాలి. ఇదే నే కోరేది." ఇవి ఆయన చివరి మాటలు. మరణంలోకూడా ప్రజలగురించే ఆయన ఆలోచన. విశాల విశ్వంలో ఒక మహోజ్వలతార రాలిపోయింది.

వీరేశలింగం పంతులుగారు శారీరకంగా ఎంత దుర్బలులో మానసికంగా అంతగట్టివారు. నేనెప్పుడును ధనవంతుడనుగాను. బలవంతుడనుగాను. అధికారవంతుడనుగాను అధిక విద్యావంతు డను గాను. మహాకార్య విజయ నిర్వహణములకు కావలసిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దానిలో దేనిని గలవాడను కాకపోయినను దేశాభిమానం ఒక్కటి మాత్రము కొంచెము గలవాడనగుటచేత, తత్ప్రేరణమున శక్యా శక్య విచారము చేయక, దేశ సంస్కరణోద్యమములో నడుగుపెట్ట సాహసించితిని'' అని చెప్పుకొన్నారు. ఆయనలోని దేశాభిమానం ఆయనచేత అన్నిపనులు చేయించింది. అనేక సంస్థలు నిర్వహించలేని పనుల్ని ఆయనొక్కడే నిర్వహించడానికి పూనుకొన్నారు. ఆయన రాజకీయాభిప్రాయాల విషయంలో చాలా మంది విమర్శకు గురి అయ్యారు. ఆయన స్వాతంత్ర్యోద్యమానికి వ్యతిరేకికారు. కాని సామాజికాభివృద్ధిలేని రాజకీయ స్వాతంత్ర్యం నిరర్థకమని పంతులుగారి అభిప్రాయం. అన్ని దాస్యాలు నుంచి విముక్తి లభించునప్పుడే పురోభివృద్ధి అని ఆయన నమ్మకం. నమ్మినదాన్ని నిశ్చయంగా ఆచరించగల కృతార్థులు పంతులుగారు. సాహిత్యవేత్త, సంస్కర్త, విద్యావేత్త మాత్రమే గాక పైపెచ్చు ఉత్తమ మానవుడు వీరేశలింగం పంతులుగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోకమాన్య బాలగంగాధర తిలక్

మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో క్రీ. శ. 1856 జూలై 26వ తేదీన తిలక్ జన్మించాడు. పాండిత్యానికి, నిష్ఠకు ప్రసిద్ధి చెందిన చిత్పవన బ్రాహ్మణ వంశం ఆయనది. తల్లిదండ్రులు ఆయనకు కేశవ అని పేరుపెట్టారు. ఆ కుటుంబంలో పిల్లలందరిలో ఆయన చిన్నవాడు. అంతా ఆయన్ని బాల్ అనీ, బలవంత్ అనీ. ముద్దుగా పిల్చేవారు. ఆపేరే స్థిరపడి ప్రసిద్ధమైంది. లాలాలజపతిరాయ్, బాలగంగాధర తిలక్ బిపిన్ చంద్రపాల్ ఈ ముగ్గురూ "లాల్ బాల్ పాల్''లుగా లోకానికి తెలుసు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిలక్ తండ్రి గంగాధర రామచంద్ర తిలక్. ఆయనను గంగాధర శాస్త్రి, గంగాధర పంత్ అనికూడా పిలిచేవారు. ఆయన సంస్కృత భాషలో గొప్ప పండితుడు. మొదట రత్నగిరిలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా, తరువాత విద్యాశాఖలో ప్రాథమిక పాఠశాలలపై "డిప్యూటీ ఇనస్పెక్టర్ ఆఫ్ స్కూల్స్"గా పని చేశాడు. తిలక్ తల్లి పార్వతీబాయి. శుద్ధశ్రోత్రియ కుటుంబంలో జన్మించింది. పూర్వాచార పరాయణురాలు. పైగా ఎప్పుడూ జపతపాలు, ఉపవాసపు వ్రతాలు చేస్తూ ఉండేది. 18 నెలలు దీక్షగా సూర్యనమస్కారాలు చేసిందట. ఉద్యోగరీత్యా తిలక్ కుటుంబం పూనా వచ్చింది. పూనా చేరిన కొద్దిరోజుల్లోనే తిలక్ బాల్యంలోనే తల్లి చనిపోయింది.

గంగాధర రామచంద్ర తిలక్ ఉద్యోగ రీత్యా పూనా జిల్లా అంతా తిరగవలసి ఉండేది. కుమారుని విద్యాభ్యాసం ఏకారణంవల్లా ఆగిపోవడం ఆయనకు ఇష్టంలేదు. అందువల్ల భార్య చనిపోయిన తరువాత తన అన్నగారు గోవిందరావు తిలక్ రక్షణలో కొడుకును ఉంచాడు. కుమారుడు పదేళ్ళ వయస్సుకే ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్నాడు. సంస్కృతంలో పంచకావ్యాలు చదువుకున్నాడు. నాటక అలంకార సాహిత్యంలో అడుగు పెట్టాడు. వ్యాకరణం, గణిత శాస్త్రాలమీద ఆసక్తిని పెంచుకున్నాడు. అయినా దీనికితోడు ఆంగ్లవిద్య నేర్చుకో వలసిన అవసరం ఎంతో ఉందని ఆయన గాఢంగా విశ్వసించాడు. అందుకని ఆయన కుమారుణ్ణి ఆంగ్లో ఇండియన్ పాఠశాలలో ప్రవేశ పెట్టాడు.

తిలక్ మొదటి నుండి నిర్భయుడు. తాను నమ్మిన విషయాన్ని, నిర్భయంగా ప్రకటించేవాడు. ఎదుటి వాడు ఎంతవాడైనా సరే తప్పు చేస్తే ముఖం మీదే తెగేసి చెప్పేవాడు. తాను తప్పు చేయలేదన్న నమ్మకం ఉన్నంత వరకూ ఎవర్నీ లెఖ్క చేసేవాడు కాదు. చిన్న తనం నుండి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వతంత్రంగా వ్యవహరించే అలవాటు. రత్నగిరి నుండి పూనాకు రావడం తిలక్ బుద్ధి వికాసానికీ, నైతికోన్నతికీ తోడ్పడింది. ఇంగ్లీషు పాఠశాలలో మారిసన్ హిందూదేశ చరిత్ర పాఠ్య భాగంగా ఉండేది. ఇంగ్లీష్ వాళ్ళను గొప్పవాళ్ళుగా, భారతీయుల్ని అల్పులుగా చిత్రించిన ఇటువంటి పుస్తకాలు తిలక్‌కు నచ్చలేదు. ఉపాధ్యాయులతో వాదోప వాదాలు జరిగేవి. ప్రొఫెసర్ లక్ష్మణ ఛత్రి వంటి మేధావులు తిలక్‌ను అభిమానించి గౌరవించారు.

1872 లో తిలక్ మెట్రిక్యులేషన్ చదువుతుండగానే తండ్రి జబ్బు పడ్డాడు. కుమారుడి చదువుకు అన్ని ఏర్పాట్లూ చేసి అన్న గోవిందరావును సంరక్షకుడిగా నియమించి కన్ను మూశాడాయన. చనిపోవడానికి ఒకటి రెండు నెలలు ముందుగానే కుమారుడికి వివాహం జరిపించాడు. అప్పుడు తిలక్ వయస్సు పదహారేళ్ళు వధువు పేరు తాపి. వయస్సు పదేళ్ళు. పూర్వాచార పరాయణుల ఇళ్ళలో అప్పుడు జరుగుతూ ఉండిన బాల్య వివాహాలకు ఇది ఒక ఉదాహరణ. అత్తగారింట్లో అడుగు పెట్టిన తర్వాత వారి సంప్రదాయం ప్రకారంగా ఆమె పేరును 'సత్యభామ' అని మార్చారు. 1876 డిసెంబర్‌లో తిలక్ బొంబాయి విశ్వ విద్యాలయం మెట్రిక్ పరీక్ష పాసయ్యాడు. అప్పటికే వివాహం అయింది కాబట్టి ఏదో ఉద్యోగం చూచుకోవడం మంచిదని బంధువులు సలహా ఇచ్చారు. పెత్తండ్రి గోవిందరావు మాత్రం తమ్ముడి తుది కోర్కెను తీర్చడానికే నిశ్చయించాడు.

1873 ప్రారంభంలో తిలక్ దక్కన్ కాలేజిలో చేరాడు. శారీరకంగా ఆయనికి తల్లి పోలిక. కాలేజీలో చేరిన తర్వాత శరీరదార్ఢ్యం మీద బుద్ధి మళ్ళింది. మొదటి సంవత్సరమంతా వ్యాయామం మీదే దృష్టి కేంద్రీకరించాడు. సాముగరిడీలు కుస్తీ పట్టడం, ఈత నేర్చుకోవడాలతో మొదటి సంవత్సరం పరీక్షకు వెళ్ళలేదు. గజయీతగాడని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పేరు తెచ్చుకున్నాడు. 1876 లో గణిత శాస్త్రంలో ప్రథమ శ్రేణిలో పాసయ్యాడు. 1879 లో ఎల్. ఎల్. బి పరీక్ష పాసయాడు. న్యాయ శాస్త్రంలో డిగ్రీ తీసుకున్నాడన్నమాటే గానీ దానిని వృత్తిగా స్వీకరించలేదు.

దక్కను కాలేజీలో తిలక్ సహాధ్యాయులు వామన్ శివరామ్ ఆప్టే, గోపాల్ గణేశ్ అగర్కార్‌లు. ఆప్టే తర్వాత నిఘంటు కారుడిగా ప్రసిద్ధి చెందాడు. అగర్కార్ దేశ సేవలో తిలక్‌ను అనుసరించాడు.

విద్యాభ్యాసం పూర్తయిం తరువాత మాతృదేశ స్వేచ్ఛకోసమే జీవితాన్ని వినియోగించాలని తిలక్ నిర్ణయించుకున్నాడు. 'దేశంలోవెలసిన ఇంగ్లీషు పాఠశాలలు గుమస్తాలను తయారుచేసే కర్మాగారాలయ్యాయి. ఈ ఇంగ్లీషు విద్యా విధానం జాతి వికాసానికి దోహదం చేసేదికాదు. పైగా భావదాశ్యానికి కూడా దారితీస్తుంది! అని ఆలోచించి జాతి వికాసానికి తోడ్పడే ఉత్తమ విద్యను రాబోయే తరానికి అందించాలన్న నిర్ణయానికి వచ్చాడు తిలక్. గోపాల్ గణేశ్ అగర్కార్ ఈ కృషిలో పాల్గొనడానికి ముందుకు వచ్చాడు. జాతీయ విద్యా విధానానికి వీరిద్దరు పథకం తయారు చేస్తున్న కాలంలోనే విష్ణుకృష్ణ చిప్లంకర్ వచ్చిచేరాడు.

చిప్లంకర్ అగర్కార్, తిలక్ ఈ ముగ్గురూ 1880 జనవరి రెండవ తేదీన 'న్యూ ఇంగ్లీషు హైస్కూలు'ను ప్రారంభించారు. అప్పుడే వామన్ శివరామ్ ఆప్టే, ఎమ్. బి. నామ్‌జోషిలు వీరితో చేతులు కలిపారు. ఈ అయిదుగుర్నీ మహారాష్ట్ర పంచ పాండవులనే వారు. మొదటి సంవత్సరాంతంలో బొంబాయి విశ్వ విద్యాలయం మెట్రిక్ పరీక్షకు ఈ పాఠశాలనుంచి పన్నెండుగురు విద్యార్థులు వెళ్ళారు. అందులో ఎనిమిదిమంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల దినదినాభివృద్ధి చెంది నాలుగేళ్ళలో 1884 నాటికి విద్యార్థుల సంఖ్య వేయికి పెరిగింది. అవసరమయిన డబ్బు విరాళాల రూపంలో వచ్చింది. పలువురు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విద్యావేత్తలు పాఠశాల కృషిని ప్రశంసించారు. 1882లో చిప్లంకర్ మరణం పాఠశాల నిర్వహణలో తీరనిలోటు. అప్పటి కాయనవయసు 32 సంవత్సరాలు మాత్రమే.

1884లో పాఠశాల వార్షికోత్సవానికి బొంబాయి గవర్నర్ సర్. జేమ్స్ ఫెర్గూసన్ అధ్యక్షత వహించాడు. అదే సంవత్సరం 'దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటి' రూపకల్పన జరిగింది. ఈ సంస్థలో జస్టిస్ రానడే, జస్టిస్ తిలాంగ్, డాక్టరు బండార్కర్ మొదలయిన ప్రముఖులు గౌరవ సభ్యులు. 1885లో పాఠశాల ఆవరణలోనే కళాశాలను ప్రారంభించారు. కళాశాలకు ఫెర్గూసన్ కళాశాల' అని పేరు పెట్టారు. ఆప్తే ప్రిన్సిపాల్ అయ్యాడు. గోపాలకృష్ణ గోఖలే వి. బి. కేల్కార్ కళాశాలలో అధ్యాపకులుగా చేరారు. దక్కను ఎడ్యుకేషన్ సొసైటి బలపడి అనేక ఉన్నత విద్యాలయాలను స్థాపించింది. తిలక్ జాతీయ విద్యావ్యాప్తి లక్ష్యంతో ప్రారంభించిన కృషి ఒక మహోద్యమంగా రూపొందింది.

ఫెర్గూసన్ తర్వాత 'లార్డ్‌రే' బొంబాయి గవర్నరయ్యాడు. ప్రభుత్వంతోనూ, కళాశాల నిర్వహణ విషయంలో సిబ్బందితోనూ తిలక్‌కు విభేదాలు ఏర్పడ్డాయి. వీటి కారణంగా 1890 అక్టోబరు 14న తిలక్ న్యూ ఇంగ్లీషు హైస్కూలు సొసైటి సభ్యత్వానికి రాజీనామా చేశాడు. ఒక దశాబ్దం పాటు ఈ విద్యా సంస్థకు తిలక్ చేసిన ఎనలేని సేవ ఇంతటితో ముగిసింది. 32 పేజీల తన రాజీనామా లేఖలో సంస్థ సభ్యత్వంనుంచి ఎందుకు వైదొలగుతున్నదీ తిలక్ స్పష్టం చేశాడు. జీవయాత్రకంటే ఆదర్శం గొప్పది. నేను నాశక్తికొద్ది సంస్థ అభివృద్ధికి పాటు బడ్డాను. ఆశయం ముఖ్యం. నా ఉనికి ముఖ్యంకాదు. సంస్థలో నేనుండడం సంస్థ అభివృద్ధికి ఆటంకమని మీరు భావించినప్పుడు సంస్థనుంచి వైదొలగడమే మంచిదని నిర్ణయించుకున్నాను. మన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నియమాలను మనమే అతిక్రమించడం న్యాయంకాదు. మీలో సామరస్యం పెంపొందితే అంతేచాలు. మార్గాంతరంలేక మీనుండి విడిపోవలసి వచ్చినందుకు హృదయభారంతో కుంగిపోతున్నాను' అని ఆ లేఖలో రాశాడు తిలక్.

* * * *

ఒకపక్క న్యూ ఇంగ్లీష్ హైస్కూలు ద్వారా కొత్త తరానికి జాతీయ విద్యాబోధన చేస్తూ, మరో పక్క ప్రజలకు పరాయిపాలన వలన కష్టనష్టాలను తెల్పడానికి తమ సంస్కృతి గొప్పతనాన్ని గుర్తించేటట్లు చేయడానికి పత్రికా ప్రకటనమే సరైన సాధనమని తిలక్ నిర్ణయించుకున్నాడు. 1881 జనవరి రెండున 'మహారాతా' అనే ఇంగ్లీషు పత్రికను, నాలుగున 'కేసరి' అనే మరాఠి పత్రికను స్థాపించాడు. తిలక్ 'మహారాతా'కు, అగర్కార్ 'కేసరికి' సంపాదకత్వం వహించారు.

ఈ పత్రికలు ప్రారంభంనుండి అన్యాయానికి, అక్రమానికి ఎదురొడ్డి పోరాడాయి. మొదట్లో పత్రికకు సంబంధించిన అన్నిపనులూ వీళ్ళే చేసుకోవలసి వచ్చింది. చివరికి చందాదారులకు పత్రికలందించే పనికూడా వీళ్ళే చేశారు. మొదటి రెండేళ్ళలో పత్రికలో తిలక్ ఎక్కువగా రాసేవాడు కాదు. పాఠశాలలో బోధనకూ, ప్రెస్‌వ్యవహారాలను సరిచూచుకోవడానికి ఎక్కువ కాలాన్ని వినియోగించే వాడు.

నిర్భయంగా, నిర్మొహమాటంగా అన్యాయాన్ని విమర్శిస్తూ రాసినందుకు తిలక్, అగర్కార్లు ఎన్నో కష్టనష్టాలకు గురయ్యారు. కాని వాటిని లెక్కచెయ్యలేదు. రాజీపడలేదు. పోరాడుతూనే ఉన్నారు.

కొల్హాపూర్ సంస్థానం వారసత్వ విషయంలో వివాదం వచ్చింది. ఈ వివాదంలో దివాను కుట్రను వెల్లడి చేసే ఉత్తరాల్ని తిలక్, అగర్కార్లు ప్రచురించాయి. ఈ విషయంపై కోర్టులో కేసునడిచింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరిద్దరూ 4 నెలలు జైలుశిక్ష అనుభవించారు. ఇది తిలక్‌కు మొదటి జైలు శిక్ష.

1885 వరకు మహారాటా కేసరి పత్రికలు, ప్రెస్సు. న్యూ ఇంగ్లీష్ హైస్కూల్ వ్యవస్థాపకుల ఉమ్మడి ఆస్తిగా ఉండేవి. 1885 లో దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పడి రిజిష్టరయింది. ఏటేటా కొంత ప్రభుత్వగ్రాంటు ఈ సంస్థకేర్పడింది. అందువల్ల పత్రికల్ని, ప్రెస్సును సొసైటీనుండి వేరుచేయవలసి వచ్చింది. పత్రికలు నష్టంతో నడుస్తూ ఉండేవి. సభ్యులు చాలామందికి పత్రికలతో విసుగెత్తింది. పత్రిక దివాలాతీసే పరిస్థితిలో సొసైటీనుంచి అయిదువందలరూపాయల అప్పు ఇవ్వడానికికూడా వాళ్ళు నిరాకరించారు.

సొసైటీనుండి రాజీనామా చేసింతర్వాత తిలక్ పూర్తిగా ప్రెస్సు పత్రికల నడపడంలో తన కాలాన్ని వినియోగించాడు. 1888 లో తిలక్‌తో అగర్కర్‌కు తీవ్రమైన అభిప్రాయ భేదాలేర్పడ్డాయి. అగర్కర్ 'కేసరి' పత్రికతో సంబంధం వదలుకొని 'సుధారక్' అనే కొత్త పత్రికను స్థాపించాడు. మహారాటా పత్రికను కేల్కారు, 'కేసరి' పత్రికను తిలక్ నిర్వహించడం ప్రారంభించారు.

హిందువుల న్యాయశాస్త్రానికి భిన్నంగా ప్రభుత్వం చేసే చట్టాలను తిలక్ వ్యతిరేకించాడు. పాశ్చాత్య ప్రభావంతో హిందూ సమాజంలో సంస్కరణకు పూనుకున్న సంస్కర్తల్ని తీవ్రంగా విమర్శించాడు. అందువల్ల ఆయన్ని సంఘసంస్కరణకు వ్యతిరేకి అనీ, స్త్రీ విద్యకు వ్యతిరేకి అనీ, పూర్వాచార పరాయణుడైన ఛాందసుడనీ చాలామంది విమర్శించారు.

తిలక్ తన కుమార్తెకు చదువు చెప్పించాడు. పదహారేళ్లు దాటిం తర్వాతే పెళ్ళి చేశాడు. మద్యపాన నిషేధ ప్రచారం చేశాడు. కులమత భేదంలేకుండా అందరితో కలిసి తిరిగాడు. పంక్తి భోజనం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేశాడు. వితంతు వివాహాలకు హాజరయ్యాడు. అందువల్ల సనాతనులు ఆయనకు దూరంగా ఉండేవాళ్ళు. ఆయన కుమారుడి ఉపనయనానికి వంటబ్రాహ్మణులు దొరకడంకూడా కష్టమయింది. ఆచరణ శూన్యమైన కేవల శుష్కవాదాలు తిలక్‌కు నచ్చవు.

కేల్కారు తిలక్‌ను పూర్తిగా అర్థంచేసుకోలేదు. ఇద్దరిమధ్యా అనేక విషయాల్లో అభిప్రాయ భేదాలేర్పడ్డాయి. చివరికి విడిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రెస్సుకేల్కారుకు వచ్చింది. ఏడువేల రూపాయల అప్పుతో పత్రికలు తిలక్‌కు సంక్రమించాయి. 1891 సంవత్సరాంతానికి పత్రికలు తిలక్ ఆధిపత్యంలోకి వచ్చాయి. తిలక్ జీవితంలో ఇది మరో ప్రధానమైన మలుపు. పత్రికలమీద వచ్చే ఆదాయం చాలా తక్కువ. తన జీవనభృతి కోసం ఒక చిన్న న్యాయశాస్త్రపాఠశాలను నిర్వహించాడు. ప్లీడరు పరీక్షకు కూర్చునే అభ్యర్థులకు ఈ పాఠశాలలో శిక్షణ యిచ్చేవాడు. నెలకు రెండువందలరూపాయలు వచ్చేవి. 1897 వరకూ ఈ పాఠశాల నడిచింది.

* * *

1892 లో తిలక్ మృగశీర్ష వేదముల ప్రాచీనతా పరిశోధనం అన్న వ్యాసం రాశాడు. ఇది వేదాల ప్రాచీనతను నిరూపించింది. ఇప్పటికి ఆరువేల సంవత్సరాలకు పూర్వమే వేదాల రచన పూర్తయిందని ఎన్నో బలమైన ఆధారాలతో తిలక్ ఋజువు చేశాడు. 'మాక్స్ముల్లర్' 'విట్నీ', 'వీబర్'. 'జాకొబీ', 'బ్లూంఫీల్డ్' మొదలైన పాశ్చాత్య పండితులు ప్రామాణికమైన ఈ వ్యాసాన్ని చూసి ముగ్ధులయ్యారు.

1892 ఎన్నికల సవరణ చట్టంప్రకారం బొంబాయి సెంట్రల్ డివిజన్‌కు ఎనిమిది స్థానాలుండేవి. పూనాజిల్లాకు ప్రాతినిధ్యమేలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాతినిధ్యం కోసం పెద్ద ఆందోళన జరిగింది. 1895లో ఈ నిబంధనలను సవరించారు. స్థానిక సభ్యులద్వారా ఒక ప్రతినిధిని ఎన్నుకొనే అవకాశం కల్పించారు. తిలక్ ఈ నియోజక వర్గంలో పోటీచేసి గెల్చాడు. 1895 ఆగస్టు 7న జరిగిన కౌన్సిలు మొదటి సమావేశానికి తిలక్ హాజరయ్యాడు. బడ్జెట్ చర్చలో పాల్గొన్నాడు. ప్రజల సమస్యల్ని చర్చించడానికి శాసనమండలి ఒక వేదికగా ఉపయోగపడుతుందనుకున్నాడు తిలక్. కాని అది భ్రమ అని మొదటిరోజే తెలిసిపోయింది. తిలక్ సభ్యుడుగా ఉన్న రెండు సంవత్సరాల్లోనూ శాసనమండలి ఎనిమిది రోజులు మాత్రమే సమావేశమైంది.

1897 లో తిలక్ మళ్ళా శాసనమండలికి ఎన్నికయ్యాడు. కాని తన మీద రాజద్రోహ నేరం మోపినప్పుడు రాజీనామా చేశారు. 1895 లో పూనా మున్సిపాలిటీకి ఎన్నికై పదిహేను నెలలు పనిచేశాడు. బొంబాయి యూనివర్సిటీ సెనేట్‌లో కూడా ప్రముఖ పాత్ర నిర్వహించారు.

న్యూ ఇంగ్లీషు హైస్కూల్ స్థాపనలో తిలక్‌కు చేయూతనిచ్చిన మరో ఇద్దరు మిత్రులు అగర్కర్ 1895 లోనూ, మహదేవ్ బల్లాల్ నాంజోషీ 1896 లోనూ మరణించారు.

* * *

తిలక్ మహమ్మదీయ మతానికి వ్యతిరేకి అన్న భావం ప్రచారంలో ఉండేది. ప్రభుత్వం, ఆయన రాజకీయ ప్రత్యర్థులు ఇటువంటి ప్రచారాన్ని లేవదీశారు. 'ఇండియాలో అశాంతి' అన్న గ్రంథంలో సర్ వాలెంటైన్‌షిరోల్ ఎన్నో నిరాధారమైన ఆరోపణలు చేశాడు. 1893 లో యోలా, బెల్గామ్, పూనా మొదలైన ప్రాంతాల్లో మతపరమైన ఘర్షణలు జరుగుతూండేవి. ఈ ఘర్షణల మూలకారణాలను వెలికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
తీయడానికి కేసరి పత్రిక ముందుకు వచ్చింది. అనేక మతపరమైన కారణాలవల్ల ముస్లింలు అదుపాజ్ఞలను తప్పుతుంటారనీ, దీన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు బ్రిటీషు ప్రభుత్వం వాడుకుంటున్నదని తిలక్ తీవ్రంగా విమర్శించాడు. లక్నోలో భారతజాతీయ కాంగ్రేసు, ముస్లింలీగు రెండూ కలిసి ఏకకంఠంతో సంపూర్ణ స్వపరిపాలన కావాలని ప్రకటించాయి. అప్పుడు తిలక్ హిందువులకే గాక మహమ్మదీయులకుకూడా నాయకుడని రుజువైంది. మహమ్మదలీ జిన్నాకుకూడా తిలక్ మీద సంపూర్ణ విశ్వాసం ఉండేది.

మహమ్మదీయుల 'మొహర్రమ్' ఉత్సవాల్లో హిందువులు ఉత్సాహంగా పాల్గొనేవారు. పండుగల్లో మహమ్మదీయులంతా ఒకచోట కలుసుకుంటారు. హిందువులకు ఇటువంటి ఉత్సవాలు లేవు. హిందువులకు ఇటువంటి ఉత్సవాలు ఉండడం అవసర మని తిలక్ భావించాడు. వెంటనే గణేశ్ జయంతిని జరపాలని నిర్ణయించాడు.

అంతకు ముందు మామూలుగా పండుగగా జరుపుకుంటున్న గణేశ్ జయంతిని 9 రోజుల ఉత్సవంగా జరపడానికి కార్యక్రమాన్ని రూపొందించాడు. పురాణాలు, పుణ్యకథలు, వినోదాలు, వీధి నాటకాలు భజనలు మొదలైన హంగులతో ఉత్సవం జరపాలని నిర్ణయించారు. చివరి రోజు గణపతి విగ్రహాలన్నిటినీ బ్రహ్మాండంగా ఊరేగించి నిమజ్జనోత్సవంతో ముగించాలని నిశ్చయించారు. ఈ విధంగా గణేశ్ జయంతికి ఒక కొత్త స్వరూపాన్ని అందించాడు తిలక్. ఇటువంటి ఉత్సవాలు ప్రజల మానసిక వికసాన్ని పెంచుతాయని తిలక్ అభిప్రాయ పడ్డాడు. అధికారులు, ఆంగ్లో ఇండియన్ పత్రికలు, ఛాందసులు రకరకాలుగా ఈ ఉత్సవాలను విమర్శించారు. మొదట కొన్ని ఆటంకాలు వచ్చినా మూడేళ్ళలోనే తిలక్ ప్రారంభించిన ఈ ఉత్సవాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాతీయోత్సవాలుగా రూపొందాయి. 1896 సెప్టెంబర్ 18వ తేదీ 'కేసరి' పత్రికలో తిలక్ చేసిన సూచనలే ఆచరణలోకి వచ్చాయి.

జాతీయోద్యమానికి ఈ ఉత్సవాల వేదికలను ఉపయోగించుకోవచ్చునని వీటిమీద ప్రజలుకూడా ఎక్కువ ఆసక్తి కనపరుస్తున్నారని తిలక్ గ్రహించాడు. అందుకని మరో కొత్త ఉత్సవాన్నికూడ జరపాలనే సూచన చేశాడు. స్వదేశీయుడైన వీరుణ్ణి అభిమానించడంవల్ల మన జాతీయాదర్శాలను నిలబెట్టుకోగలం. దుష్పరిపాలన నుండి నిరంకుశాధికారంనుండీ జాతిని రక్షించిన వీరుడు శివాజీ. ఈ శివాజీ జయంతే తిలక్ సూచించిన కొత్త ఉత్సవం. 1895 లో హీరాబాగ్ రాజప్రాసాదంలో ఏర్పాటైన బహిరంగసభ 1896 ఏప్రిల్ 15న శివాజీ జన్మదినోత్సవం జరపాలని నిర్ణయించింది. అప్పటినుండి ఏటేటా ఈ ఉత్సవం జరుగుతూ వచ్చింది. మొదట్లో టైమ్స్ ఆఫ్ ఇండియా' మొదలైన పత్రికలు ఈ ఉత్సవాలను విమర్శించాయి. శివాజీని హంతకుడిగా చిత్రించాయి. తిలక్ ప్రొఫెసర్ 'జెన్సీవాలె' మొదలైన ప్రముఖులు శివాజీ గొప్పతనాన్ని దేశ భక్తిని తమ ఉపన్యాసాల ద్వారా ప్రజలకు తెలియజేశారు. ప్రజలు ఈ ఉత్సవాలకు ఎంతో స్పందించారు. ఉత్సాహంతో పాల్గొన్నారు. తిలక్ శివాజీలోని ఆంతర్యాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని ప్రబోధించాడు. ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ఈ ఉత్సవాలు బాగాతోడ్పడ్డాయి.

1896 లో మహారాష్ట్రలో క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయి. జనం చీమలు దోమల్లాగా మరణించారు. ఇటువంటి క్లిష్టపరిస్థితిలో సంస్థానాధీశ్వరులు 'ఎల్జిన్' ప్రభువును సన్మానించడానికి లక్షల రూపాయలు వెచ్చించసాగారు. ప్రజలఆలనా పాలనాపట్టించుకోకుండా ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నదని తిలక్ తీవ్రంగా విమర్శించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కేసరి మహారాటా పత్రికల్లో లెక్కలేనన్ని వ్యాసాలురాశాడు. ప్రజలు చావు బతుకుల మధ్య కొట్టుకులాడుతుంటే వ్యాపారస్తులు అక్రమ పద్ధతిలో లాభాలు గడిస్తున్నారని విమర్శించాడు. కరువు నివారణకు తీసికోవలసిన జాగ్రత్తలను గురించి సూచనలు చేశాడు. బహిరంగ సభల్లో ఉపన్యసించాడు. కరువుకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి ప్రజాసామాన్యాన్ని సంఘటితం చేశాడు. బహిరంగసభల్లో ఉపన్యాసాలిచ్చిన ప్రొఫెసర్లు 'సాఠే', 'పరాంజపే' లను పోలీసులు అరెస్టు చేశారు. మనం చట్టబద్ధమైన పరిపాలనలో ఉన్నాం. చట్టబద్ధంగా ప్రవర్తించాలని మాత్రమే ప్రజల్నీ, ప్రభుత్వాన్నీ ప్రబోధిస్తున్నాం. ఇదే నేరమై సాఠే, పరాంజపేలు నిందుతులైతే నేను అంతకంటే వందరెట్లు శిక్షార్హుణ్ణి'' అని ప్రకటించాడుతిలక్. ప్రభుత్వం సాఠే, పరాంజపేలను విడుదలచేసి క్షామనివారణకు తిలక్‌తో సమాలోచనలు సాగించింది. కరువు కాలంలో కార్మికులకు పని కల్పించే విషయంలో తిలక్ చాలా కృషి చేశాడు. మొత్తానికి కరువుపై పోరాటం చక్కని ప్రజా ఉద్యమంగా రూపొందింది. ఈ సమస్య ప్రజల దైనందిన జీవితానికి సంబంధించింది కాబట్టి తిలక్‌కు పలుకుబడి పెరిగింది. దేశవ్యాప్తంగా ముందు జరగవలసిన ప్రజాసేవ కార్యక్రమానికి ఈ ఉద్యమం ఊపిరి పోసింది.

క్షామంతో పోరాటం సాగిస్తున్న సమయంలోనే మరో ఆపద ముంచు కొచ్చింది. అది ప్లేగువ్యాధి. బొంబాయిలో 'మాండ్వీ' అనే మురికిపేటలో తలెత్తింది ఈజాడ్యం. జనం చెట్టు కొకళ్ళు పుట్ట కొకళ్ళుగా పారిపోయారు. రోజుకు వందమందికి పైగా మృత్యువాత పడ్డారు. ఈ ప్రాంతంవాళ్ళు చాలామంది వ్యాపారంకోసం వచ్చిన వాళ్ళు. వాళ్ళు తమ తమ స్వంత ప్రదేశాలకు తిరిగి వెళ్ళారు. ఈ వ్యాధి పూనాకు కూడా వ్యాపించింది. 1896 అక్టోబర్ 6 వ తేదీన ఈ వ్యాధి గూర్చిన వార్త కేసరి పత్రికలో పడింది. ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నాలు చేయలేదని తిలక్ విమర్శించాడు. భారతదేశంలో ప్లేగు వ్యాపించిందన్న సంగతి ప్రపంచమంతా మారుమోగింది. భారత దేశం నుండి జరిగే ఎగుమతి దిగుమతులు ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. లండన్ లోని ఇండియా కార్యదర్శి అప్పటి వైస్‌రాయ్ ని గట్టిగా మందలించాడు. ప్లేగు నివారణ చట్టం తయారైంది. ఇది సైనిక శాసనానికి మారు రూపం. ప్లేగు నివారణ కమిటీ ఏర్పడింది. ఈ కమిటి మీద ఆధిపత్యం 'రాండ్' దొరది. రాండ్ దొర వ్యాధిపై దాడి చేయడం కాక మనుషులపై దాడి చేయడం మొదలు పెట్టాడు. అనేక అమానుష కృత్యాలు జరిగాయి. ప్రజలను ఆదుకోవడంలో చాలా ఆలస్యం జరిగిందని వ్యాధి నివారణకు ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతులు బాగా లేవని తిలక్ తన పత్రికల్లో తీవ్రంగా విమర్శించాడు. కొంచం మానవత్వం ప్రదర్శించాలని రాండ్ దొరను హెచ్చరించాడు. ప్లేగు కమిటీతో సహకరించడానికి పౌర సంఘాలను నియమిస్తే బాగుంటుందని సూచించాడు. కానీ ప్రభుత్వం ఈ సూచనలను పట్టించుకోలేదు. ఈ వ్యాధికి భయపడి పూనా వదిలి వేరే ప్రాంతాలకు చాల మంది వెళ్లి పోయారు. తిలక్ మాత్రం పూనా లోనే ఉండి తన రెండు పత్రికల్లోను ప్రజలకు క్షామ కాలంలో వాళ్ళ హక్కులను తెలుపుతూ ప్లేగు వ్యాధితో పోరాటానికి అనేక నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తూ, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విమర్శిస్తూ రాస్తూ ఉండే వాడు. తన సంపాదకీయ వ్యాసాల్లో కూడా అనేక హెచ్చరికలు చేశాడు.

రాండ్ అమానుష కృత్యాలకు విసిగి పోయిన వాళ్ళెవరో 1897 జూన్ 22 వ. తేది రాత్రి విక్టోరియా మహారాణి పట్టాభిషేకోత్సవాలు జరుగుతున్న సమయంలో రాండ్‌ను, ఐర్‌స్ట్‌ను కాల్చి చంపారు. ఈ సంఘటనను అవకాశంగా తీసుకొని తిలక్ మీద రాజద్రోహ నేరం మోపే ప్రయత్నం ప్రారంభమైంది. బ్రిటిష్ ఉద్యోగులు ఇది పూనా బ్రాహ్మణుల కుట్ర అని వ్యాఖ్యానించారు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పత్రిక మరికొన్ని ఆరోపణలు చేసింది. పనిమీద బొంబాయి వచ్చిన తిలక్‌ను అరెస్టు చేశారు. 1892 జులై 28 న ఛీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచారు. తిలక్ జామీను ఇవ్వడానికి కోర్టు నిరాకరించింది. జులై 31 న ప్రాథమిక విచారణ జరిపి మేజిస్ట్రేట్ కేసును సెషన్స్‌కు అప్పగించారు. చివరకు ఇరవై అయిదువేల రూపాయలకు ఇద్దరు జామీనుదార్లు, ఏభై వేల రూపాయలకు ముద్దాయి పూచీమీద బెయిల్ మంజూరైంది. జస్టిస్ స్ట్రాచీ విచారణ ప్రారంభించాడు. మొత్తం తొమ్మిదిమంది ఉన్న జ్యూరీలో ఆరుగురు యూరోపియన్లు, ఇద్దరు హిందువులు, ఒక పార్సీ. ఆరుగురు యూరోపియన్లు తిలక్ దోషి అని నిర్ణయించారు. 18 నెలల కఠిన కారాగార శిక్ష పడింది. ఈ రాజద్రోహ నేరానికి కేసరి పత్రికలో తిలక్ రాసిన వ్యాసలు, శివాజీ ఉత్సవాల్లో తిలక్‌చేసిన ఉపన్యాసాలు ఆధారం. కేసు విచారించిన జడ్జీకిగాని, యూరోపియన్లకుగాని, అటార్నీ జనరల్‌కుగాని మరాఠీరాదు. ఈ కేసు ప్రీవీ కౌన్సిలుకు అప్పీలుచేయదగిన కేసుకాదని హైకోర్టు అనుమతి నిరాకరించినా ప్రీవీ కౌన్సిలులో కేసుతల యెత్తింది. తిలక్ తరుపున తర్వాత ఇంగ్లాండు ప్రధానమంత్రి అయిన 'ఆస్క్విర్' వాదించాడు. అయినా శిక్ష తప్పలేదు. తిలక్‌ను 'బైకుల్లా' జైలులో ఉంచారు.

ప్రపంచంలోని నేరస్తుల్ని మంచివాళ్ళుగా మార్చడానికి ఇంగ్లండులో 'హోవర్డు అసోసియేషన్' అని ఒకసంఘం ఉండేది. బొంబాయిలోని ప్రముఖ న్యాయవాది ఎస్. ఎస్. సెట్లూర్ ఈ సంఘానికి తిలక్ జైలుజీవితాన్ని గూర్చి ఒకలేఖ రాశాడు. హోవర్డు అసోసియేషన్ కార్యదర్శి రాసిన లేఖకు ఇండియా మంత్రి జైలు నియమం ప్రకారం తిలక్‌కు అన్ని సౌకర్యాలూ కలుగజేస్తున్నామని సమాధాన మిచ్చాడు. రాజకీయమైన కేసుల్ని క్రిమినల్ కేసుల నుంచి వేరుచేయాలని ఈ సంఘం ఒక తీర్మానం చేసింది. దీనిప్రకారం తిలక్‌ను బైకుల్లా నుంచి యరవాడ కు మార్చారు. ఇక్కడ సంతృప్తి కరమైన సౌకర్యాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లభించాయి. మాక్స్‌ముల్లర్ కు తిలక్ జైలులో ఉన్న వార్త తెలిసింది. తిలక్‌ను విడిచిపెట్ట వలసిందిగా ఆయన విక్టోరియా రాణికి ప్రత్యేక విజ్ఞప్తి చేశాడు. దీని ఫలితంగా శిక్ష పరిమితికి ఆరునెలలు ముందుగానే తిలక్‌ను విడుదలచేశారు.

జైలులో ఉన్నప్పుడు తిలక్ 'ఆర్యుల ఉత్తర ధృవ నివాసం' అనే పుస్తకాన్ని రచించాడు. ఈ పుస్తకంలో ఆర్యులు మొదట ఉత్తర ధృవ నివాసులని తర్వాత వాతావరణ పరిస్థితుల్లో కలిగిన మార్పులవల్ల దక్షిణాన భూమధ్యరేఖ వైపుకు వచ్చారని నిరూపించాడు. వైదిక కర్మకాండ పురాణగాథలు ఆయనకు ఆధారాలు.

* * *

1889 లో దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీకి రాజీనామా ఇచ్చిం తర్వాత తిలక్ కాంగ్రెసు సంస్థలో చేరి చివరి వరకు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడాడు. దాదాపు అన్ని కాంగ్రేసు సమావేశాలకూ హాజ రయ్యాడు. ప్రతి సమావేశంలోనూ ఏదైనా తీర్మానాన్ని బలపరచడం గాని, ఉపన్యసించడంగాని చేసేవాడు. 1901 లో కలకత్తాలో జరిగిన పదిహేడవ కాంగ్రేసుసభలో భారత విద్యావిధానాన్ని గూర్చి వి. ఆర్. పండిట్ ప్రతిపాదించిన తీర్మానాన్ని తిలక్ బలపరిచాడు. 1905 లో జరిగిన కాంగ్రేసు మహా సభలో భూమిశిస్తులు, పేదరికాన్ని గూర్చి ఒక తీర్మానాన్ని తిలక్ స్వయంగా ప్రవేశపెట్టాడు.

1906 లో శివాజీ జయంతి ఉత్సవాలు కలకత్తాలో జరిగాయి. ఆ తర్వాత కలకత్తాలో జరిగిన కాంగ్రేసు సభలో తిలక్‌ను అధ్యక్షుడుగా ఎన్నుకోవాలని బిపిన్ చంద్రపాల్ సూచించారు. కాని అతివాదిగా పేరు పొందిన తిలక్‌ను అధ్యక్షుడిగా చేయడానికి మితవాదులు అంగీకరించలేదు. చివరికి దాదాభాయి నౌరోజీ పేరును అధ్యక్ష పదవికి సూచించడం జరిగింది. ఆయనతో పోటీ చేయడానికి ఇతరనాయకులెవరూ ఇష్టపడలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ సంఘటనను గూర్చి 1906 డిసెంబరు 11 వ తేదీ కేసరి పత్రికలో తిలక్ రాశాడు. తాము అతి వాదులైనా దృఢమైన అభిప్రాయాలున్నాయన్నాడు. స్వాతంత్ర్యం సాధించడం విషయంలో తనకేమీ సందేహం లేదన్నాడు. కాంగ్రేసు పనిచేస్తున్న తీరు సరిగా లేదని విమర్శించాడు. కేవలం అప్పుడప్పుడూ సమావేశాలు ఏర్పాటు చేయడం తప్ప కాంగ్రేసు నిర్మాణాత్మకంగా కృషి చేయడం లేదన్నాడు. రాయబారాలు, బుజ్జగింపు ధోరణుల వల్ల స్వాతంత్ర్యం లభించదన్నాడు. రాజకీయమైన హక్కుల సాధనకు నిరంతర పోరాటం జరపడానికి కాంగ్రేసు విరామం లేకుండా పనిచేసే సంస్థగా మారాలన్నాడు.

మొదటి తరం కాంగ్రేసు నాయకుల్లో ప్రజలను చైతన్య వంతుల్ని చేయడం గురించి ఆలోచించిన మొదటి నాయకుడు తిలక్. ప్రజాశక్తిని సంఘటిత పరచాల్సిన ఆవశ్యకతను తిలక్. మొదట గుర్తించాడు. కాంగ్రేసు మహానాయకులంతా చర్చలు, సమావేశాలు రాయబారాల ద్వారా స్వాతంత్ర్యాని సాధిస్తామనుకున్నారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరాన్ని గుర్తించిన మొదటి నాయకుడు తిలక్. ఈ విషయంలో గాంధీ తిలక్‌కు వారసుడు. అప్పటి కాంగ్రేసు నాయకులలో తనపై ప్రభావం చూపించినవాడు తిలకేనని ఒకచోట ప్రేమ్‌చంద్ చెప్పాడు.

1905 లో కర్జన్ భారతదేశానికి వైస్రాయిగా వచ్చాడు. అదే సంవత్సరంలో బెంగాలు విభజన జరిగింది. ప్రజల్లో ఆందోళన ఎక్కువైంది. కర్జన్ నిరంకుశ చర్యలు ప్రజల్లో ఐకమత్యాన్ని పెంపొందించాయి. ఆయేడు గోపాలకృష్ణగోఖలే అధ్యక్షతన కాంగ్రేసు మహాసభ జరిగింది. విదేశ వస్తువులను బహిష్కరించాలని తీర్మానించారు. రాజకీయాధికారం పరాయి చేతుల్లో ఉండడంచేత స్వదేశీయుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిశ్రమలు. వృత్తులు అన్నీ అడుగంటాయి. ఇంగ్లీషు విద్యావిధానం వల్ల భావదాస్యం ఏర్పడింది. అందువల్ల విదేశ వస్తువులను బహిష్కరించి స్వదేశవస్తువులకు ప్రోత్సాహమివ్వాలి. స్వదేశాచారాలనే అవలంబించాలి. జాతీయ విద్యనే బోధించాలి. ఇందుకు రాజకీయాధికారం ప్రజల్లో ఉండాలి. ఇదే స్వరాజ్యం. ఇవన్నీ కలిసి స్వదేశ ఉద్యమంగా రూపుదిద్దుకున్నాయి. బాలగంగాధర తిలక్ స్వరాజ్య సూత్రాన్ని ప్రచారం చేశాడు. ఈ రాజకీయాభిప్రాయాన్ని అవలంబించిన వాళ్ళను జాతీయ వాదులంటారు.

1906లో కాంగ్రేస్ మహాసభ దాదాభాయినౌరోజీ అధ్యక్షతన కలకత్తాలో జరిగింది. ఈ సభలో స్వరాజ్యం, బహిష్కారం, స్వదేశ వ్రతం జాతీయవిద్య మొదలైన తీర్మానాలను ఆమోదించారు. ఈ సభలో జరిగిన తీర్మానాలు తీవ్రంగా ఉన్నాయని వాటి తీవ్రతను కొంత తగ్గించాలని కొందరు పట్టుబట్టారు. దానికి తిలక్ అంగీకరించలేదు. 1907 కాంగ్రేస్ మహాసభ మొదట అనుకున్న ప్రకారం నాగపూర్‌లో జరగాలి. కాని జాతీయవాదులతో నెగ్గలేని మితవాదులు స్థలాన్ని సూరత్‌కు మార్చారు. అప్పుడే జైలునుంచి విడుదలైన లాలాలజపతిరాయ్‌ని జాతీయవాదులు అధ్యక్షుడుగా ఉంచమని పట్టుబట్టారు. మితవాదులు రాసబిహారీఘోష్‌ను ప్రతిపాదించారు. గోపాలకృష్ణగోఖలే సూరత్‌వెళ్ళి జాతీయవాదుల్ని శాంతింపజేయడానికి ప్రయత్నించాడు. లజపతిరాయ్ పోటీ చేయనన్నాడు. కలకత్తా కాంగ్రేస్‌లో ఆమోదించిన తీర్మానాలను మితవాదులు మార్చడానికి ప్రయత్నించారు ముసాయిదా తీర్మానాల చిత్తుప్రతులుకూడా ప్రతినిధులకు అందలేదు. రెండువర్గాల మధ్య సామరస్యానికి మధ్యవర్తులు నడిపిన రాయబారాలు ఫలించలేదు. 1907 డిసెంబరు 26న సూరత్ కాంగ్రేస్ ప్రారంభమైంది. దివాన్ బహదూర్ అంబాలాల్ శంకర్‌లాల్, రాసబిహారీఘోష్ పేరును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిపాదించాడు. సురేంద్రనాథ్ బెనర్జీ బలపరచడానికి లేవగానే గొడవ ప్రారంభమైంది. సమావేశాన్ని మరుసటిరోజుకు వాయిదా వేశారు. మరుసటిరోజు మధ్యాహ్నం సమావేశంలో సురేంద్రనాథబెనర్జీ రాసబిహారీఘోష్ పేరును బలపర్చాడు. ఘోష్ అధ్యక్షపీఠంవైపు నడుస్తుండగనే తిలక్ వేదికపై కెక్కి ప్రసంగం ప్రారంభించాడు. మితవాదులు అడ్డుకున్నారు. రభస మొదలైంది. సభ అల్లకల్లోలమైంది. సభ నిరవధికంగా వాయిదా వేశారు. రెండు పక్షాలకు రాజీ కుదిర్చి మరుసటి రోజు సమావేశం జరపాలని కొందరు ప్రయత్నించారు కానీ ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఈ జాతీయమహాసభ భగ్నం కావడానికి తిలకే కారణమని ప్రచారం జరిగింది. అమృతబజార్ పత్రికాధిపతి బాబు మోతిలాల్ ఘోష్ రెండుపక్షాలకి రాజీకుదిర్చే ప్రయత్నంలో బాల గంగాధర తిలక్‌ను సమావేశం భగ్నం కావడానికి తానే కారణమని ఒప్పుకోమని కోరాడు. అది ఎంతో అవమానకరమైనప్పటికీ కాంగ్రేస్ సంస్థ విచ్ఛిన్నం కాగూడదనే ఉన్నత లక్ష్యం కోసం తన ఆత్మగౌరవాన్నికూడ వదులుకొని తిలక్ బాధ్యతను స్వీకరించాడు. అయినా మితవాదుల మొండివైఖరి వల్ల రాజీకుదరలేదు

సూరత్‌లో కాంగ్రేస్ చీలిపోయిన తర్వాత 1908లో తిలక్ మళ్ళీ దేశోపకార కార్యాల్లో నిమగ్నుడయ్యాడు. మద్యపాన నిషేధాన్ని ప్రచారం చేయడానికి మద్యపాన నిషేధక సంఘాన్నొకదాన్ని తిలక్ ఏర్పరచాడు.

కర్జన్ రాజ్యపాలనా తంత్రంవల్ల దేశంలో కల్లోలం బయల్దేరింది. అనేకచోట్ల తెల్ల అధికారుల్ని హత్యజేశారు. తిలక్ కేసరి పత్రికలో ప్రభుత్వ రాజ్యపాలనా తంత్రాన్ని నిష్కర్షగా, నిర్భయంగా విమర్శించాడు. ఆ సమయంలో కాల్ పత్రికా సంపాదకుడూ, తిలక్ మిత్రుడూ అయిన పరాంజపే మీద రాజద్రోహ నేరం కింద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బొంబాయి హైకోర్టులో విచారణ జరుగుతూ ఉంది. ఆయనకు సహాయం చేయడానికి తిలక్ బొంబాయి వెళ్ళాడు. జూన్ 23న తిలక్ అరెస్టుకు ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. జూన్ 24న తిలక్ అరెస్టయ్యాడు.

మేజిస్ట్రేటు బెయిలివ్వలేదు. జూన్ 29న హైకోర్టుకు కమిట్ చేశారు. హైకోర్టు కూడా జామీను ఇవ్వలేదు. తన కేసును గురించి ఏ విధమైన ప్రయత్నం చేసుకోడానికి ఆయన కవకాశం లేకపోయింది. ఏడుగురు యూరోపియన్లు, ఇద్దరు పార్శీలతో ప్రత్యేక జ్యూరీ ఏర్పడింది. తిలక్ కేసరి పత్రికలో ప్రచురించిన కొన్ని వ్యాసాలు రాజద్రోహ పూరితంగా ఉన్నాయన్నది అభియోగం. 1908 జులై 13న విచారణ ప్రారంభమైంది. తిలక్ పత్రికల స్వాతంత్ర్యాన్ని నిలబెట్టడానికి 21 గంటలు స్వయంగా వాదించాడు. జ్యూరీ తిలక్ దోషి అనినిర్ణయించింది. ఆరు సంవత్సరాల కారాగారశిక్ష విధించారు. రాత్రికిరాత్రి బొంబాయి దాటించి బర్మాలోని మాండలే జైలుకు ప్రవాసం పంపారు. దీనికి నిరసనగా బొంబాయిలో బంద్ జరిగింది.

మాండలే జైల్లో ఉన్నకాలంలో తిలక్ గీతారహస్యమన్న గ్రంధాన్ని మరాఠీలో రచించాడు. ఇది భగవద్గీతకు వ్యాఖ్యానం ఈ గ్రంథం హిందీ, గుజరాతీ, తెలుగు మొదలైన భాషల్లోకి అనువాదం జరిగింది. ఈ గ్రంథంలో కర్మ యోగానికి తిలక్ విస్తారమైన వ్యాఖ్య రాశాడు. నిష్కామకర్మ ఆయనకు నచ్చిన సిద్ధాంతం.

1914 జూన్‌లో తిలక్ విడుదలయ్యాడు. ఆయనకు ఆహ్వాన పూర్వకంగా పూనాలో గొప్ప సభ జరిగింది. ఇదే సంవత్సరంలో మొదటి ప్రపంచయుద్ధం మొదలైంది. ధర్మరక్షణ కోసం బ్రిటన్ ఈ యుద్ధంలోకి దిగింది కాబట్టి భారతీయులంతా శక్తివంచన లేకుండా సాయపడాలని తిలక్ ప్రబోధించాడు. ఇంగ్లీషు వాళ్ళతో సమానంగా భారతీయులకూడా సైన్యంలో పదవు లిచ్చేటట్లయితే రెండు నెలల్లో 50 వేల మందిని సైన్యంలో చేరుస్తానన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిలక్ జైల్లో ఉన్నకాలంలో ఆయన పూర్వం ప్రారంభించిన కార్యక్రమాలు వెనక బడ్డాయి. మళ్ళీ వాటిని పునరుద్ధరించడానికి ఆయన కంకణం కట్టుకున్నాడు. వీటిలో శివాజీ, గణపతి ఉత్సవాలు ప్రధానమైనవి.

జాతీయవాదులు లేని కాంగ్రెస్ చైతన్యాన్ని కోల్పోయింది. మితవాదుల్లో చాలామంది సంస్థ నిరుపయోగంగా ఉందని భావించారు. జాతీయవాదుల్ని తిరిగి కాంగ్రెస్‌లో చేర్చుకో వలసిన అవసరాన్ని గుర్తించారు. 1914 డిశంబరులో కాంగ్రెస్ మహాసభ మద్రాసులో జరిగింది. మితవాద నాయకులలో గోఖలే మొదలైన పెద్దలు రాజీకి సమ్మతించలేదు. రాయబారాలు సాగుతున్నాయి. రాజీ కుదురుతుందన్న ఆశ కలుగుతున్నంతలో 1915 ఫిబ్రవరి 15వ గోపాలకృష్ణ గోఖలే చనిపోయాడు. గోఖలే మరణానికి ఎక్కువగా దుఃఖించింది తిలక్ దీర్ఘకాల సహచరుని మరణం ఆయన్ను కదిలించివేసింది.

1915 డెసెంబరులో బొంబాయి రాష్ట్రి కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలోనే హోంరూలు ఉద్యమం ప్రారంభమైంది. ఈ ఉద్యమాన్ని ప్రారంభించిన అనిబిసెంట్‌కు తిలక్ తన మద్దతు ప్రకటించి ప్రచారం చేశాడు. మొదటిసారి 1916 ఏప్రిల్ 28న బెల్గాంలో హోంరూలును సమర్థిస్తూ తిలక్ ఉపన్యసించాడు. మే 1న హోంరూలు లీగు ప్రారంభించడం జరిగింది. మే 22న అనిబిసెంటు పూనా వచ్చి బహిరంగ సభలో ఉపన్యసించింది. ఈ సభావేదిక మీద తిలక్, అనిబిసెంట్లు స్వపరిపాలన ఒక్కటే బ్రిటిష్ వాళ్ళను కోరాల్సిన కోరిక అని ప్రకటించారు. ఈ సంవత్సరంలోనే కాంగ్రెస్‌లో జాతీయవాదులకు, మిత వాదులకు రాజీ కుదిరింది.

హోంరూలు ఉద్యమాన్ని అణచివేయాలనే దీక్షతో ప్రభుత్వం తిలక్ మీద రాజద్రోహనేరం మోపింది. బెల్గాం, అహమ్మదాబాదుల్లో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిలక్ చేసిన హోంరూలు ఉపన్యాసాలు రాజద్రోహ పూరితాలుగా ఉన్నాయట. అందువల్ల తానిక ఇటువంటి ఉపన్యాసాలనీయనని రాసిఇచ్చి, హామీగా నలభై వేల రూపాయాలు కట్టవలసిందని మేజిస్ట్రేటు ఉత్తరువు చేశాడు. తిలక్ హైకోర్టుకు అప్పీలు చేసుకున్నాడు. నవంబరు 10, 1916న హైకోర్టు కేసు కొట్టివేసింది.

మిత్రులంతా తిలక్‌కు షష్టిపూర్తి సన్మానం చేయ తలపెట్టారు. వారం రోజులలో లక్షరూపాయలు చందాల రూపంలో వసూలయ్యాయి. షష్టిపూర్తి సభనాడు సాయంకాలానికి పూనాలో తిలక్ ఇంటి ముందున్న మైదానమంతా జనసమూహంతోనిండిపోయింది. స్థలంచాలక జనం ఇళ్ళ కప్పులమీదా, దూరంగా ఉన్న తాటిచెట్లమీదా కూడా ఎక్కిచూచారు. ఒక పెద్ద ఎత్తైన వేదికమీద తిలక్‌ను పుష్పమాలాలంకృతుని చేసి కూర్చోబెట్టారు. ఆయనకు లోకమాన్యుడనే బిరుదు ఇచ్చారు. సమావేశంచివర మాట్లాడుతూ తనకు ఇచ్చిన లక్షరూపాయాలను హోంరూల్‌లీగుకు దానంచేస్తున్నానని తిలక్ ప్రకటించాడు.

కేసరి, మహరాతా పత్రికలు హోంరూలు ఉద్యమాన్ని బలపరుస్తూ ప్రచారంచేశాయి. అనిబిసెంటుమీదా, ఆమె అనుచరులమీదా ప్రభుత్వం ఆంక్షలు విధించింది. అయినా ఆందోళన మరింత తీవ్రతరమయింది. తిలక్, అనిబిసెంట్లు పంజాబురాష్ట్రానికి వెళ్ళేటప్పుడు వాళ్ళ రాష్ట్రంలో ప్రవేశించకూడదని ప్రభుత్వం నిషేధాజ్ఞలు ప్రకటించింది. ఇది చాలా అవమానకరమైనచర్య అని తిలక్ ప్రకటించాడు. ఈ ఉద్యమాన్ని అణచి వేయడంకోసం బ్రిటిషువాళ్ళు ప్రత్యేకంగా ఒక చిత్తు చట్టాన్ని చేసి పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ప్రభుత్వం అవలంబించిన ఈ నిర్బంధ విధానం తిలక్ అనిబిసెంట్ల హోంరూలు ఉద్యమాన్ని అణచలేకపోయింది.

1916లో ఐక్య కాంగ్రెసు మహాసభ లక్నోలో జరిగింది. లక్నో ప్రజలు తిలక్‌కు బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారు. ఈ మహాసభకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
అంబికాచరణ్ మజుందార్ అధ్యక్షుడు. ఈ సభలో జాతీయవాదులు, మిత వాదులు ఆఫ్రికా సత్యాగ్రహ విజేతలు గాంధీ, పాకలన్‌లు, మజ్హారుల్ హక్, జిన్నా మొ॥ ముస్లిం నాయకులు ఒకే వేదికపైకి వచ్చారు. జాతీయ, మితవాదులు ఏకమవడమేకాదు కాంగ్రెసు ముస్లిములీగులేక మయ్యాయి. ఇది చారిత్రాత్మక సంఘటన. కాంగ్రెసు-లీగు ప్రణాళికను ఈ సమావేశంలో ఆమోదించారు. భారతదేశానికి స్వరాజ్యము ఇవ్వడమే తమ ఆశయమని బ్రిటీషు ప్రభుత్వం ప్రకటించాలని తీర్మానించారు. తిలక్ కాంగ్రెసుకు తిరుగు లేని నాయకుడయ్యాడు. ప్రభుత్వ నిర్బంధం ఎక్కువయింది.

1917 కలకత్తా కాంగ్రెసుకు అనిబిసెంటు అధ్యక్షురాలూ హోంరూల్ లీగ్‌శాఖను బ్రిటన్‌లో కూడా స్థాపించారు. ప్రచారానికి జోసెఫ్ బాప్టిస్టా, అనిబిసెంట్, రామస్వామి అయ్యర్ లు లండన్ కెళ్ళారు. ఆగష్టు 20 న బ్రిటీషుసామ్రాజ్యంలో భాగంగా ఇండియాకు బాధ్యతాయుత్ ప్రభుత్వాన్ని ఇవ్వడమే మాలక్ష్యం అని ఇండియా కార్యదర్శి మాంటేగూ ప్రకటించాడు. మాంటేగూ, ఛెమ్సుఫర్డులు భారతదేశమంతా పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణచేశారు. తిలక్ రాయబారవర్గం లండన్ పోవలసి ఉంది. కాని హఠాత్తుగా పాస్ పోర్టులు రద్దయ్యాయి. అమెరకా ఒత్తిడి వల్ల ఐర్లండుకు హోంరూలు వచ్చింది. ఇండియా విషయంలో అటువంటి ఒత్తిడి లేకపోయింది.

మాంటేగూ-ఛెమ్సుఫర్డ్ నివేదిక బండారం బయటపడింది. సయ్యద్ హుస్సేన్ ఇమామ్ అధ్యక్షతన స్పెషల్ కాంగ్రేస్ సమావేశ మయింది. మాంటేగూ నివేదికకు సరైన సమాధానం ఇచ్చారు.

* * *

లండన్ 'టైమ్స్' పత్రిక విదేశాంగ విభాగానికి సర్ వాలంటైన్ షిరోల్ అధ్యక్షులు. ఆయన పత్రిక తరఫున ప్రపంచం అంతా తిరిగి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాఖ్యలు రాస్తాడు. అట్లాగే ఇండియా పరిస్థితిని చూడడానికి భారత దేశం వచ్చాడు. అప్పుడు తిలక్ ప్రవాసంలో ఉన్నాడు; అరవింద ఘోష్ అలీపూర్ కేసులో ఉన్నాడు. దేశమంతటా విప్లవ కారులు విజృంభించి ఉన్నారు. భారతదేశ పరిస్థితిపై పత్రికకు షిరోల్ రాసిన వ్యాఖ్యలన్నింటినీ కలిపి 'ఇండియాలో అలజడి' (unrest in India) అన్న పేరుతో పుస్తకంగా మాక్మిలన్ అండ్ కంపెనీ ప్రచురించింది. ఈ వ్యాసాల్లో షిరోల్ కావలసినంత బురద చిమ్మాడు. ముఖ్యంగా తిలక్ మీద ఆయన రాసిన రాతలు ఘోరమైనవి. ఆయన గ్రంథ సారాంశం ఏమిటంటే భారతదేశంలో అలజడికి కారణం తిలక్.

ప్రవాసం నుంచి రాగానే తిలక్ ఈ విషప్రచారాన్నంతా గమనించాడు. దీన్ని ఆపాల్సిన అవసరం ఉందని ఆయన నిర్ణయించుకున్నాడు. భారతదేశంలో కోర్టుల మీద ఆయనకు నమ్మకంలేదు. లండన్‌లో షిరోల్ మీద పరువునష్టం దావా వేశాడు. బహుశా అప్పటికి బ్రిటిషు న్యాయ వ్యవస్థ మీద తిలక్‌కు కొంత నమ్మకం ఉండి ఉంటుంది. ఈ అభియోగంలో తిలక్ తనకు పరిహారం అవసరంలేదని, చేసిన ప్రచారణ తప్పని సవరించుకుంటే చాలని కోరాడు.

ఈ కేసు షిరోల్ మీద కేసు అనడం కంటే భారత ప్రభుత్వం మీద కేసు అనడం ఉచితంగా ఉంటుంది. ఎందుకంటే షిరోల్ ఈ కేసులో విజయం సాధించడానికి సాక్ష్యాధారాలన్నీ ఈ ప్రభుత్వమే సమకూర్చింది. షిరోల్‌ను ఆకాశానికెత్తేశారు. మోర్లే ఈ గ్రంథాన్ని అంకితం తీసుకున్నాడు. షిరోల్‌కు సర్ బిరుదం ఇచ్చారు.

ఈ కేసులో పాల్గొనడానికి తిలక్‌కు పాస్‌పోర్టు ఇవ్వవలసి వచ్చింది. అయితే కేసు లావాదేవీల్లో తప్ప మరే విషయంలోనూ జోక్యం కలుగ జేసుకోకూడదని నిర్బంధం విధించారు. 1918 అక్టోబరు 30 నాటికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిలక్ ఇంగ్లండు చేరుకున్నాడు. చేరిన కొద్దిరోజులకే ఇండియా మంత్రి గారిని కలుసుకొని తనమీద ఇండియా ప్రభుత్వం విధించిన వాగ్బంధ నిర్బంధాన్ని తొలగించుకున్నాడు.

ఇంగ్లండులో తిలక్ దేశస్వాతంత్ర్యం గురించే ఆలోచించాడు. బ్రిటిష్ పార్లమెంటులో లేబర్ పార్టీని తన పక్షం తిప్పుకున్నాడు. పార్ల మెంటులో ఈ పక్షం భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలని గట్టిగా వాదించింది.

కాంగ్రేసు తరపున ఇంగ్లాండులో పనిచేయడానికి 'బ్రిటిష్ కమిటీ' అనే ఒకసంఘమూ, 'ఇండియా' అని ఒక పత్రికా ఉన్నాయి. తిలక్ వాళ్ళను కలుసుకున్నాడు. ఈ కమిటీ చాలా నిర్లక్ష్య వైఖరిని అవలంబించింది. ఈ కమిటీ కార్యక్రమాలకోసం కాంగ్రేసు ఇండియా నుంచి ప్రతిసంవత్సరమూ కొంత డబ్బు పంపిస్తుంది. తిలక్ ఆ డబ్బును ఆపించి వేశాడు. కాంగ్రేసు తిలక్‌ను తమ ప్రతినిధిగా నియమించారు. ఆయనకు సహాయం చేయడానికి మరి కొంతమంది రాయబారుల్నికుడా పంపించింది. ఈ కమిటీ ని తొలగించి కొత్త కమిటీని వేశారు. ఇండియా అనుకూల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

1918 నవంబరు 11న మొదట ప్రపంచయుద్ధం తాత్కాలిక విరామాన్ని సాధించింది. అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్, బ్రిటిషు ప్రధాని లాయిడ్ జార్జి స్వయం నిర్ణయాధికార సూత్రాన్ని ప్రకటించారు. ఈ సూత్రాన్ని భారతదేశానికి కూడా వర్తింజేయాలనీ, వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వాన్నివ్వాలనీ డిసెంబరు 1918 కాంగ్రేసు మహాసభ మదన్‌మోహన్‌మాలవ్యా అధ్యక్షతన తీర్మానించింది. లండన్ శాంతి సమావేశానికి కాంగ్రేసు రాయబార వర్గం విఠల్‌భాయిపటేల్ నాయకత్వంలో వచ్చింది. పారిస్ శాంతి మహాసభకు తిలక్ స్వయంగా పోవాలనుకున్నాడు. అనుమతి లభించలేదు. భారత దేశంలో బ్రిటిషు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాలకుల నిరంకుశ చర్యలనూ, భారతీయుల స్వాతంత్ర్యోద్యమాన్ని వివరిస్తూ ఆ సభకు తిలక్ ఒక లేఖరాశాడు,

1919 ఫిబ్రవరి 21 సాయంకాలం షిరోల్‌పై కేసు కొట్టివేశారు. మార్చి 13న తన మేనేజరుకు రాసిన ఉత్తరంలో తిలక్ ఇలా రాశాడు. 'కేసులో మనం ఓడి పొయ్యాము, బ్రిటీషు వారి న్యాయాన్ని పరీక్షించడానికి చాలా ధనం ఖర్చుపెట్టాల్సి వచ్చింది.' ఈ కేసులో తిలక్‌కు 3 లక్షల రూపాయాలు ఖర్చయింది. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ కేల్కారు తిలక్ రాసిన ఉత్తరంలో 'మీ వద్దనుండి ఏ కబురూ రాలేదు. అయినా ఈ కేసుకు సంబంధించి ఖర్చయిన మొత్తం మూడు లక్షల రూపాయిల్నీ విరాళాలుగా వసూలు చేయడానికి నిశ్చయించుకున్నాము' అని తెల్పాడు.

తిలక్ కేసు ఓడిపోయాడేకాని ఇంగ్లండులో ఆయన నివాసం మాత్రం వృధా కాలేదు. హోంరూలు ఉద్యమానికి ఇంగ్లండులో ఆయన చేసిన ప్రచారం అంతాయింతాకాదు. హిందూదేశాన్ని మరచిపోవద్దు', 'హిందూ దేశానికి స్వరాజ్యం ఇచ్చితీరాలి. లేకపోతే ప్రపంచంలో శాంతి ఉండదు'. 'గర్భశత్రువులైన వాళ్లందరికి స్వయం పరిపాలనాధికారం ఇస్తూ మీకు యుద్ధంలో ఎంతో తోడ్పడ్డ భారతీయులకు స్వరాజ్యం ఇవ్వరా' అని పోస్టర్లు వేశాడు. కరపత్రాలు పంచి పెట్టాడు. ఉపన్యాసాలిచ్చాడు. భారత స్వాతంత్రోద్యమానికి ఇంగ్లండులో సానుభూతి సహకారాలను సాధించాడు. అందుకే కేసు పూర్తయింతర్వాతకూడా 'ఇప్పట్లో ఇంగ్లండు వదలి రాను. కాంగ్రేసు హోంరూలు లీగు రాయబారం వచ్చేదాకా ఉంటాను' అని తన మేనేజరుకు ఉత్తరంలో పేర్కొన్నాడు.

ఈ విధంగా హోంరూలు ఉద్యమానికి బలాన్ని చేకూర్చి, బ్రిటీషు పార్లమెంటులో లేబరు పక్షాన్ని భారతీయులవైపు త్రిప్పి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రిటీషు ప్రజల్లో భారతదేశంపై సానుభూతిని పెంపొందించిన తిలక్ 1919 నవంబరు 6 న ఇంగ్లండు విడిచిపెట్టి బొంబాయి చేరుకున్నాడు.

* * *

తిలక్‌కు బొంబాయిలో ఘనస్వాగతం లభించింది. కారులో పురవీధుల్లో ఆయన్ను ఊరేగించారు. శాంతారాం సత్రం ఆవరణలో ఘనమైన సన్మానం జరిగింది. 1919 డిశంబర్ 1 వ తేదీన ఆయన పూనా చేరుకున్నాడు. పూనాలో ముఖ్య వీధుల మీదుగా ఊరేగించి పెద్దయెత్తున సన్మానించారు.

1919 ప్రారంభంలో రౌలట్ చట్టం వచ్చింది. దీంతో ప్రజల హక్కులన్నీ తుడుచుపెట్టుకు పోయాయి. దేశమంతటా ఈ చట్టానికి నిరసన తెలియచేయాలని నిర్ణయించారు. దేశమంతా హర్తాళ్ జరపాలని గాంధీజీ పిలుపు ఇచ్చాడు. శాంతియుతంగా నిరసన తెలియ జేస్తున్న ప్రజలమీద దేశంలో చాలాచోట్ల ప్రభుత్వం దౌర్జన్యానికి దిగింది. 1919 ఏప్రిల్ 13 వ తేదీన జలియన్ వాలా బాగ్ లో అమాయక ప్రజల అమానుష హత్యకాండ జరిగింది. పంజాబులో సైనిక శాసనాన్ని అమలు జరిపారు. ఈ పరిస్థితుల్లో తిలక్ దేశంలోలేడు. గాంధీజీ సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన లేక పోయినందుకు ఆయన చాలా విచారించాడు.

తిలక్ భారతదేశానికి తిరిగి వచ్చిన కొద్దిరోజులకే 1919 ఇండియా యాక్టు (India Act of 1919) ను లార్డ్సు సభ ఆమోదించింది. ఈ సంస్కరణల చట్టంతో పాటు రాజకీయ ఖైదీలను విడుదలచేస్తూ చక్రవర్తి ప్రకటన చేశాడు. ఈ చట్టాన్ని బేషరతుగా ఆమోదించాలని గాంధీజీ సూచించాడు. మాలవ్యా, మోతీలాల్ నెహ్రూ మొదలగు వాళ్ళు బలపరిచారు. ఈ చట్టం సంతృప్తి కరంగా లేదనీ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రిటిషు పార్లమెంటు మనకు ఏమియిచ్చినా, ఏమి యీయకపోయినా సంపూర్ణ స్వరాజ్యంకోసమే పోరాటం సాగిస్తూ ఉండాలని తిలక్ ప్రచారం చేశాడు. బ్రిటీషు ప్రభుత్వం ఎంతమంచి చట్టాలు చేసినా ఇండియా ప్రభుత్వం వాటినెట్లా అమలు పరుస్తుందో తిలక్ కు బాగా తెలుసు.

1919 డిసెంబరులో కాంగ్రేసు మహాసభ మోతీలాల్‌నెహ్రూ అధ్యక్షతన అమృతసర్‌లో సమావేశమయింది. పంజాబులో అడుగు పెట్టరాదని తిలక్ మీద అంతకుముందే నిషేధం ఉంది. ప్రత్యే కానుమతితో తిలక్ ఈ సభలకు హాజరయ్యాడు. జలియన్ వాలాబాగ్‌లో అజ్ఞాత వీరులకు స్మృతి చిహ్నం నిర్మించాలని తీర్మానించారు.

1920 మేనెలలో తిలక్‌కు 3,25,000 రూపాయలనిధిని బహూకరించారు. మే చివరి వారంలో అఖిలభారత కాంగ్రేసు సమావేశానికి కాశీ వెళ్ళాడు. కాని అక్కడ చర్చల్లో పాల్గొనలేదు.

పంజాబు దురంతాలు, ఖిలాఫత్ సమస్యలు దేశాన్ని ఆందోళనలో ముంచెత్తాయి. ఈ సమస్యలపట్ల కాంగ్రేసు, ముస్లింలీగూ తమ వైఖరిని నిర్ణయించుకొని పరిష్కార మార్గాలను ఎంచుకోవాలని వాటనే వారుకూడా అనుసరిస్తానని తిలక్ తెలియ పర్చాడు. కాశీలో సంస్కృత పండితులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. తర్వాత మిత్రుడు కపర్దీతో కలిసి జబల్పూరు వెళ్ళాడు. అక్కడ జూన్ 5వ తేదీన జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించాడు.

1920 జులై 12 నుంచీ తిలక్ బొంబాయిలోనే ఉన్నాడు. ఆయనకు మలేరియా వచ్చింది. మిత్రులు వాతావరణం మార్పుకు వేరే ప్రదేశానికి వెళ్ళమని సలహా యిచ్చారు తిలక్ అంగీకరించలేదు. జులై 23 న ఆయన జన్మదినం. అభినందనలు శరపరంపరగా వచ్చిపడ్డాయి. జులై 26 న న్యూమోనియా లక్షణాలు కన్పించాయి. సెప్టెంబరులో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలకత్తాలో జరగవలసిన కాంగ్రెసు ప్రత్యేక సమావేశాలపై ఆయన ఆలోచనలు నిలిచాయి. దాన్నిగురించే కలవరించాడు. అప్పుడప్పుడు పంజాబ్ హత్యలు, ఖిలాఫత్ సమస్య ఆయన మాటల్లో చోటు చేసుకున్నాయి. స్వరాజ్యంరానిదే దేశంబాగుపడదు అన్నది ఆయన చివరిమాట.

జులై 31 మధ్యాహ్నం గాంధీజీ ఆయన్ని చూడడానికి వచ్చారు. ఆ రాత్రి 12గం30ని లకు తిలక్ కన్నుమూశాడు. తిలక్ భౌతిక కాయాన్ని పూనాకు తీసుకెళ్ళాలని కొందరు పట్టు బట్టారు. కాని చివరకు బొంబాయి లోనే దహన సంస్కారాలు జరపడానికి నిర్ణయం జరిగింది. ఆగష్టు 1 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బ్రహ్మాండమైన ఊరేగింపు బయలుదేరింది. తిలక్ భౌతిక కాయన్ని పూల పల్లకిలో కూర్చుండ బెట్టారు. గాంధీ, షౌకతాలీ, నెహ్రూ మొ॥ నాయకులు వంతులు వేసుకుని బుజాలు పట్టారు.

సముద్రం ఒడ్డున చౌపాటీ ఇసుక తిన్నెలమీద దహన సంస్కారం జరిగింది. దేశం స్మృత్యంజలి ఘటించింది.

* * *

తిలక్ జీవితం ఎవరికైనా ఆదర్శంగా ఉండదగినది. అన్యాయాన్ని అక్రమాన్ని ఎదుర్కొని పోరాడడం ప్రజలకు తిలక్ నేర్పాడు. తిలక్ గొప్ప ప్రజాస్వామ్యవాది. ప్రజలకోసమే జీవించి మరణించిన నిస్వార్థ ప్రజాసేవకుడాయన. ఆయన జీవితంలో దాపరికం ఎరగడు. ఆయన జీవితం తెరచిన పుస్తకం. ఆయన జీవిత చరిత్ర సంఘర్షణల చరిత్ర. జీవితమంతా పోరాటమే.

కారాగారాల్లో కాలక్షేపానికి రచనను చేపట్టినవాళ్ళు చాలామంది ఉన్నారు. తిలక్ రచనలు కాలక్షేప రచనలు కావు. ఆయన పాండిత్యమూ, పరిశోధనా ఈ రచనల్లో రూపుదిద్దుకొని కన్పిస్తుంది. సత్యా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్వేషణ ఆయన రచనల లక్ష్యం. వివిధ శాస్త్రాలలో ఆయనకున్న విశేష పాండిత్యం, శాస్త్రీయమైన పరిశోధనా దృక్పథం, సత్యాన్ని వెల్లడించాలనే ఆకాంక్ష. భారతీయ సంస్కృతిపై గౌరవం, తాను నమ్మిన తాత్విక చింతన. ఇవన్నీ కలిసి ఆయన రచనలు. జీవితములో ఆయన విరామం ఎరగడు. కారాగారంలో ఉన్నప్పుడు తప్ప మిగతా అన్ని సమయాల్లోనూ నిరంతరమూ ప్రజాసమస్యల్ని గూర్చి వాటి పరిష్కారాలగూర్చి ఆలోచించడమూ, ఆ ఆలోచనలను కార్యరూపంలో పెట్టడమూలోనే ఆయన నిమగ్నుడయ్యాడు. కారాగారంలో దొరికిన తీరిక సమయంలో 'ఆర్యుల ఉత్తర ధృవనివాసము', గీతారహస్యము' లాంటి పరిశోధనా గ్రంథాలను రచించగల సామర్థ్యం ఆయన కొక్కడికే ఉంది.

భారత స్వాతంత్ర్య సమరంలో తిలక్ వహించిన పాత్ర చాలా ముఖ్యమైంది. ఈ సమరంలో ప్రజల పాత్రను గుర్తించిన మొదటి నాయకుడుగా తిలక్ చిరస్థాయిగా నిలిచిపోతాడు. ఈ విషయంలో గాంధీజీ తిలక్‌నే అనుసరించాడు.

ప్రపంచ మానవాళికి తిలక్ ఇచ్చిన సందేశం "స్వాతంత్ర్యం నా జన్మహక్కు".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రేమ్‌చంద్

వారణాసికి 4 మైళ్ళ దూరంలో ఉన్న లమహీ అనే పల్లెటూళ్ళో ఒక పేద కాయస్థ కుటుంబం ఉండేది. ఈ కుటుంబంలో అజైబ్‌లాల్ అనే ఆయన పోస్టాఫీసులో గుమాస్తాగా ఉండేవాడు. కొద్దిగా పొలం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడా ఉండేది. ఆయన భార్య ఆనందీదేవి. 1880 జూలై 31 న ఆమెకు ఒక పిల్లవాడు పుట్టాడు. ఆ పిల్లవాడికి ధనపత్‌రాయ్ అని పేరు పెట్టారు. ఈ ధనపత్‌రాయే తర్వాత ప్రేమ్‌చంద్ అనే పేరుతో రచనలు చేసి ప్రసిద్ధుడయ్యాడు.

ప్రేమ్‌చంద్ బాల్యం పల్లెటూళ్ళోనే గడిచింది. బట్టలు కుట్టే ఒక మౌల్వీగారి దగ్గర ప్రేమ్‌చంద్ కొంచెం ఉర్దూ, ఫార్సీలు నేర్చుకున్నాడు. మౌల్వీగారి పాఠశాలలో హాజరు పట్టీలాంటిదేమీ ఉండేది కాదు. వచ్చినరోజు వచ్చినట్లు, రానిరోజు లేదు. బడి ఎగ్గొట్టి ఆటాడుతూ మౌల్వీగారికి ఏవో అబద్ధాలు చెప్తుండేవాడు. ప్రేమ్‌చంద్ మౌల్వీగారికి కుట్టుపని తెస్తుండేవాడు. చిన్నప్పుడు ప్రేమ్‌చంద్‌కు బిల్లంగోడు అన్నా, గాలిపటాలు ఎగురవేయడం అన్నా చాలా యిష్టం. బెల్లం అంటే ప్రాణం.

ప్రేమ్‌చంద్‌కు 8 ఏళ్ళ వయస్సులో తల్లి మరణించింది. ఆనందీదేవి చనిపోయిన రెండేళ్ళకు తండ్రి రెండో పెళ్ళి చేసుకున్నాడు. తండ్రి ఉద్యోగరీత్యా గోరఖ్‌పూర్‌లో ఉన్నప్పుడు ప్రేమ్‌చంద్‌కు సాహిత్య పఠనం మీద అభిరుచి పెరిగింది. ఉర్దూతో కథలు, నవలలు చదువుతుండేవాడు. ఆ రోజులలోనే రేనాల్డ్స్ రాసిన 'ది మిస్టరీస్ ఆఫ్ ది కోర్ట్ ఆఫ్ లండన్' అన్న పుస్తకం చదివాడు. గోరఖ్‌పూర్‌లో ఒక పుస్తకాల వ్యాపారితో పరిచయం చేసుకున్నాడు. ఆ దుకాణంలో దొరికే వల్లివేత పుస్తకాల్ని బడిలో అమ్మిపెట్టేవాడు. అందుకు బదులుగా తాను ఇంటివద్ద చదువుకోవడానికి నవలలు అరువుగా సంపాదించేవాడు.

ప్రేమ్‌చంద్ నవలలు చదవటం ఆయన చిన్నాయనకు ఇష్టం ఉండేదికాదు. ఈ కారణంవల్ల ప్రేమ్‌చంద్‌కి చిన్నాయన అంటే ఇష్టం లేకపోయేది. క్రమంగా ప్రేమ్‌చంద్ రచనా వ్యాసంగం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రారంభమయింది. గదిలో ఒంటరిగా కూర్చొని రాస్తూ, చించి వేస్తూ ఉండేవాడు. రచనా వ్యాపారంలో ఎవరి ప్రోత్సాహమూ లభించలేదు. మొదటి కల్పన ఇక్కడే చేశాడు ప్రేమ్‌చంద్. ఈ రచన నాటక రూపాన్ని ధరించింది, పినతండ్రిమీద ఉన్న అయిష్టత ఈ రచనలో బయటపడింది. ఒక బ్రహ్మచారి తక్కువ కులంస్త్రీని ప్రేమించడం ఇందులో ఇతివృత్తం. ఈ బ్రహ్మచారి ప్రేమ్‌చంద్ చిన్నాయనే. ఈ రచన పినతండ్రి ఆగ్రహానికి గురయింది. తర్వాత రచన కనిపించక పోవడానికి ఈ ఆగ్రహమే కారణం కావచ్చు.

ప్రేమ్‌చంద్ తన 15 వ ఏట బనారస్‌లో క్వీన్స్ కాలేజీలో తొమ్మిదో తరగతి చదువుతుండేవాడు. ఈ వయస్సులోనే మొదట పెళ్ళి జరిగింది. ప్రేమ్‌చంద్ వివాహం అయిన కొన్నాళ్ళకే దీర్ఘ వ్యాధితో తండ్రి మరణించాడు. ఆ సంవత్సరమే ప్రేమ్‌చంద్ మెట్రిక్ పరీక్ష రాయాల్సి ఉంది. బనారస్‌లో ఒక పిల్లవాడికి ట్యూషన్ చెప్పేవాడు. మెట్రిక్ రెండో తరగతిలో పాసయ్యాడు. మొదటి తరగతిలో పాసైతే క్వీన్స్ కాలేజీలో ఫీజు కట్టాల్సిన అవసరం ఉండదు. సెంట్రల్ హిందూ కాలేజీలో చేరదామనుకున్నాడు. లెక్కలలో ఆయనకు వచ్చిన మార్కులు సరిపోలేదు.

బనారస్‌లోనే ఒక అడ్వకేట్ కుమారుడికి '5' రూపాయలకు ట్యూషన్ కుదుర్చుకున్నాడు. ఆ అయిదు రూపాయల్లో 3 రూపాయలు ఇంటికి పంపాలి. 2 రూపాయల్లో గడుపుకోవాలి. కొంచెం అప్పులు చేశాడు. అవసరానికి ఒక నవలను రూపాయికే పబ్లిషర్‌కు అమ్మివేశాడు. ఇంతలో చూనార్‌లో మిషనరీ స్కూల్ హెడ్‌మాస్టర్‌తో పరిచయం ఏర్పడింది. చేరాడు. ఆ స్కూల్లో నెలకి 18 రూ॥ల జీతంమీద 1899 లో ఉపాధ్యాయుడిగా చేరాడు. దీనితో ప్రేమ్‌చంద్ ఉపాధ్యాయ జీవితం ప్రారంభమైంది. ఈ పాఠశాలలో ఎక్కువకాలం ఉండలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1900 లో బహ్రైచ్‌లో జిల్లా ప్రభుత్వ పాఠశాలలో 20 రూపాయల జీతంమీద సహాయోపాధ్యాయుడుగా చేరాడు. 2, 3 నెలల్లోనే ప్రతాప్ గఢ్‌కు బదిలీ అయింది. ఇక్కడనుండి ఉపాధ్యాయ వృత్తిలో శిక్షణకు అలహాబాద్ వెళ్ళాడు. తర్వాత అలహాబాద్ మోడల్ స్కూల్లో హెడ్‌మాస్టరయ్యాడు. అక్కడనుంచి కాన్పూర్ ప్రభుత్వ పాఠశాలకు బదిలీ అయింది.

ప్రేమ్‌చంద్ మొదటి నవల కాన్పూర్‌లోనే రాశాడు. ఇది బనారస్‌నుంచి వచ్చే 'ఆవాజెఖల్క్'అనే వారపత్రికలోసీరియల్‌గా 1903 అక్టోబర్ నుంచి 1905 ఫిబ్రవరి వరకు వచ్చింది. 'అస్రారెమాబిద్' (గుడి రహస్యం) అన్న ఈ నవలలో పండాల (పూజారుల) అవినీతి, దుర్మార్గాలు కథావస్తువు.

ప్రేమ్‌చంద్ రెండోనవల 'దో సఖియోంకా వివాద్' 'ప్రేమ' అనే హిందీ నవలగా ఇది 1907 లో ప్రచురితమైంది. ఇదే సంవత్సరం 'క్రిష్ణ' అనేనవల ప్రచురించాడు. జమానా పత్రికలో ఈ నవలపై సమీక్ష వచ్చింది. ఈ పత్రిక కాన్పూర్‌నుంచి వెలువడేది మున్షీదయా నారాయణ్ నిగమ్ ఈ పత్రికకు సంపాదకుడు. ప్రేమ్ చంద్ కాన్పూర్‌లో ఉన్న కాలంలో నిగమ్‌తో ఏర్పడ్డస్నేహం ఒక ముఖ్య సంఘటన. ఈ స్నేహం జీవితాంతం నిలిచింది. జమానా పత్రిక కార్యాలయంలోని సాహిత్య వాతావరణం ప్రేమ్‌చంద్‌కు బాగా నచ్చింది.

సెలవుల్లో లమహీ వెళ్ళాడు. కానీ లమహీ వాతావరణం ఆయన సాహిత్య కృషికి దోహదం చేయలేక పోయింది. భార్యా సవతితల్లీ ఎప్పుడూ పోట్లాడుతూ తిట్టుకుంటూ ఉండేవాళ్ళు. ఒకసారి భార్య ఉరిపెట్టుకొని ఆత్మహత్యచేసుకోవడానికి ప్రయత్నించింది. ప్రేమ్ చంద్ ఈ పరిస్థితుల్లో చాలా నిరాశ నిస్పృహలకు లోనయ్యాడు. చివ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రికి భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. ప్రేమ్‌చంద్ మళ్ళా ఆమెను కలుసుకోలేదు. నిగమ్‌కు రాసిన ఉత్తరాలలో ఇక భార్య లేకుండానే ఉండిపోతాను అని రాశాడు. ఈ విధంగా ప్రేమ్‌చంద్ మొదటి వివాహం విషాదాంతమైంది.

మళ్ళీ పెళ్ళి చేసుకుంటే ఒక వితంతువును పెళ్ళి చేసుకోవాలని ప్రేమ్‌చంద్ నిర్ణయించుకున్నాడు. ఫతేపూర్‌కు సమీపంలో ఒక భూస్వామికి శివరాణిదేవి అనే కూతురుండేది. ఆమె బాలవితంతువు. తండ్రి కుమార్తెకు రెండో పెళ్ళి చేయాలనుకున్నాడు. ప్రేమ్‌చంద్ రెండో వివాహం ఈమెతో జరిగింది. సొంతవిషయాల్లో ప్రేమ్‌చంద్ చొరవగా నిర్ణయాలు తీసుకోలేక పోయేవాడు. గృహవిషయంలో శివరాణిదేవి ఎంత చెప్తే అంత.

1905 మే నుండి 1909 జూన్ వరకూ ప్రేమ్‌చంద్ పాఠశాలల సబ్‌డిప్యూటీ ఇన్స్పెక్టరుగా కాన్పూర్‌లోనే ఉన్నాడు. జమానా పత్రికలో వ్యాసాలు రాస్తుండేవాడు. కాన్పూర్‌లో ఆయన దిన కృత్యాన్ని శివరాణీదేవి ఈ విధంగా వర్ణించింది. "ఆయన ప్రొద్దున్నే నాలుగ్గంటలకే లేచి చుట్టకాల్చి, కాలకృత్యాలు తీర్చుకొని స్నానంచేసి సమయానికి ఏది ఉంటే అది ఉపాహారంగా తీసుకునేవాడు. ఆ తర్వాత నిశ్చలంగా ఏదో రాస్తూ కూర్చొనేవారు. ఆయన కలం కార్మికుడి చేతి పారలాగా వేగంగా సాగిపోయేది. సాయంకాలం సాహితీ మిత్రులతో గోష్ఠి జరిగేది. రాత్రి ఆలస్యంగా ఇంటికి వచ్చేవారు."

ప్రేంచంద్ మొదటి కథానిక "దునియాకా సబ్‌సే అన్‌మోల్ రతన్" 1907లో వచ్చింది. దేశ స్వాతంత్ర్యం కోసం చిలికించిన చివరి నెత్తురు బొట్టే ప్రపంచంలో అన్నిటికంటే విలువైంది. ఇది ఈ కథానిక ఇచ్చిన సందేశం. 1908లో ఈయన కథానికల మొదటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంపుటి 'సోజెవతన్' ప్రచురితమైంది. ఈ సంపుటంలో 5 దేశభక్తి కథలున్నాయి. ఇప్పటిదాకా ఆయన రచనలన్నీ 'బాబునవాబ్‌రాయ్-బనారసీ' పేరుతో వచ్చాయి. 1909 జూన్‌లో పాఠశాలల డిప్యూటి ఇన్స్పెక్టరుగా మహోబాకు మార్చారు. అప్పుడాయన జీతం ఏభై రూపాయలు.

'సోజెవతన్' కథల్ని రాసిన నవాబ్‌రాయ్ అన్న రచయిత ఎవడా అని ప్రభుత్వం వెదుకుతోంది. చివరికి ఈ నవాబ్‌రాయ్ ధనపత్‌రాయ్ అన్న ప్రభుత్వోద్యోగి అని ప్రభుత్వం గుర్తించింది. జిల్లా న్యాయాధికారి పుస్తకం ప్రతులన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు. అధికారుల అనుమతి లేనిదే ప్రేంచంద్ ఏమీ రాయకూడదని ఆంక్షలు విధించారు. అప్పుడు దయానారాయణ్ నిగమ్ ప్రేమచంద్ అన్న కలంపేరును సూచించాడు. ఇక్కణ్ణుంచీ ప్రేమచంద్ అన్న పేరుతోనే ఆయన రచనలన్నీ వచ్చాయి.

ఆంక్షలకు అస్వతంత్రతకు నిలయమైన ప్రభుత్వోద్యోగాన్ని విడిచిపెట్టాలని ప్రేమ్‌చంద్ చాలాసార్లు అనుకున్నాడు. ఎన్నో అవకాశాలు కూడా వచ్చాయి. 1909లో ఇండియన్ ప్రెస్ యజమాని చింతామణి ఘోష్ తాను పెట్టదలచుకున్న ఉర్దూ పత్రికకు సంపాదకుడుగా ప్రేమ్‌చంద్‌ను ఆహ్వానించాడు. ఆ పత్రికకు 'ఫిర్‌దౌస్' అని పేరు పెట్టాలన్న సూచనకూడా ప్రేమ్‌చంద్ చేశాడు. మళ్ళీ చివరికి ఆ ప్రయత్నం విరమించుకున్నాడు. ఆ పత్రిక 'అదీబ్' అన్న పేరుతో ప్యారేలాల్ షావర్ సంపాదకత్వంలో వెలువడింది. 'జమానా' పత్రిక ఆహ్వానానికీ ఇదేగతి పట్టింది. మార్వాడీ పాఠశాల సహాయోపాధ్యాయ పదవిని మొదట ఒప్పుకొని తర్వాత తిరస్కరించాడు. చాలామంది ప్రభుత్వోద్యోగుల్లాగానే ప్రేమ్‌చంద్ కూడా ప్రవర్తించాడు. నెలనెలా ఖచ్చితంగా నాలుగు రాళ్ళు చేతిలో పడే ఉద్యోగాన్ని చూస్తూ చూస్తూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వదలుకొని రక్షణలేని ప్రైవేటు ఉద్యోగంలో చేరడానికి మనస్కరించ లేదు. ప్రభుత్వోద్యోగంలో ఉన్న రక్షణ బయట లేదనీ, ఆర్థికంగా ఎటువంటి సమస్యల్ని ఎదుర్కొవలసి వస్తుందోననీ భయపడ్డాడు. ప్రభుత్వోద్యోగాన్ని విడిచిపెట్టడానికి ఆయనకు మరో 12 సంవత్సరాలు పట్టింది.

ప్రేమ్‌చంద్ బోర్లగా పడుకొని గాలిలో కాళ్ళాడిస్తూ రాసుకునే వాడు. ప్రేమ్‌చంద్ అన్న కలం పేరుతో ఆయన రాసిన మొదటికథ 'బడే ఘర్‌కీ బేటీ' మహోబాలో ఉన్న ఈ కాలంలో బుందేలీల శౌర్య సాహసాలను వర్ణించే 'రాణీ సారంధా', 'రాజా హరదౌన్' మొదలైన కథలు రాశాడు. అద్భుత రసంతో కూడిన కథలు మొదట్లో రాసేవాడు. 1912లో 'జల్వైఇసార్' అన్న నవలను నవాబ్‌రాయ్ పేరుతోనే ఇండియన్ ప్రెస్ ప్రచురించింది. తరవాత ఈ నవల హిందీలో 'వరదాన్' పేరుతో వచ్చింది.

మహోబాలో ప్రేంచంద్ అతిసార వ్యాధికి గురయ్యాడు. ఈ వ్యాధి జీవితాంతం ఆయన్ని విడిచిపెట్టలేదు. బాగా జబ్బుపడి సంవత్సరంనర కాలంలో ఆయన ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది. ఆయనను బస్తీకి మార్చారు. ఈ ప్రదేశం కూడా ఆయనఆరోగ్యనికి సరిపడలేదు. చాలా కాలం సెలవు తీసుకున్నాడు. ఈ సమయంలోనే ఆయన కథలు 'ప్రేమపచ్చీసీ' మొదటి సంపుటంగా వచ్చాయి. బస్తీలో ఉన్నప్పుడే ప్రేమ్‌చంద్ ఇంటర్మీడియట్ పాసయ్యాడు. ఉర్దూలో రాయడం ఆర్థికంగా ప్రయోజనరహితం అని తెలుసుకున్నాడు.హిందీలో రాయడం ప్రారంభించాడు. 'ప్రేమపచ్చీసీ' అన్న పేరుతో రెండో కథల సంపుటం కూడా వచ్చింది.

1916 ఆగష్టు 16న గోరఖ్‌పూర్‌లో నార్మల్ హైస్కూలులో సహాయోపాధ్యాయుడుగా చేరాడు. గోరఖ్‌పూర్ ప్రేమ్‌చంద్ ఆరోగ్యానికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తగిన స్థలం అంతకుముందు ఉర్దూలో రాసిన కథల్ని కొన్నింటిని హిందీలోకి అనువాదించాడు. టాల్‌స్టాయ్ కథల్ని అనువదించాడు. ఆయన మొదటి హిందీ కథల సంపుటం 'సప్తసరోజ్' అన్న పేరుతో 1917లో వెలువడింది. 'నవనిధి' అనే పేరుతో మరో హిందీ కథల సంపుటాన్ని బొంబాయిలోని హిందీ గ్రంథ రత్నాకర్ అనే ప్రచురణ సంస్థ ప్రకటించింది. తర్వాత 'ప్రేమ్‌పూర్ణిమా' అన్న మరో సంపుటాన్ని ప్రచురించాడు. 1916-17 లో 'సేవాసదన్' రాయడానికి పూనుకున్నాడు. ఈ నవలను ముందు ఉర్దూలోనే రాశాడు కాని హిందీ అనువాదమే మొదట వెలువడింది. ఉర్దూలో కాని, హిందీలో కాని మొదటి గొప్ప సాంఘిక నవల ఇది.

భారత జాతీయోద్యమం ఆధారంగా 'ప్రేమాశ్రమ్' నవలారచన 1920 లో ముగిసింది. గోరఖ్‌పూర్‌లో ప్రేమచందుకు రఘుపతి సహాయ్ 'ఫిరాఖ్' తో స్నేహం ఏర్పడింది. ఇంతియాజ్ అలీ 'తాజ్' తో కూడా ఈ కాలంలోనే స్నేహం కలిగింది. ఇక్కడ ఉన్నప్పుడు ప్రేమచంద్ బి, ఏ ద్వితీయ శ్రేణిలో పాసయ్యాడు.

జాతీయోద్యమం ప్రేమచంద్‌ను ప్రభావితుణ్ణి చేసింది. ప్రభుత్వాధికారులతో మనస్పర్థలు బయలుదేరాయి. ప్రభుత్వోద్యోగ మంటే విసుగు పుట్టింది. మశూచికం వచ్చి కుమారుడు చనిపోయాడు. ఆరోగ్యం చెడిపోయింది. కాశీలో ఒక ప్రెస్ పెట్టుకొని స్వతంత్రంగా స్థిరపడాలనే అభిప్రాయం ఏర్పడింది. ప్రయత్నాలు కూడా చేశాడు.

1921 ఫిబ్రవరి 8న గాంధీగారు గోరఖ్‌పూర్‌లో ఉపన్యసించారు. ఫిబ్రవరి 15 న ప్రేమచంద్ ఉద్యోగం విడిచిపెట్టాడు. భార్య శివరాణీ దేవి కూడా ఆయనను సమర్థించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉద్యోగం విడిచిపెట్టిన తర్వాత ఏం చేయాలా అన్న మీమాంసలో పడ్డాడు. ప్రెస్సు, పత్రిక మొదలైన ఆలోచనలెన్నో వచ్చాయి. వాటికి కావలసినంత పెట్టుబడి ఆయన వద్ద లేదు. నూలువడికే వ్యాపారం ఒకటి మొదలు పెట్టాడు. కాని అది ఆయనకు నచ్చలేదు. గోరఖ్ పూర్ విడిచిపెట్టి బెనారస్ చేరుకున్నాడు. ఇంటి దగ్గర భార్య, సవతితల్లి ఎప్పుడూ పోట్లాడుకుంటుండేవారు. దీనితో విసిగి పోయి 1921 జూన్‌లో కాన్పూర్ లో మార్వాడీ పాఠశాల ప్రధానోపాధ్యాయ పదవిని స్వీకరించాడు. పాఠశాల వ్యవహారాల్లో పాఠశాల మేనేజరు ఎక్కువగా జోక్యం కలిగించు కోవడం ప్రేమ్‌చంద్‌కు నచ్చలేదు. 1922 ఫిబ్రవరిలో ఉద్యోగం విడిచిపెట్టి మళ్ళీ బెనారస్ చేరుకున్నాడు.

బెనారస్‌లో బెనారస్ విశ్వ విద్యాలయం పాఠశాల విభాగం బాధ్యతను స్వీకరించాడు. పత్రికలకు రాస్తూండేవాడు. జీవితంలో ఆయన ఎప్పణ్ణుంచో కోరుకుంటున్న కోరిక యిక్కడ తీరింది. 'సరస్వతీ' ప్రెస్ పెట్టాడు. ఈ ప్రెస్సు వల్ల ప్రేమ్‌చంద్ సుఖపడిందేమీ లేదు. దీనివల్ల అన్ని విధాలుగాను ఆయన నష్టపోయాడు. ఇతర విధాలుగా సంపాదించి ప్రెస్సుకు పెట్టవలసి వచ్చింది. రచనా వ్యాసంగంలో గడపాల్సిన కాలాన్ని ప్రెస్సు నిర్వహణలో గడపవలసి వచ్చింది. ఈ కాలంలోనే ఆయన 'సంగ్రామ్', 'కర్బలా' అనే రెండు నాటకాలూ, అనేక కథానికలూ రాశాడు. 'సంగ్రామ్' నాటకానికి జాతీయోద్యమం, 'కర్బలా' నాటకానికి ఆనాడు తీవ్రంగా చెలరేగుతున్న మతకలహాలూ ప్రేరణ.

1922 అక్టోబరు 1న 'రంగభూమి' నవలారచనకు మొదలు పెట్టి 1924 ఏప్రిల్ 1 న పూర్తి చేశాడు. ఈ నవలను కూడా ముందు ఉర్దూ లోనే రాశాడు. తక్కిన అనేక రచనల్లాగే దీని హిందీ అనువాదమే మొదట వచ్చింది. ఈ నవలను ప్రచురించిన 'గంగా పుస్తకమాల' అనే

6)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్నో ప్రచురణ సంస్థ 1800 రూ॥ల ప్రతిఫలం ఇచ్చింది. నెలకు వంద రూపాయల జీతం మీద ఈ సంస్థకు హితవరిగా ఉండడానికి కూడా ప్రేమ్‌చంద్ ఒప్పుకున్నాడు. 'రంగభూమి' ప్రచురణతో ప్రేమ్‌చంద్ కీర్తి దేశమంతా వ్యాపించింది. పాఠకులు ఆయనకు 'ఉపన్యాస సమ్రాట్' అనే బిరుదు ఇచ్చి సన్మానించారు. ఈ సమయంలోనే 'సవా సేర్ గెహూ', 'షత్రంజ్ కే ఖిలాడీ' మొదలైన కథలు రాశాడు.

1926 లో ఆయన సొంతప్రెస్సులో 'కాయకల్ప' నవల అచ్చయింది. అంతవరకూ ప్రేమ్‌చంద్ మొదట ఉర్దూలో రాసి తర్వాత హిందీలోకి అనువదిస్తూ వచ్చాడు. ఆయన హిందీలోనే రాసిన మొదటి నవల 'కాయకాల్ప'.

అల్వార్ మహారాజు ప్రేమ్‌చంద్‌ను తన కొలువులో చేరమని ఆహ్వానించాడు. చాలా ఆకర్షణీయమైన జీతం. ఒక కారు, బంగళా నెలకు 400 రూ॥ల జీతం. ప్రేమ్‌చంద్ ఈ ఆహ్వానాన్ని తిరస్కరించాడు. ఈ విధమైన స్వాతంత్ర్యం లేని ఉద్యోగాలు ఆయనకు నచ్చవు.

'జమానా' పత్రికలో అచ్చైన కొన్ని వ్యాసాలను 'కలంత్యాగ్ ఔర్ తల్వార్' అన్న పేరుతో సొంతప్రెస్ లో ప్రచురించాడు. 'చాంద్' పత్రిక కథానికల ప్రత్యేక సంచికకు సంపాదకత్వం వహించాడు. ఈ సంస్థ ప్రేమ్‌చంద్ కథల్ని 'ప్రేమ్‌ప్రమోద్' అన్న సంపుటంగా ప్రచురించింది. ఈ పత్రికలోనే 'నిర్మల' సీరియల్‌గా వచ్చింది. స్త్రీలలో ఈ నవలకు చాలా ప్రచారం వచ్చింది. తరువాత ఇదే పత్రికలో 'ప్రతిజ్ఞ' అనే నవలను సీరియల్‌గా ప్రచురించారు.

సరస్వతీ ప్రెస్ నష్టంతో నడుస్తూండటంతో ప్రేమ్‌చంద్‌కు ఉద్యోగం చేయక తప్పలేదు. లక్నోలో 'మాధురీ' పత్రికకు నెలకు 200 రూ॥ల జీతం మీద సంపాదకుడుగా వెళ్ళాడు. ఈ పత్రికలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1928 జనవరిలో 'మోటీ రామశాస్త్రి' అనే హాస్యకథను రాశాడు. ఈ కథ తనపై రాసిందేనని ఒక లక్నో వైద్యుడు పత్రికా సంపాదకుల మీదా, ప్రచురణ కర్తల మీదా దావా వేశాడు. ఈ కేసు త్వరలోనే వీగి పోయింది. సనాతనాచారపరాయణులైన, వెనుకబడిన వైద్యులను అవహేళన చేస్తూ చేసిన రచనయిది. ఈ సంఘటన ప్రేమ్‌చంద్ రచనల్లోని వాస్తవికతను నిరూపిస్తున్నది.

1931 లో సరస్వతీ ప్రెస్‌లోనే ఆయన మరో ప్రసిద్ధ నవల 'గబన్' అచ్చయింది. ఈ నవలలో స్త్రీలకు నగలమీద ఉండే మోజు ప్రధానాంశం. ప్రేమ్‌చంద్ కు వ్యక్తిగతంగా ఎదురైన సమస్య ఇది. ఈ సంవత్సరంలోనే మరోగొప్ప నవల 'కర్మభూమి' రచన ఆరంభించాడు. 1932 ఆగస్టులో యిది అచ్చయింది నవలా శిల్పంలో పరాకాష్ఠనందుకున్న 'గోదాన్' రచనను 1932 లోనే ఆరంభించాడు. ఇది 1936 లో అచ్చయింది.

1930 మార్చిలో ఆయన 'హంస' అనే కథానికల పత్రికను ప్రారంభించాడు. ఈ పత్రిక సంపాదకీయాలలో రాజకీయాలుండేవి. అందువల్ల ప్రభుత్వం అణచివేత చర్యలకు అది గురికావలసి వచ్చింది. ప్రెస్సు పక్షాన 1000 రూ॥ ధరావతు కట్టమన్నారు. ఈ పరిస్థితుల్లో విదేశీవస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొన్న శివరాణీ దేవికి రెండు నెలల జైలుశిక్ష విధించారు. ప్రెస్సు, పత్రికా మూసివేయాలనిపించింది. ఈ కాలంలోనే ఆయన కథానికల సంపుటం 'సమరయాత్ర' వెలువడింది. 'జాగరణ్' అనే పక్ష పత్రిక బాధ్యతను కూడా ప్రేమ్‌చంద్ తీసుకున్నాడు. దాన్ని వారపత్రికగా మార్చాడు. 'హంస', 'జాగరణ్' పత్రికలు నష్టంలో అతికష్టంగా నడిచాయి.

'సేవాసదన్' ఆధారంగా సినిమా వచ్చింది. దీనికి ప్రతిఫలంగా ప్రేమ్‌చంద్‌కు 750 రూ॥లు ముట్టాయి. అజంతా సినీటోన్ వాళ్ళు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయనను బొంబాయికి ఆహ్వానించారు. కాంట్రాక్టు పద్ధతిలో ఆరు కథలు రాయడానికి ఏడాదికి 8 వేలు ఇస్తామన్నారు. ప్రేమ్‌చంద్ ఈ కాంట్రాక్టును అంగీకరించాడు. దీనివల్ల కొంత డబ్బు మిగిలి 'హంస', 'జాగరణ్' పత్రికలను నడపడానికి వీలవుతుందన్న ఆశతో ఆయన ఆ కాంట్రాక్టును ఒప్పుకున్నాడు. తన ఆశయాలకు ప్రతి రూపాలయిన ఆ పత్రికల నిర్వహణ విషయంలో ఆయన కంత పట్టుదల ఉండేది.

బొంబాయిలో ఒంటరి తనం ఆయన్ను బాధించింది. కుటుంబాన్ని బొంబాయికి రప్పించు కున్నాడు. మజ్దూర్ అనే చిత్రానికి సంభాషణలు రాశాడు. ఈ చిత్రంలో కొద్దిసేపు ఆయన నటించాడు కూడా. ఈ చిత్రం కొన్నాళ్ళు మాత్రమే నడిచింది. ఒక దేశభక్తుడి జీవితాన్ని చిత్రించి నందుకు ఫలితంగా ప్రభుత్వం ఈ చిత్ర ప్రదర్శనను నిషేధించింది.

బొంబాయిలో ఉన్న కాలంలోనే ఆయన దక్షిణ దేశమంతా పర్యటించాడు. కాంట్రాక్టు ముగియటానికి మూడు నెలల ముందుగానే అజంతా తన కార్యక్రమాలను నిలిపి వేయడంతో బొంబాయి చిత్ర పరిశ్రమతో తెగతెంపులు చేసుకొని ప్రేమ్‌చంద్ ఇల్లు చేరుకున్నాడు. సినిమా కళను సమాజోద్ధరణకు సాధనంగా ఉపయోగించాలన్న ప్రేమ్‌చంద్ అభిప్రాయానికీ బొంబాయి సినిమా కంపెనీల లక్ష్యానికీ ఏ మాత్రం పొందిక కుదరలేదు. ఆయన ఆశయాలు నెరవేరలేదు. ఆర్థికంగా కూడా ఆయనకు పెద్ద లాభం కలగలేదు. సినిమా రంగంలో ఆయనకు అపజయమే కలిగింది.

'జాగరణ్' పత్రిక మూత పడింది. 'హంస' పత్రికను నడపడం కూడా కష్టమే కావడంతో భారతీయ సాహిత్య పరిషత్తుకు పత్రికను అప్పగించి కె. ఎమ్. మున్షీతో సహసంపాదకుడయ్యాడు.

జీవిత చరమ దశలో ప్రేమ్‌చంద్ దేశం అంతా పర్యటించాడు. 1936 ఏప్రిల్ 9, 10 తేదీలలో లక్నోలో జరిగిన అభ్యుదయ రచయితల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాసభ ప్రథమ సమావేశానికి ప్రేమ్‌చంద్ అధ్యక్షత వహించాడు. తరువాత దేశంలో అనేక ప్రాంతాలలో అనేక సమావేశాలలో ప్రేమ్‌చంద్ ఉపన్యసించాడు. హిందీ, ఉర్దూ భాషలను, రచయితలను సన్నిహితంచేసే ప్రయత్నం చేశాడు.

1936 జూన్‌లో ఆయన తీవ్రంగా జబ్బుపడ్డాడు. చాలాకాలం నుంచీ అతిసారవ్యాధితో బాధపడు తున్నాడు. దానికిప్పుడు ఆంత్ర వ్రణాలు, జలోదరం తోడయ్యాయి. ఇంత జబ్బులో ఉండీ జూన్ 19న గోర్కీ మరణ సందర్భంగా 'ఆజ్' కార్యాలయంలో జరిగిన సంతాప సభకు ఉపన్యాసం రాశాడు. సభలో ఉపన్యాసం చదవలేక పోయాడు. మరెవరో చదివారు. ఆగష్టులో ఆయన ఆరోగ్యం మరీ క్షీణించింది. 'హంస' పత్రికలో ప్రచురితమైన సేఠ్‌గోవింద్ దాస్ నాటకానికి ప్రభుత్వం అభ్యంతరం తెల్పింది. వెయ్యి రూపాయలు ధరావతు కట్టమన్నారు. భారతీయ సాహిత్య పరిషత్తు పత్రికను మూసివేయడానికి నిర్ణయించింది. ప్రేమ్‌చంద్ గాంధీగారి అనుమతితో పత్రికా భారాన్ని తీసుకున్నాడు. వెయ్యి రూపాయలు ధరావతు కట్టాడు. తాను బ్రతికితే అది నడపడానికి అన్ని ఏర్పాట్లూ చేస్తాననీ, లేకపోతే అది తనకు స్మృతి చిహ్నంగా ఉంటుందనీ ఆయన భార్యతో అన్నాడు. ఆయన చివరి రోజుల్లో 1936 సెప్టెంబరులో 'హంస' పత్రికలో 'మహాజనీ సభ్యతా' అన్న వ్యాసాన్ని రాశాడు, 'మంగళ సూత్ర' అనే నవల రాస్తూ ఉన్నాడు. 'బీస్వీశతాబ్దీ' అనే మరో పత్రిక తీయాలనే కోరిక కూడా ఆయనలో గాఢంగా ఉండింది.

చివరి రోజులలో ఆయనను చూడడానికి వచ్చిన సాహితీ మిత్రులలో జైనేంద్ర, మున్షీ, దయా నారాయణ్ నిగమ్, 'ప్రసాద్' నంద్ దులారీ వాజ్‌పేయీ, పండిత్ రామ్‌నరేశ్ త్రిపాఠీ, 'నిరాలా' మొదలైనవారు ఉన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1936 అక్టోబరు 8 ఉదయం 7గం॥ 30 నిముషాలకు ప్రేమ్‌చంద్ తన 56వ ఏట మరణించాడు.

* * *

ఆధునిక భారతీయ సాహిత్యకారుల్లో ప్రేమ్‌చంద్ అగ్రశ్రేణికి చెందిన వాడు. సమకాలీన సమాజాన్ని అన్ని దృక్కోణాల నుంచీ పరిశీలించి విశ్లేషించాడు తన రచనల్లో. ప్రేమ్‌చంద్ తన రచనల్లో సమాజం లోని అన్ని సమస్యలని వెలుగులోకి తీసుకు రావడానికీ, సాధ్యమైనంత వరకూ ఆ సమస్యల పరిష్కారానికే ప్రయత్నించాడు.

'సేవసదన్' లో వేశ్యల సమస్య; 'ప్రేమాశ్రమ్', 'గోదాన్' లలో రైతు సమస్య; 'రంగభూమి' లో గ్రామాల పారిశ్రామికీకరణ సమస్య; 'కాయకల్ప' లో సాంప్రదాయికతా సమస్య; 'నిర్మల' లో కట్నాలూ, ఈడూ జోడూ లేని వివాహాల సమస్య; 'ప్రతిజ్ఞ' లో విధవల సమస్య; 'గబన్' లో స్త్రీల నగల మోజు సమస్య, 'కర్మభూమి' లో విద్య, అస్పృశ్యతా నివారణ, గృహ సమస్య ఉన్నాయి. వ్యక్తి, సమాజ జీవితంలో కనిపించే దుఃఖం ప్రేమ్‌చంద్‌ను కదిలించి వేసింది. వాటికోసమే ప్రేమ్‌చంద్ తన రచనల్ని అంకితం చేశాడు.

ప్రేమ్‌చంద్ సుమారు 250 కథలు రాశాడు. ఆయన ప్రతి కథలో ఏదో ఒక జీవిత సత్యం ఉంటుంది. కథలో ఆయన ఎన్నుకున్న సన్నివేశాలు మనకు పరిచితాలుగానే కన్పిస్తాయి. అందువల్లే ప్రేమ్‌చంద్ కథ ఎట్లా చెప్పాడు అన్న విషయంతో సంబంధం లేకుండానే పాఠకుడు కథలో ముందు జరగబోయే విషయాన్ని తెలుసుకోవాలనే కుతూహలం చూపిస్తాడు. ఆయన తీసుకొన్న పాత్రలు నగర జీవితం నుంచి తీసుకున్నా, గ్రామ జీవితం నుంచి తీసుకొన్నా సజీవంగా ఉంటాయి.

ప్రేమ్‌చంద్ కథల్లో చాలా భాగం కుటుంబ జీవనం ఆధారంగా నడిచేవి. కుటుంబజీవనం ఓ ముఖ్యమైన సమస్య. మొత్తం కుటుంబం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుఖశాంతులతో ఉన్నపుడే వ్యక్తి సుఖశాంతులతో ఉండగలుగుతాడు. దీనికి కుటుంబం లోని ప్రతి వ్యక్తికీ ఓర్పు, ఎదుటివాడిని అర్థం చేసుకునే శక్తి ఉండాలి. త్యాగ భావం ఉండాలి. ఒక వ్యక్తి స్వార్థ పరుడై ఉంటే ఆ వ్యక్తిలో పరివర్తన తీసుకరావడానికి మరో వ్యక్తి కొంత త్యాగాన్ని,సహనాన్ని చూపాలి. సవతి తల్లి సమస్య ప్రేమ్‌చంద్ కథల్లో చాలాచోట్ల కన్పిస్తుంది. 'విమాత' అని ప్రేమ్‌చంద్ ఒక కథ రాశాడు. ఈ కథలో ఒక పెద్దమనిషి భార్య చనిపోతే రెండో పెళ్ళి చేసుకుంటాడు. మొదటి భార్యకు ఒక కొడుకుంటాడు. ఈ పిల్లవాడి పోషణ కోసమే తాను రెండో పెళ్ళి చేసుకున్నానని భార్యకు మొదటే చెప్తాడు. ఈ పిల్లవాడు అప్పుడప్పుడూ ఇంటా బయటా కూడా కన్నీటితో కన్పించడం చూచి తండ్రి సవతితల్లి సరిగా చూడటం లేదేమో అను కొంటాడు. అనుమానం తీర్చుకోవడానికి కొడుకునే అడుగుతాడు. ఆ పిల్లవాడు మా అమ్మ నన్ను చాలా ప్రేమతో చూచేది. ఆమె నన్ను విడిచి పోయింది. ఈ కొత్త అమ్మ నన్ను ఇంకా ప్రేమతో చూస్తోంది. ఆమెలాగే ఈమెగూడా నన్ను విడిచి వెళ్ళిపోతుందేమోనని నాకు భయం కలుగుతుంది అని జవాబు చెప్తాడు.

'బడీ ఘర్‌కీ బేటీ' అన్నది అత్తవారింటిని చక్కబెట్టిన కోడలి కథ. ఒక తల్లి సవతి కొడుకు సరిగ్గా చూస్తాడో లేదో అని అనుమాన పడటం, అతను ప్రేమతో చూడటమూ 'అలగ్యోఝా' అన్న కథలోని ఇతివృత్తం. "బుఢీకాకీ" అన్న కథలో ఒక ముసలమ్మను ఆస్తి అంతా లాక్కొని బంధువులు సరిగా చూడని వృత్తాంతం ఉంది. 'బేటోం వాలీ విధవా' అన్న కథలో తల్లి ప్రేమ, కొడుకుల భయంకరమైన స్వార్థమూ కన్పిస్తాయి. 'శాంతి' జీవితంలో ఏ విధమైన బాధ పడకుండా మర్యాద కోసం ప్రాణమిచ్చిన యువతి కథ.

ప్రేమ్‌చంద్ ఉన్నత జీవితాదర్శాలను నిరూపించడానికి కొన్ని కథలను రాశాడు. జీవితంలో ఆదర్శం అన్నిటి కంటే ఎక్కువని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిరూపించాడు. 'రాణీసారంధ్ర', 'రాజా హరదేవ్', 'సతీ' మొదలైన కథల్ని ఆయన ఆదర్శవాదానికి ఉదాహరణలుగా చూపించ వచ్చు. ఈ కథలు ఆదర్శం కోసం ప్రాణత్యాగం చేసిన ఉదాత్త వ్యక్తుల జీవితాలు 'సతి' లో జీవితాదర్శాన్ని నిలబెట్టు కోవడం కోసం ప్రేమను త్యాగం జేయటం కన్పిస్తుంది. 'సారంధ్ర', 'హరదేవ్', 'చింత' ఆదర్శం కోసం ప్రాణాలను బలిచేయడం ఆదర్శం విలువకు ప్రేమ్‌చంద్ ఇచ్చిన ప్రాధాన్యాన్ని తెల్పుతుంది.

కర్మ ప్రాధాన్యాన్ని ప్రతిపాదించే కథల్లో 'సుజాన్ భగత్' ముఖ్యమైంది. 'సుజాన్' అనే ఒక సంపన్న రైతు బాధ్యతలన్నీ కుమారులపై విడిచిపెట్టి భగవన్నామస్మరణతో కాలం గడుపు తుంటాడు. మొదట చాలా గౌరవించే భార్యాపుత్రులు మెల్ల మెల్లగా అతని అధికారాన్ని హస్తగతం చేసుకుంటారు. ఒక రోజు ఒక బిచ్చగాడికి అవసరమైన దానికంటె ఎక్కువ దానం చేస్తుంటే నిరోధిస్తారు. ఈ అవమానం వల్ల సంపాదించే వాడికే గౌరవమూ అధికారమూ ఉంటుందని గ్రహించి ఆ రైతు మరుసటి రోజునుంచీ తీవ్రమైన శ్రమచేయడం మొదలు పెడతాడు. సంవత్సరాంతంలో పొలంలో కుప్ప కొట్టగానే బస్తాలో ధాన్యం నింపుకొని వీపుమీద వేసుకొని బిచ్చగాడివెంట వాడి ఇంటికి చేరవేస్తాడు. కొడుకు చూస్తూ ఉండిపోతాడు. జీవితంలో నిజమైన ఆనందం కర్మవల్లనే వస్తుందనీ ధర్మంకూడా కర్మతోనే నడుస్తుందనీ నిరూపించడమే ఈ కథ లక్ష్యం.

"నమక్ కా దారోగా" లో ధర్మానికీ వైభవానికీ జరిగిన సంఘర్షణ చిత్రితమైంది. మున్షీ వంశీధర్ ఇరవై ఐదు వేల రూపాయల లంచానికి కూడా లొంగడు. ఉద్యోగం పోయినా రాజీపడడు. లంచం ఇవ్వజూపిన 'అలోపీ దోన్' అనే జమిందారు వంశీధర్ న్యాయవర్తనకు మెచ్చుకొని తన జమిందారీకి మేనేజరుగా నియోగించుకుంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏదో ఒక సంఘటన కారణంగా చెడ్డమనిషి మంచివాడుగా మారడం ప్రేమ్‌చంద్ కొన్ని కథల్లో చూపిస్తాడు. "దుర్గా కా మందిర్" అన్న కథ దీనికి మంచి ఉదాహరణ, 'మంత్ర్' అన్న కథలో ప్రతీకార భావన మీద నిష్కామ కర్మ విజయాన్ని చూపిస్తాడు.

నవాబుల పరిపాలనా కాలం నాటి కథ "శత్రంజ్‌కే ఖిలాడీ" ఈ కథ లోని చదరంగపు ఆటగాళ్ళు ప్రపంచంలో మరే విషయాన్నీ పట్టించుకోరు. ఈ ఇద్దరు జమిందారులకు ఒక నవాబును ఇంగ్లీషు వాళ్ళు ఖైదు చేసి తీసుక వెళ్తుంటే చీమ కుట్టినట్లైనా ఉండదు. ఊరు బయట పాడు బడ్డ మసీదులో కూర్చొని చదరంగం ఆడుతూ ఉంటారు. మంత్రి ఎత్తు విషయంలో తగాదా వచ్చి ఇద్దరూ పొడుచుకొని చచ్చిపోతారు. రాజ్యమూ రాజు కంటె గూడా వాళ్ళకు చదరంగంలోని మంత్రి ముఖ్యమన్న మాట ఈ కథలో నవాబు వాజిదలీషా పరిపాలనా కాలం నాటి పతన శీలమైన స్థితిని స్పష్టంగా వర్ణించాడు ప్రేమ్‌చంద్.

మరోకథ "కఫన్" వాస్తవికతా వాదానికి చెందిన కథ. మనుష్యుడి దుష్ప్రవృత్తి వల్ల ఉత్పన్నమయ్యే స్థితిని ఇందులో చిత్రించాడు ప్రేమ్‌చంద్. 'లాంఛన్', 'తథ్య' మొదలైన కథలు గూడా ఈ మార్గానికి చెందినవే.

జాతీయోద్యమాన్ని సమర్థించే కథలనెన్నో ప్రేమ్‌చంద్ రాశాడు. 'సమర యాత్ర' గ్రామాల్లో స్వాతంత్రోద్యమం వ్యాపించడం వస్తువు "మైకూ" లో మద్యనిషేధ ప్రచారం కథావస్తువు. విదేశీ వస్త్ర బహిష్కరణ, సారాయి దుకాణాల ముందు పికెటింగ్ చేయడం, స్వాతంత్రోద్యమ వ్యాప్తి వీటన్నింటినీ చక్కగా వర్ణించిన కథ "ఆహుతి" ఈ కథలో గాంధీగారి వర్ణన కూడా ఉంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జీవితం అలౌకికత మీద ప్రేమ్‌చంద్‌కు కొంత నమ్మక మున్నట్లనిపిస్తుంది. భూతప్రేతాలూ, జన్మాంతర సంఘటనలూ ఈయన నవలల్లోను కథల్లోనూ కూడ కన్పిస్తాయి. "ఆత్మారామ్", "హిసన్ హారీ కా కువా", "కామనాతరు" మొదలైన కథలు ఈ మార్గానికి చెందినవి

ప్రేమ్‌చంద్ తన రచనల్లో స్త్రీని అన్ని రూపాల్లోనూ అన్ని కోణాల్లోనూ చూశాడు చిత్రించాడు కాని ఆధునిక స్త్రీ చిత్రం మాత్రం ఆయన చిత్రించిన ఇతర స్త్రీలలాగా సమగ్రంకాదు. "మిస్ పద్మ" అన్న కథలో ఆధునిక స్త్రీని చిత్రించడానికి ప్రయత్నించాడు. కాని అది ఆధునిక స్త్రీ వాస్తవ వర్ణన అని చెప్పడానికి వీలులేదు.

వ్యంగ్యమూ హాస్యమూ ప్రేమ్‌చంద్ కథా సాహిత్యంలో ఎక్కువగానే కన్పిస్తాయి. కొన్ని కథలు మాత్రం కేవలం హాస్యరస భరితమైనవే. ఇటువంటి కథల్లో "నిమంత్రణ్" ఒకటి. ఈ కథలో ఒక పొట్ట బాపనయ్య భోజన ప్రియత్వాన్ని వెక్కిరించాడు రచయిత.

ప్రేమ్‌చంద్ ఎంత సాధారణ విషయాన్ని తీసుకొన్నా దాన్ని నిష్ప్రయోజనంగా రాయడు. 'గిల్లీడండా' అన్న కథలో ఈ ఆటను చక్కగా వర్ణించాడు. పరిస్థితులు మారడంతో మనిషి మారతాడన్న ధ్వని ఈ కథలో ఉంది. "ఈద్గా" లో పిల్లల స్వభావాన్ని చక్కగా చిత్రించాడు. "రెండు ఎద్దుల కథ" లోని హీరా మోతీ అన్న ఎద్దులు ప్రేమ్‌చంద్ సజీవ సృష్టి.

"పూస్కీరాత్" అన్న కథలో మానవుడికీ పశువుకీ మధ్య ఉన్న పరస్పర ఆత్మీయతా భావాన్ని చిత్రించాడు ప్రేమ్‌చంద్. ఈ విధంగా ప్రేమ్‌చంద్ కథల్లో మానవ జీవనం లోని వైవిధ్యం కళాత్మక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపాన్ని దిద్దుకుంది. ఆయన కథలను చదవడం మనచుట్టూ ఉన్న జీవితాన్ని మళ్ళీ గుర్తించడం లాంటిదే. ఆయన కథల్లో కొన్ని ప్రపంచ సాహిత్యంలోనే సర్వశ్రేష్ఠమైన కథల్లో చేర్చదగినవి.

ప్రపంచంలో అన్ని దేశాల్లోలాగానే మన దేశంలోనూ వేశ్యల సమస్య ఉంది. వివేకవంతుడైన ప్రతివ్యక్తీ ఈ సమస్యా నిర్మూలనం గురించి ఆలోచించ వలసి ఉంటుంది. ప్రేమ్‌చంద్ 'సేవా సదన్' (1918) అనే నవలలో ఈ సమస్యనే లేవనెత్తాడు. 'సుమన్' అధః పతనానికి దారితీసిన వివిధ కారణాలను వెలుగులోకి తీసికొని రావడం ద్వారా స్త్రీ వేశ్య ఎలా ఔతుందో ప్రేమ్‌చంద్ చూపించాడు. వేశ్యావృత్తి వ్యాప్తి, ఈ విషయంలో సమాజంలో ఉన్న భిన్న దృక్పథాలూ, దీని వల్ల ఉన్నాయంటున్న లాభాలు. ప్రత్యక్షంగా కన్పిస్తున్న నష్టాలూ ఈ సమస్యను తొలగించడానికి జరిగిన ప్రయత్నాలూ సమస్యకు సమాధానమూ వీటన్నింటిని గూర్చిన తీవ్రమైన ఆలోచన మనకు ఈ నవలలో కన్పిస్తుంది. ఈ నవలలోనే కట్నాలు, వివాహంలో అనవసరంగా చేసే అధిక వ్యయం విషయంలో కూడా ప్రేమ్‌చంద్ తన అయిష్టతను తెలిపాడు. వేశ్యా సమస్యకు ప్రేమ్‌చంద్ ఈ నవలలో చూపించిన పరిష్కార మార్గం సేవాసదన్.

'వరదాన్' (1921) ప్రేమ్‌చంద్ ప్రారంభ రచనల్లో ఒకటి. ఈ నవల ఇతివృత్త నిర్మాణం కొంత అపరిపక్వంగా ఉందని చెప్పాలి. ఈ చిన్న నవలలో ప్రేమ్‌చంద్ నలుగురికి సన్యాసం ఇప్పించాడు. మరో ముగ్గుర్ని పరలోక ప్రయాణం చేయించాడు. కథ చాలా అస్వాభావికంగా ఉన్నది.

ప్రేమ్‌చంద్ ప్రసిద్ధ రచనల్లో 'ప్రేమాశ్రమ్' ఒకటి ఆంగ్లేయుల పరిపాలనలో ఇరవయ్యో శతాబ్దం పూర్వార్థంలో భారతీయ జీవనం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాస్తవిక గాథ ప్రేమాశ్రమం. స్వేచ్ఛా చారులైన ప్రభుత్వోద్యోగులు, జమిందారులు, పోలీసులు, కోర్టులూ సామాన్య ప్రజల్ని పిండిపిప్పి చేసారు.

ఈ నవలలో వాస్తవ సంఘర్షణ జమిందారులకూ, రైతులకూ మధ్య జరిగింది. ఇది బాహ్య సంఘర్షణ అయితే ఆంతర సంఘర్షణ హింసకూ అహింసకూ, అత్యాచారానికీ ప్రేమకూ, నీచత్వానికీ ఉన్నతాశయాలకూ మధ్య జరుగుతుంది.

జమిందారు రైతుల మీద ఎన్ని రకాల అత్యాచారాలు చేయడానికి వీలుంటుందో అన్నిటినీ ఈ నవలలో చిత్రించాడు రచయిత. జమిందారు చేసే అన్యాయాన్ని అంతంచేయడానికిమూడు మార్గాలను సూచించాడు. మొదటిది ప్రతీకారం. రెండోది ప్రేమ. మూడోది విప్లవం. అవిద్య వల్ల కలిగే నష్టాలను కూడా ఈ నవల స్పృశించింది.

భారతదేశం వ్యవసాయ ప్రధానమైన దేశం. కాని అందరి కంటే రైతే దుఃఖ పడుతున్నాడు. ఈ రైతును ఉద్ధరించడానికే ప్రేమ్‌చంద్ మరికొన్ని రచనలు చేశాడు.

ప్రేమ్‌చంద్ రచన లన్నిటిలోను 'రంగభూమి' (1925) పెద్దది. ప్రపంచం ఒక విశాలమైన రంగస్థలం. ఈ రంగస్థలం మీద జీవితమనే మహా నాటకం జరుగుతున్నది. ఈ నాటకానికి భగవంతుడు సూత్ర ధారుడు. మనం ఈ నాటకంలో నటీ నటులం. ఇందులో ఒకరికి విజయం మరొకరికి పరాజయం. ఒకరికి కీర్తి మరొకరికి అపకీర్తి కలుగుతుంది. ఏ వ్యక్తి జయాపజయాలకు అతీతుడై తన పాత్రను సమర్ధవంతంగా నిర్వహించి నిష్క్రమిస్తాడో అతను నేర్పరి యైన నటుడు. ఈ 'రంగభూమి' నవలలో సూర్‌దాస్ అటువంటి నటుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రామాల్లో విస్తరిస్తున్న పారిశ్రామికీకరణం విషప్రభావాన్ని చిత్రించి, దాన్ని నిరోధించడమే ఈ నవలరచనా లక్ష్యం. సూరదాస్ ఈ నవలా నాయకుడు. కులం మాదిగ. వృత్తి బిక్షం అడుక్కోవడం. పుట్టుకతోనే గుడ్డి. నివాసం ఉండీ లేనట్లున్న గుడిసె. బీదవాడు. శారీరకంగా బక్కచిక్కినవాడు. ఇట్లా బయటకు చూడ్డానికి ఎంత సాధారణంగా కన్పిస్తాడో లోపల అంత అసాధారణుడు. సుఖమో దుఃఖమో ఎప్పుడూ నవ్వుతూ ఉండటం అతని స్వభావం. నిరహంకారి జాలిగుండెవాడు. పరోపకారి. అన్యాయాన్ని ఎంత మాత్రమూ సహించడు అది విరోధులు చేసినా సరే మిత్రులు చేసినా సరే.

పారిశ్రామికీకరణకు వ్యతిరేకంగా అతను జరిపిన పోరాటం చివరి ఘట్టం, అతని గుడిసెకు సంబంధించినది పారిశ్రామిక వేత్తకు ఏ ధరకైనా తన గుడిసెను అమ్మడానికి నిరాకరిస్తాడు. అతని ఈ పోరాటం పెట్టుబడి దారులకూ, అధికారులకు, మొత్తం బ్రిటీషు పరిపాలనకే వ్యతిరేకం.

సూర్‌దాస్ ఒక ఆదర్శ వ్యక్తి. ఆదర్శం కోసమే బ్రతికాడు. ఆదర్శం కోసమే మరణించాడు.

ఇంగ్లీషు వాళ్ళు, జమిందార్ల పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజల పోరాటం అనేక విధాలుగా ఉంది. ఒకటి విప్లవం, రెండు సంస్కరణ వాదం విధాన సభలకు ఎన్నికై మార్పులు తీసుకు రాగలమన్న ఆశాభావం, మూడు సంఘసేవ. నాలుగు ప్రజలను సంఘటిత పరచటం ఆందోళన జరపటం. ఈ రాజనీతిమీద గాంధీగారి ప్రభావం చాలా ఉంది. సూర్‌దాస్ గాంధీగారి ప్రతిరూపం. 'రంగభూమి' రచనాకాలం నాటికి మనదేశంలో సామ్యవాదం గూర్చిన చర్చ జరుగుతూండింది. ప్రేమ్‌చంద్ మీద ఉన్న ఈ ప్రభావం కూడా నవలలో కనిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనంత యౌవన ప్రాప్తికోసం స్త్రీ, వాస్తవ సుఖం కోసం పురుషుడు అన్వేషించడం 'కాయకల్ప' (1926) ఇతి వృత్తం. కాని ఈ నవలలో ఇంతకంటె ముఖ్యమైన సమస్య ఒకటి అతి సమర్ధవంతంగా చిత్రించబడింది. అది హిందూ ముసల్మానుల సంఘర్షణ. ఈ సంఘర్షణకు రంగభూమిగా ఆగ్రాను ఎన్నుకున్నాడు ప్రేమ్‌చంద్.

దేశంలో ఆంగ్లేయ పరిపాలనకు వ్యతిరేకత పెరుగుతున్న కొద్దీ మత కల్లోలాలు కూడా పెరుగుతూ వచ్చాయి. రాజకీయ నాయకులు తమ తమ మతాలకు ప్రాతినిధ్యం వహించడమూ, మసీదులూ, గుడులూ కుట్రలకు నిలయం కావడమూ, గోవును కేంద్రంగా తీసుకొని తగాదాను పెంచడమూ కొట్టుకోవడాలు, ఇళ్ళకు నిప్పు పెట్టడమూ, స్త్రీల నెత్తుకొని పోవడమూ, చంపుకోవడమూ మొదలైన నానా భీభత్సాన్ని వాస్తవికంగా కళ్ళకు కట్టినట్లు వర్ణించాడు ఈ నవలలో ప్రేమ్‌చంద్.

ప్రేమ్‌చంద్ మతకల్లోలాలను ఆపి శాంతి నెలకొల్పడానికి ఒక గాంధీ వాదిని ఎన్నుకున్నాడు, ఈ గాంధీవాది హిందూ ముసల్మాను నాయకులకు కొట్లాటలకు మూలం. మూడో శక్తి అనీ ఆ మూడో శక్తి బ్రిటీషు ప్రభుత్వం అనీ నచ్చ చెప్తాడు. హిందూ ముసల్మానుల తగాదాలకు వాళ్ళ అవిద్య, అజ్ఞానాలే కారణమని తెలియ జేస్తాడు. శాంతి నెలకొల్పుతాడు.

భారతీయజీవనంలో వరకట్నం ఒక ప్రధాన సమస్య. నిమ్న మధ్య తరగతి కుటుంబాలలో ఆడపిల్లలు పెద్దవాళ్ళవుతున్న కొద్దీ వాళ్ళ పెళ్ళిళ్ళకు కట్నాలెక్కడ నుంచి తేవడమా అన్న సమస్య తల్లి దండ్రుల్ని పీడిస్తూ ఉంటుంది. చదువుకున్న వాళ్ళ సంఖ్య పెరుగుతున్న కొద్దీ ఈ సమస్య తగ్గుతుందనుకొంటే ఆ ఆశ నిరాశగానే కన్పిస్తోంది. చదువుకున్న వాళ్ళకు మరింత ఎక్కువ కట్నాలు కావాలి. చట్టం కూడా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ సమస్యను తొలగించ లేక పోయింది. కట్నాల వసూళ్ళకు నూరు మార్గాలు. డబ్బు, బంగారం, లాంఛనాలు, భూములు, వస్తువులు అనేక రూపాలు. కట్నాలు ఇవ్వలేని తల్లిదండ్రులు తమ కుమార్తెలకు యోగ్యులైన వరులను తీసుకు రాలేరు. దీని ఫలితం ఈడు జోడు లేని వివాహాలు. ఈ వివాహాల వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలు. ఈ సమస్యల నాధారంగా చేసుకొని చేసిన రచన నిర్మల (1927). స్త్రీ జీవితాన్ని వర్ణించే ఓ కరుణామయమైన గాథ నిర్మల. భారతీయ సామాజిక జీవనానికి ప్రేమ్‌చంద్ గొప్ప వ్యాఖ్యాత అని చెప్పడానికి ఈ నవల ఒక్కటి చాలు.

గాంధీగారు మనదేశ రాజకీయ సామాజిక రంగంలో అడుగు పెట్టక ముందు సంఘ సంస్కరణోద్యమం దేశమంతటా విజృంభించి ఉంది. కందుకూరి వీరేశలింగం, రాజారామ మోహన్‌రాయ్, దయానంద సరస్వతి మొదలైన వాళ్ళు హిందూ సమాజం లోని లోపాల్ని మూఢా చారాల్ని సవరించడానికి పూనుకున్నారు. దీని ఫలితంగా బ్రహ్మ సమాజ ఆర్య సమాజా లుద్భవించాయి. ప్రేమ్‌చంద్ మీద ఆర్య సమాజ ప్రభావం కొంత ఉన్నది. ఈ ప్రభావం 'ప్రతిజ్ఞ' (1928) లో బాగా కన్పిస్తుంది. ఈ నవలలో ప్రధాన సమస్య విధవా వివాహం. వరకట్న నిర్మూలన, అస్పృశ్యతా నివారణోద్యమాలు కూడా ఇందులో చోటు చేసుకున్నాయి. విధవల సమస్యకు 'వనితా భవన' స్థాపన పరిష్కారం విధవా వివాహం ఈ నవలలో జరగలేదు. ప్రేమ్‌చంద్ స్వయంగా విధవా వివాహం చేసుకొని నవలలో అటువంటి పరిష్కార మార్గాన్ని చూపించక పోవటానికి కారణమేమిటో ?

స్త్రీలకు నగలమీద ఉండేమోజు ప్రధాన ఇతివృత్తంగా ప్రేమ్‌చంద్ గబన్ (1931) రాశాడు. మన దేశంలో వెండి బంగారు నగల మీద స్త్రీల కుండే మోజు ఇంతింతనడానికి వీల్లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నవలలో ఐదు ప్రధాన స్త్రీ పాత్ర లున్నాయి. మానకీ, జాగేశ్వరి, జల్పా, రతన్, జగ్గో ఈ అయిదుగురికి అంతో ఇంతో నగలమీద ఆశే. నగల మోజుకు మూడు కారణాలు పనిచేస్తాయి. ఒకటి సౌందర్యం, రెండు కష్ట కాలంలో పనికి వస్తాయనే ఆశ, మూడు సమాజంలో గౌరవం.

ప్రేమ్‌చంద్ ఈ నవలలో మిథ్యా వైభవాన్ని ప్రదర్శించడం. శక్తికి మించిన ఆభరణాల మీద కోరిక, వీటివల్ల కుటుంబం ఎలా పతన మౌతుందో చూపిస్తాడు. ఆయన అనేక రచనల్లో ఈ సమస్య కన్పిస్తుంది. నిజ జీవితంలో తానూ ఈ సమస్య ఎదుర్కొన్నట్లు ఆయన చెప్పుకున్నాడు.

నవలాకారుడు తన అభిప్రాయాలను నవలలో మూడు రకాలుగా వ్యక్తం చేయవచ్చు. ఒక పాత్ర ఆచరణ ద్వారా. ఒకపాత్ర సంభాషణ ద్వారా, స్వంత వ్యాఖ్యానంతో. ఈ నవలలో ప్రేమ్‌చంద్ ఈ మూడు పద్ధతుల్నీ అవలంబించాడు.

'కర్మభూమి' (1932) ఒక విప్లవాత్మక నవల జాతీయోద్యమం తీవ్రదశలో నడుస్తున్నది. విప్లవకారులు తనుసాహస కృత్యాలతో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయసాగారు. ఆ పరిస్థితిలో ప్రజల తిరుగుబాటుకు విజయం తథ్యం అని నిరూపించే నవల 'కర్మభూమి' ని రచించాడు ప్రేమ్‌చంద్. గాంధీ అహింసా ప్రభావమూ, విప్లవకారుల రాజీఎరుగని తీవ్రతా రెండూ ఈ నవలలో కన్పిస్తాయి. ప్రజాశక్తికి తిరుగు లేదన్న సిద్ధాంతాన్ని చేసింది ఈ నవల. జాతీయ విద్యా విధానమూ, ఉచిత విద్యాబోధన ఉండాలని ప్రేమ్‌చంద్ అన్నాడు.

'గోదాన్' (1936) ఆధునిక భారతీయ జీవితానికి దర్పణం. సామాన్య మధ్య తరగతి ప్రజల సమస్యలు ఈ రచనకు ఆధారం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రైతుల పరిస్థితిలో అప్పటికీ ఇప్పటికీ చెప్పుకో దగినంత మార్పేమీలేదు. జమిందారుల స్థానాన్ని పెద్ద పెద్ద భూస్వాములాక్రమించారు. అప్పుడు జమిందార్లు, మిల్లు యజమానులు, వడ్డీ వ్యాపారులు, పట్వారీలు, పోలీసులు, రైతుల దయనీయ స్థితికి కారకులు. వీటన్నింటితో చుట్టుకొని ఉన్న ఒక రైతు చరిత్ర 'గోదాన్' సామాన్య రైతుకుండే అన్ని గుణాలూ - అవగుణాలూ ఇందులో కనిపిస్తాయి. ఈ పరిస్థితులన్నింటి చేతా పీడింపబడి రైతు ఎటువంటి కరుణామయమైన మృత్యువు పొందుతాడో, అందరి కడుపులూ నింపుతూ జీవితంలో అతి చిన్న కోరికనూ తీసుకోలేని అసమర్థతకు ఎట్లా లోనౌతాడో ఈ నవల చూపిస్తుంది. సమాజంలో మనం చూసే అన్ని రకాల పాత్రలూ ఈ నవలలో కన్పిస్తాయి. ఇవాల్టి 'ఉమెన్స్‌లిబ్' ఉమెన్స్ లీగ్' రూపంలో ఈ నవలలో దర్శన మిస్తుంది.

అవిద్య, మూఢ నమ్మకాలూ, ధర్మభీతి, కర్మ సిద్ధాంతమూ, దారిద్ర్యమూ, అభిమానమూ గూడు కట్టుకున్న రైతు ఆర్థిక సామాజిక నైతిక, ధార్మిక, రాజకీయ విధానాల మాయలో చిక్కుపడి కొట్టుకోవటం కన్పిస్తుంది. దీనినుండి విముక్తి ఎట్లానో తెలియదు. వీరిలో నిస్పృహ జడత్వము వాటి వాటి హద్దుల్ని చేరుకున్నాయి. వీటిని బద్దలు కొట్టి వాళ్ళను చైతన్యవంతుల్ని చేయాలి. కార్మికుల స్థితి కూడా ఇంతే, భూస్వామ్య పారిశ్రామిక నియంతృత్వాలు రెండింటిలోని దోషాలనూ ఇందులో వివరించాడు ప్రేమ్‌చంద్. సమస్యా పరిష్కారం ఎట్లానో కార్మిక కర్షక వర్గాలను చైతన్యం చేయడమెలాగో ఆయన వివరించ లేదు. కానీ ఎవరైనా మార్గం చూపించడానికి ప్రయత్నిస్తే నేటి సమాజం యొక్క సమగ్ర విశ్లేషణను మాత్రం 'గోదాన్' ద్వారా ప్రేమ్‌చంద్ అందించాడు. రచయితగా 'గోదాన్'లో మహోన్నత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్థానాన్ని అందుకున్నాడు ప్రేమ్‌చంద్. విశ్వసాహిత్యంలో 'గోదాన్'కి ప్రధాన స్థానం ఉంది.

ప్రేమ్‌చంద్ చివరి నవల మంగళసూత్ర (1936) అసంపూర్ణం, నాలుగు పరిచ్ఛేదాలు మాత్రమే పూర్తయ్యాయి. అదీగాక ఆయన ఆరోగ్యం క్షీణావస్థలో ఉన్నప్పుడు చేస్తూండిన రచన. ఇది ఒక సాహిత్య సేవకుడి కథ.

* * *

హిందీ నవలాకారుల్లో ప్రేమ్‌చంద్ నిస్సందేహంగా సర్వశ్రేష్ఠుడు. ఆయన తర్వాత మళ్ళీ ఆయన సరసన నిలబడగల రచయిత హిందీ సాహిత్యంలో లేడు. ప్రేమ్‌చంద్‌కు పూర్వం హిందీలో చెప్పుకో దగిన గొప్ప నవలలు లేవు. హిందీ నవలా సాహిత్యమంతా అద్భుతరస ప్రధానమైన నవలలతో నిండిపోయి ఉంది. ఎక్కడన్నా ఒకటీ అరా సాంఘిక నవలలు వచ్చినా అంత ముఖ్యమైనవి కావు. పూర్వయుగం లక్షణాలనుండి జన జీవనం ఇతివృత్తంగా గలిగిన సాంఘిక రచనల వైపు హిందీ నవలా సాహిత్యాన్ని నడిపిన వాడు ప్రేమ్‌చంద్. హిందీ సాహిత్యంలో ఆయనది కొత్త మార్గం. భారతీయ సాహిత్యంలోనే ఆయన నూతన పథ ప్రవక్త. బెంగాలీలో రవీంద్రనాథ టాగురు, శరశ్చంద్ర ఛటర్జీ ల మార్గం ఉన్నది. ప్రేమ్‌చంద్ స్పష్టంగా తనది ఆ మార్గం కాదని చెప్పాడు.

ప్రేమ్‌చంద్‌కు తను ఎవరికోసం రచనలు చేస్తున్నాడో తెలుసు. ఆయన రచనల శైలి చాలా సరళంగా ఉంటుంది. కొద్దిగా చదువుకున్న వాళ్ళు కూడా ఆయన రచనల్ని చక్కగా అర్థం చేసుకో గలుగుతారు.

భారతీయ సమాజం లోని మూల మూలల్నీ ఆయన సాహిత్యం తరచి చూచింది. ప్రతి అన్యాయాన్ని ఎదుర్కొంది. ప్రేమ్‌చంద్ తన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతి రచనతోనూ ఒక అడుగు ముందుకు వేశాడు. వ్యక్తిత్వమూ రచనల విలువా రోజు రోజుకూ పెరగడమే ఆయన జీవితంలో కన్పిస్తుంది. ముందడుగే కాని వెనుకడుగు లేని రచయిత ఆయన. 'గోదాన్' ఆయన చివరి రోజులలోని రచన. ఆయనలోని రచయిత సంపూర్ణంగా వికసించిన నాటి రచన.

* * *

ప్రేమ్‌చంద్ తెల్లగా పొడుగ్గా ఉండేవాడు. గోధుమరంగు పెద్ద మీసాలుండేవి. చాలా అందమైనవాడు. ప్రేంచంద్ ఫోటోలు చూస్తుంటే ఉర్దూకవి ఇక్బాల్, రష్యన్ రచయిత మాక్సిం గోర్కి తలపుకు వస్తారు. ప్రేమచంద్ అతి సామాన్యంగా ఉండేవాడు. ప్రేమ్‌చంద్‌ను చూడడానికి వచ్చిన వాళ్ళు చాలామంది ఈయనేనా ప్రేమ్‌చంద్ అనుకునేవాళ్ళు. ఒకసారి ఒక సమావేశానికి పాట్నా వెళ్ళాడు ప్రేమ్‌చంద్. ఆహ్వాన సంఘంవాళ్ళు ఆయన్ను గుర్తుపట్టలేదు. రాత్రంతా రైల్వేస్టేషన్‌లోనే గడపాల్సి వచ్చింది. ఉదయం తిరిగి వెళ్ళి పోదామనుకుంటుండగా ఆహ్వానసంఘం వాళ్ళు వచ్చి తీసుకెళ్ళారు. ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌కు జరిగిన సంఘటన లాంటిదే ఇదీ. పల్లెటూరి వ్యక్తిలా చాలా సాధారణంగా ఉండే ప్రేమ్‌చంద్‌ను గుర్తుపట్టకపోవడంలో ఆశ్చర్యం ఏమీలేదు. చాలామంది పెద్ద మనుషులు ఆడంబరంగా ఉంటారు. కాబట్టి గొప్పవాళ్ళంతా అట్లాగే ఉంటారను కుంటాం. వాళ్ళతో మాట్లాడి నప్పుడుకాని వారి వ్యక్తిత్వాన్ని తెలుసుకోలేం. ఎన్ని గంటలైనా విసుగూ విరామం లేకుండా కబుర్లు చెప్పేవాడు ప్రేమ్‌చంద్. ఆయన మాటల ప్రవాహంలో ఎవరైనా కొట్టుకొని పోవాలిసిందే. చివరికి తానెవరో ఎదుట ఉన్నవారెవరో కూడ శ్రోత మరచిపోయి తన్మయుడై పోతాడట. ఆయనను చూసినప్పుడు కలిగిన తేలిక భావం ఆయన మాటలువిన్న మరుక్షణంలోనే తొలగి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోతుంది. ఆయనకు కోపం రావటం చాలా అరుదు. కళ్లల్లో నీళ్లు తిరిగేటట్టు నవ్వేవాడు. కపటం తెలియదు. ఏ భావాన్ని దాచుకునే మనస్తత్వం కాదాయనది.

భారతీయ సమాజాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకున్నాడు ప్రేమ్‌చంద్. అందుకనే భారతీయ సమాజ విశ్లేషణ ఆయన రచనల్లో కన్పించినట్లు మరే నవలా కారుని రచనల్లోనూ కన్పించదు. ప్రపంచంలో ఉన్న అన్ని రకాల వ్యక్తుల ప్రతిరూపాలు మనకు ఆయన రచనల్లో కన్పిస్తాయి. వాస్తవ ప్రపంచానికి ప్రతిబింబాన్ని ప్రేమ్‌చంద్ మన కందించాడు. ప్రేమ్‌చంద్ సృష్టించిన భారతీయ ప్రపంచంలో అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయం పోరాడుతుంది. రైతు భూస్వామినీ వడ్డీ వ్యాపారినీ ఎదిరించి, వితంతువు సనాతనాచారాన్ని ఎదిరించి, అస్పృశ్యుడు పురోహితుణ్ణి ఎదిరించి, బీదవాడు పెట్టుబడి దారుణ్ణి ఎదిరించి పోరాడుతారు. పోరాటం, ఆ పోరాటంలో న్యాయం విజయం పొందడం ప్రేమ్‌చంద్ చిత్రిస్తాడు.

సాహిత్యం ఎలా ఉండాలి? సాహిత్య ప్రయోజనం ఏమిటి? అన్న విషయంలో ప్రేమ్‌చంద్ కు స్పష్టమైన అభిప్రాయాలున్నాయి. బొంబాయిలో సినేరియోలు రాయడానికి వెళ్ళిన ప్రేమ్‌చంద్ ఆ వాతావరణం తన ధ్యేయాలకు అనుగుణంగా కన్పించక తిరిగి వచ్చాడు. నిర్మాతలు తాము అలవాటుపడిన అద్భుతరస ప్రధానమైన అవాస్తవిక గాథల నుండి ఏ మాత్రమూ జరగడం లేదనీ, అసభ్యతనే వినోదపు విలువ అంటున్నారనీ, మంచి సాంఘిక కథలను సినిమా తీయడానికి జంకు తున్నారనీ ఆయన అభిప్రాయ పడ్డాడు. ఈ పరిస్థితి ఇప్పటికీ తొలగలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథలను గురించి రాస్తూ కథలకు ఇతి వృత్తాలను జీవితం నుంచే ఎంచుకోవాలన్నాడు. అవి కవిత్వం లాగా హృదయ తంతువులను మీటడానికి కాక జీవిత సమస్యలను పరిష్కరించేవిగా ఉండాలన్నాడు. సజీవమైన పాత్రలను ప్రదర్శించాలన్నాడు. తన కథలు ఎక్కువగా ఏదో అనుభవం మీదనో ప్రేరణ మీదనో ఆధారపడి ఉంటాయనీ వాటిలో నాటకీయ వాతావరణాన్ని తాను కల్పించడానికి ప్రయత్నిస్తాననీ చెప్పాడు. కేవలం ఏదో ఉపాఖ్యానం చెప్పడానికి తాను కథ రాయననీ కథలో ఏదో మన స్తత్వాన్నో తాత్విక సత్యాన్నో ప్రదర్శించడమే తనకు ఇష్టమనీ అటువంటి ఆధారాన్ని కనుగొననంతవరకు కలం సాగదనీ చెప్పాడు.

ప్రేమ్‌చంద్ ప్రగతివాద రచయిత. కాలంతోపాటు ఎదిగిన రచయిత. భారతదేశంలో అభ్యుదయ సాహిత్యోద్యమాన్ని మొదట ఆహ్వానించాడు. అభ్యుదయ రచయితల మహాసభ మొదటి సమావేశానికి ప్రేమ్‌చంద్ అధ్యక్షత వహించాడు. ఈ సభలు 1936 ఏప్రిల్ 9, 10 తేదీలలో జరిగాయి. చారిత్రకమైన ఈ సమావేశంలో ప్రేమ్‌చంద్ కళా ప్రయోజనం ఆనందంకాదు, ఉపదేశం అని చెప్పాడు. సమాజ పతాకాన్ని ఎత్తిపట్టుకున్న సైనికులం మనం అన్న స్లోగన్‌ను రచయితల కందించాడు ప్రేమ్‌చంద్. 1917 రష్యా విప్లవ ప్రభావం ప్రేమ్‌చంద్ మీద చాలా ఉంది.

ప్రేమ్‌చంద్ జీవితాదర్శాలకూ, సాహిత్యాదర్శాలకూ దూరం లేదు. నిజాయితీ పరుడైన రచయిత ఆయన. తన రచనల్లో ఏం ప్రబోధించాడో దాన్నే జీవితంలో ఆచరించాడు. ప్రభుత్వోద్యోగంలో ఉంటూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రచనలు చేయటం ఎంతో సాహసం ఉన్న వ్యక్తికిగాని సాధ్యంకాదు. అవసరమైనప్పుడు ఉద్యోగాన్ని వదలిపెట్టాడు. కేవలం ఊహలలో పడి ప్రేమ్‌చంద్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తక్షణ కర్తవ్యాల్ని ఎప్పుడూ మరచిపోలేదు. దేశ స్వాతంత్ర్యం ఆయన మొదటి లక్ష్యం. ఆయన అనేక చోట్ల ఈ విషయాన్ని స్పష్టం చేశాడు. ఒక మిత్రునికి రాసినలేఖలో 'నాకు ఏ కోరికలూ లేవు. స్వాతంత్ర్య సమరంలో మనం గెలవాలన్నదే ప్రస్తుతం నాకున్న పెద్ద కోరిక......... శక్తివంతమైన రచనలు కొన్ని చేయాలనే కోరిక ఉంది. అయితే వాటి లక్ష్యం స్వాతంత్ర్య సముపార్జనమే......... ఎల్లప్పుడూ సాహిత్యానికీ దేశానికీ ఏదైనా చేయాలనే కోరిక ఉన్నది" అని చెప్పాడు.

ఆయన ఆశయాల కనుగుణంగానే జీవించినంత కాలమూ ఆయన కలం సాగింది. ఏ శ్రమ జీవుల జీవితాన్ని ప్రేమ్‌చంద్ తన రచనలలో ప్రతిబింబించే ప్రయత్నం చేశాడో, ఆ శ్రమజీవులు చైతన్యవంతులైననాడు ప్రేమ్‌చంద్ రచనాశ్రమ ఫలిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్రహ్మణ్య భారతి



విరియ గాచిన వెన్నెల రాత్రిలో
చేర దేశపు చెలులు వెంటరాగా
సుందరాంధ్ర పదమ్మును పాడుతూ
సింధునదిని పడవ నడుపుచు నాడుదాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమిళులు తమ జాతీయ కవిగా భావించే సుబ్రహ్మణ్య భారతి కేవలం తమిళ దేశానికే జాతీయకవిగాడు, ఆయన మొత్తం భారత దేశానికి సంబంధించిన వాడు. ఈ శతాబ్దం ప్రారంభంలో భారత జాతిని మేల్కొలిపిన వైతాళికులలో ఒకడు. పై పాటను చూస్తే ఆయన జాతీయతా దృష్టి స్పష్టమవుతుంది.

సుబ్రహ్మణ్య భారతి 1882 డిసెంబరు 11 వ తేదిన నేటి తమిళ నాడులోని తిరునల్వేలి జిల్లాలోని ఎట్టాయ పురంలో జన్మించాడు. తండ్రి చిన్నస్వామి అయ్యర్. తల్లి లక్ష్మి అమ్మాళ్. భారతికి చిన్నతనంలోనే అంటే ఆయన ఐదవ ఏటనే తల్లి మరణించింది. ప్రాథమిక విద్య ఎట్టాయపురం లోనే ఆంగ్లో- వెర్నాక్యులర్ పాఠశాలలో సాగింది. చిన్న వయస్సులోనే తమిళ కావ్యాలతో పరిచయం కలిగించు కున్నాడు. పదేళ్ళు నిండకముందే తమిళంలో కవిత్వం చెప్పడం ప్రారంభించాడు. హైస్కూలు చదువుకోసం తండ్రి తిరునల్వేలి పంపించాడు. కుమారుణ్ణి పెద్ద చదువులు చదివించాలనీ, ఇంజినీర్నో, ఆఫీసర్నో చేయాలనీ చిన్నస్వామి అయ్యర్ కోరిక. భారతి తెలివైనవాడూ, చురుకైనవాడూ అయినప్పటికీ చదువుమీద తగినంత ఆసక్తి చూపక పోవడం వల్ల మెట్రిక్యులేషన్ పరీక్షకు ఎన్నిక కాలేదు. జూన్, 1897 లో పదిహేనో ఏట వివాహం జరిగింది. భార్య చెల్లమ్మాళ్.

చిన్నస్వామి అయ్యర్ ఎట్టాయపురం జమీందారుగారి వద్ద ఉద్యోగం చేస్తూ ఉండే వాడు. భారతి కూడా జమీందారీ కొలువులో చేరాడు. 1898 జూన్ లో చిన్నస్వామి అయ్యర్ మరణించాడు. దీంతో కుటుంబం ఇబ్బందుల పాలయింది. భారతి బెనారస్‌లో ఉన్న మేనత్త ఇంటికి చేరుకున్నాడు. 1901 దాకా బెనారస్‌లోనే ఉన్నాడు. బెనారస్‌లో ఉన్న కాలంలోనే భారతి వ్యక్తిత్వం ఒకరూపుదిద్దు కొన్నది. సంస్కృతం హిందీ, ఇంగ్లీషు భాషల్లో పాండిత్యం సంపాదించాడు. అలహాబాదు విశ్వవిద్యాలయం ప్రవేశ పరీక్షలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక్కడ అనీబిసెంట్ ఉపన్యాసాల ప్రభావం ఆయన మీద పడింది. వేషంలో మార్పు వచ్చింది. శిక్కుల తల పాగా, మీసకట్టూ వేషంలో భాగమయ్యాయి.

1901 లో మళ్ళీ ఎట్టాయపురం చేరుకున్నాడు. 1902 నుంచి 1904 దాకా రెండేళ్ళు జమీందారు వద్ద సహచరుడుగా ఉద్యోగం చేశాడు. ఈ ఉద్యోగం ఆయనకు నచ్చలేదు. ఉద్యోగం వదిలివేసి మధురై చేరుకున్నాడు. సేతుపతి హైస్కూలులో తాత్కాలిక తమిళ పండితుడుగా నాలుగు నెలలు పనిచేశాడు.

జులై 1904 లో సుబ్రహ్మణ్యభారతి తమిళ కవిత 'ఏకాంతం' వివేకభానులో ప్రచురితమైంది. భారతి కవితలలో ప్రచురణ పొందిన మొదటి కవిత యిది. జర్నలిస్టుగా భారతి జీవితం ఈ సంవత్సరమే మొదలయింది. 'స్వదేశ మిత్రన్' అనే తమిళ దిన పత్రిక సంపాదకుడు జి. సుబ్రహ్మణ్య అయ్యర్‌తో కలిగిన పరిచయం పత్రికలో ఉప సంపాదకుడి ఉద్యోగాన్ని సంపాదించి పెట్టింది. ఇది సుబ్రహ్మణ్య భారతికి నచ్చి నఉద్యోగం. ఆర్థికంగా పెద్దగా లాభదాయకం కాక పోయినా తనకు నచ్చిన పని చేస్తున్నాననే తృప్తి కలిగింది. తిలక్, వివేకానందుడు, అరవిందుడు మొదలైన వారి ఉపన్యాసాల్ని తమిళం లోకి అనువదించే అవకాశం వచ్చింది. జాతీయ రాజకీయ రంగంతో సాన్నిహిత్యం ఏర్పడింది. సహజంగా భావుకుడైన భారతి కాంగ్రేసులో అతివాదుల పక్షాన్నే అవలంబించాడు. 1905 లో బెంగాల్ విభజన జరిగింది. భారతి ఆ ఏడు బెనారస్‌లో జరిగిన అఖిల భారత కాంగ్రేసు సమావేశానికి హాజరయ్యాడు. తిరుగు ప్రయాణంలో సోదరి నివేదితను కలకత్తాలో కలుసుకున్నాడు. భారతి జీవితంలో ఇది ఒక ప్రముఖ సంఘటన. ఆయన అభిప్రాయాల మీద, భవిష్యజ్జీవితం మీద నివేదిత ప్రభావం చాలా ఉంది. ఒక విధంగా ఆమెను గురువుగా భావించాడు. తన కవితల్ని అంకితం కూడా చేశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్రహ్మణ్యభారతి కాంగ్రేసులో అతివాద పక్షానికి చెందినవాడు. 'స్వదేశ మిత్రన్' పత్రిక మితవాద పత్రిక. అందువల్ల ఆయన అభిప్రాయాలను సంపూర్ణంగా స్వేచ్ఛగా వెలువరించే అవకాశం లేక పోయింది. మండాయం సోదరులు 1906 లో 'ఇండియా' అనే విప్లవ వాది వార పత్రికను స్థాపించారు. 'స్వదేశ మిత్రన్' ఉప సంపాదక పదవిని విడిచి పెట్టి భారతి 'ఇండియా' సంపాదకత్వ బాధ్యతను స్వీకరించాడు. భారతి ఆవేశపూరితమైన కలానికి ప్రోత్సాహం లభించింది. స్వాతంత్ర్యోద్యమాన్ని బలపరుస్తూ, ఉద్యమంలో పాల్గొనని భారతీయుల్ని తీవ్రంగా విమర్శిస్తూ ఆయన రాయడం ప్రారంభించాడు. 1907 సూరత్ కాంగ్రేసు సభలకు హాజరయ్యాడు. ఇక్కడే అతివాద, మితవాద వర్గాల చీలిక ఏర్పడింది.

అతివాద రాజకీయ నాయకుల మీదా, పత్రికల మీదా నిర్బంధం పెరిగింది. తిలక్, చిదంబరం పిళ్ళై, అరవింద ఘోష్ మొదలైన అతివాద నాయకులంతా జైళ్ళ పాలయ్యారు. సుబ్రహ్మణ్యభారతి మీద కూడా అరెస్టు వారంటు జారీ అయింది. మిత్రుల సలహా మీద భారతి అప్పుడు ఫ్రెంచి వాళ్ళ అధికారంలో ఉన్న పాండిచ్చేరికి వెళ్ళాడు. ఇది 1908 లో జరిగింది.

భారతి 1908 నుంచి 1918 వరకూ పాండిచ్చేరిలోనే ఉన్నాడు. ఆయనతో పాటు ఆయన పత్రిక 'ఇండియా' కూడా పాండిచ్చేరి చేరింది. 'విజయ' 'కర్మయోగి' 'బాలభారత' అనే కొత్త పత్రికలు కూడా ప్రారంభమయ్యాయి. కాని ఎక్కువ కాలం నడవలేదు. 1910 లో 'ఇండియా' పత్రిక మూత పడింది. అరవిందుడు పాండిచ్చేరి చేరుకున్నాడు. చాలామంది ప్రముఖులు పాండిచ్చేరిలో నివాసం ఏర్పరచుకొన్నారు. పత్రికలు మూత పడుటతో భారతి నిరుద్యోగి అయ్యాడు. దారిద్ర్యం ఆయనకు కొత్తకాదు. కాని పాండిచ్చేరిలో ఆర్థికంగా చాలా దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కోవలసి వచ్చింది. చాలా మంది పెద్దలతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహచర్యం, మిత్రులతో సంభాషణలు, సముద్రం ఈబాధల్లో ఆయనకు ఊరట కలిగించినవి. తన కవిత్వంలో అధికభాగం ఇక్కడే రాశాడు. 1908 లో 'స్వదేశ గీతంగళ్,' 1909 లో 'జన్మభూమి,' 1910 లో 'మాతమణి వాచకమ్,' 1912 లో 'పాంచాలి శపధమ్' మొదటి భాగం, 1914 లో 'బాంగారు తోక గలనక్క', 1917 లో 'కణ్ణన్ పాట్టు' రాశాడు.

1918 నవంబరులో భారతి అరెస్టయ్యాడు. కాని కొద్ది రోజుల్లోనే అనీబిసెంట్, సి.పి. రామస్వామి అయ్యర్ మొదలైన ప్రముఖుల జోక్యంవల్ల విడుదలయ్యాడు. 1918 నుంచి 1920 దాకా రెండు సంవత్స రాలు భార్య స్వగ్రామమైన కడయంలో నివాసం ఏర్పరుచు కొన్నాడు. 1919 మార్చిలో రాజాజీ ఇంట్లో గాంధీ గారిని కలుసుకునే అవకాశం కలిగింది. ఈ కలయిక భారతి రాజకీయాభిప్రాయంమీద చాలా ప్రభావాన్ని కలిగించింది. అంతకు ముందటి అతివాద ధోరణి చాలా వరకు తగ్గి పోయింది. గాంధీగారి బోధనలవైపు దృష్టి మళ్ళింది. అహింస, సహాయ నిరాకరణం లాంటి గాంధీ సూత్రాల మీద నమ్మకం ఏర్పడింది. ఆహ్వానాల మీద ఊళ్ళు తిరిగి ఉపన్యాసాలిచ్చేవాడు. 1920లో 'స్వదేశ మిత్రన్' పత్రిక ఆయన్ని మళ్ళీ ఆహ్వానించింది. పత్రిక ఉపసంపాదక బాధ్యతను స్వీకరించాడు.

1921 ఆగష్టులో ఒకరోజు సాయంకాలం తిరువళిక్కేణి దేవాలయానికి వెళ్ళిన సుబ్రహ్మణ్యభారతి అక్కడి ఏనుగుకు కొబ్బరికాయ అందించాడు. ఋతుమతిగా ఉన్న ఏనుగు తొండంతో ఆయన్ని కొట్టింది. స్పృహతప్పి పడిపోయాడు. మిత్రుడు రక్షించి ఇంటికి చేర్చాడు. ఈ దెబ్బనుంచి కోలుకో కుండానే భారతి 1921 సెప్టెంబరు 12 వ తేదీన కన్ను మూశాడు.

* * *

తమిళ సాహిత్యంలో ఇంకా భారతి యుగం కొనసాగుతూనే ఉంది. వచనంలో భారతి మార్గాన్ని స్థాయిని అందుకున్న రచయితలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలా మంది తమిళంలో వచ్చినా, కవిత్వం విషయంలో మాత్రం ఇంకా భారతిదే నాయకత్వం.

భారతి కవిత్వంలో ప్రధాన భాగం గీతాలు. ఆయన కవిత్వం అంతా చిన్నా, పెద్దా పాటల సముదాయం. ఆయన రాసిన కొన్ని మహా కావ్యాలు కూడా గీతికా తరంగాలుగానే కనిపిస్తాయి.

బంకిం చంద్ర చటర్జీ 'వందే మాతరం' గీతం ఆనాడు మొత్తం భారతదేశాన్ని ఒక కొత్త చైతన్యంలోకి తీసుకొని వెళ్ళింది. భారతి దేశభక్తి కవిత్వం మీద 'వందే మాతరం' ప్రభావం ఉంది. 'వందే మాతరం' గీతాన్ని ప్రశంసిస్తూ భారతి ఒక కవిత కూడా రాశాడు. దేశభక్తి గీతాలలోని ఒక లక్షణం ప్రాచీన భారత వైభవాన్ని కీర్తించడం, రాబోయే కాంతిని, ఉజ్జ్వలమైన భవిష్యత్తును దర్శించే ప్రయత్నం చేయడం, భారతి దేశభక్తి గీతాలలో ఒక ప్రత్యేకత ఉంది. చాలామంది ఇతర కవులలాగా ప్రాంతీయ స్వోత్కర్ష, పక్షపాత దృష్టి ఆయనలో లేవు. తమిళ దేశం మీద, భాష మీద అత్యంతాభిమానం ఉన్నప్పటికీ మొత్తం భారత జాతీయతమీద గౌరవం, ఇతర భాషల మాధుర్యం, ఇతర భాషాకవుల కవిత్వం మీద ఆదరం, వాటిని అనుభవించగల సహృదయత, పరవశించే తన్మయత ఆయనలో ఉంది. రవీంద్ర గీతాలను స్వయంగా అనువదించాడు కూడా. రవీంద్రుని కీర్తికి పులకరించాడు కూడా.

భారతి ఆశావాది. రాజకీయమైన అవమానం, కష్టాలు, బానిస తనం మధ్య జీవిస్తూ ఉన్నా ఆయన గీతాల్లో రాబోయే స్వాతంత్ర్యం ఉన్నతమైన భవిష్యత్తు విషయంలో నిరంతరమైన ఆశాభావం కని పిస్తుంది. నిత్యజీవితంలో ఆయన అనుభవించిన కష్టాలు, దారిద్ర్యం ఎవరినైనా నిరాశా నిస్పృహలలోకి ఈడ్చ గలిగినవని మనం జ్ఞాపకం పెట్టుకుంటే ఈ ఆశావాదంలోని ప్రత్యేకత స్పష్ట మవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతి ఒకవైపున ఆదర్శ దేశభక్తుల్ని చిత్రిస్తూ, రెండో వైపున బానిసత్వంలో పడి కొట్టుకులాడుతూ అందులోనే ఆనందాన్ని అనుభవిస్తున్న ఆత్మగౌరవ రహితులైన కొందరు దేశీయుల్ని అతి తీవ్రంగా విమర్శిస్తాడు.

స్వాతంత్ర్యాన్ని అభిలషించే దేశ ప్రజలు చిన్న చిన్న కోరికలతో తృప్తి పడరంటాడు.

స్వాతంత్ర్యం కోసం అర్థించే వాళ్ళు
ఏవో వరాలిస్తే ఊరుకుంటారా ?
అమృతం కోసం అఱ్రుజాచిన వాళ్ళు
సారాయి కోసం సాగిల పడతారా ?

బానిసత్వంనుంచి దేశంలోని అన్ని వర్గాలూ విముక్తం కావడమే భారతి కోరిక. సమానత్వమే ఆయన ఆకాంక్ష.

భారతికి దేవుడి మీద విశ్వాసం ఉంది. ఆయన కృష్ణుడు, లక్ష్మి, సరస్వతి, సూర్యుడు మొదలైన దేవతల్ని చాలాచోట్ల పేర్కొన్నాడు. మహాశక్తి ఆయన ఆరాధ్య దైవం. 'శక్తి'ని స్మరించేటప్పుడు ఆయనలో తన్మయత కన్పిస్తుంది. మాతృభూమిలో, సకల దేవతల్లో ఆయన శక్తినే దర్శించాడు. వేదాధ్యయనం ఆయన కవితల మీదా చాలా ప్రభావాన్ని చూపించింది.

భారతి భక్తిపాటల్లో చెప్పుకో దగింది కణ్ణన్ పాట్టు. ఇందులో ఇరవైమూడు గీతాలున్నాయి. వైష్ణవ కవులైన ఆళ్వారుల భక్తితత్వంలో కలిగిన పరిచయం. ఆయన్నీ వైపుకులాగింది. ముఖ్యంగా పెరియాళ్వార్ 'పాశురము' లు ఆయన్ని బాగా ఆకర్షించాయి. భగవంతుణ్ణి ప్రియుడుగా భావించడం భాగవతంలో ఉండనే ఉంది. పెరియాళ్వార్ శిశువుగా కూడా దర్శించాడు. భక్తులు సర్వచరాచర ప్రకృతిలోనూ భగవంతుణ్ణే దర్శించారు. ప్రపంచంలో మనకు సంబంధం ఉన్న,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిచయం ఉన్న వ్యక్తుల్లో భగవంతుణ్ణి అన్వేషించే ప్రయత్నం భారతి చేశాడు. తండ్రులు, కొడుకులు, ప్రేమికులు, స్నేహితులు, యజమానులు, సేవకులు ఇలా విభిన్నరూపాల్లో భగవంతుణ్ణి దర్శించే ప్రయత్నం భారతి చేశాడు. 'కణ్ణన్ పాట్టు' ఈ విధమైన గీతాలు.

జాతీయోద్యమ కాలంలో చాలామంది కవులు పురాణాలనుండీ, చరిత్రనుండీ ఇతివృత్తాలు తీసుకుని జాతీయోద్యమాన్ని బలపరిచే రచనలు చేశారు. ప్రజల్లో దేశభక్తినీ, పూర్వ వీరుల వీరోచిత కృత్యాలను చిత్రించడం ద్వారా ధైర్యసాహసాలలో, ఉత్సాహాన్ని కలిగించడం ఈ రచనల లక్ష్యం. సుబ్రహ్మణ్యభారతి మహాభారతం నుంచి ద్రౌపది శపథాన్ని ఇతివృత్తంగా తీసుకుని 'పాంచాలీ శపథం' అన్న కావ్యాన్ని రచించాడు. ఇందులో ద్రౌపది 'భరతమాత'కు ప్రతీక. రాజకీయంగా అవమానాలనూ, బాధలనూ అనుభవించింది. పరాయి పాలకులు, కౌరవులు, మాయాద్యూతంతో బందీలైన పాండవులు, జాతీయోద్యమంలో కారాగారాల్లో బంధితులైన దేశభక్తులు. భరతమాత ఈ అవమానాన్ని ఎదిరించి బానిస సంకెళ్ళను తెంచివేయడానికి ప్రతిన పూనింది. ద్రౌపది కేవలం భరతమాతకే కాక మూఢాచారాల మధ్య, అజ్ఞాన తిమిరంలో ఉండి ఎదురు తిరిగి చైతన్యవంతమౌతున్న ఆధునిక మహిళకు కూడా ప్రతీకయే అన్యాయాన్ని, అధర్మాన్ని సమర్థించే ధర్మశాస్త్ర సూత్రాలను దుయ్యబట్టింది.

"అయ్యా, చక్కగా, గొప్పగా సెలవిచ్చారు మీరు-
మోసకారి రావణుడు సీతనపహరించి
వెళ్ళి ఉద్యాన వనంలో ప్రతిష్ఠించి
మంత్రాలనూ న్యాయశాస్త్ర కారులనూ రావించి
తాను చేసిన ఘనకార్యం వివరించినప్పుడు
ఆ బుద్ధి మంతులేమన్నారు:
"నువ్వు చేసినది భేషైనపని!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మసూత్ర బద్ధమైనపని:" అన్నారు.
దైత్యుడు రాజ్యపాలన చేస్తే మాత్రం
శాస్త్రాలు తప్పనిసరిగా గడ్డితినాలా ?
మీకు అక్కచెల్లెళ్ళూ, భార్యలూ లేరా ?
ఇది స్త్రీ మీద అత్యాచారం కాదా ?
మీరు శాశ్వత నరకాన్నే కోరుకున్నారా ?"

స్త్రీని శక్తిగా అభివర్ణించాడు భారతి. ద్రౌపది అవమానానికి గురైనప్పుడు ఆమె హృదయంలో మహాశక్తిని చూస్తాడు భారతి.

భారతి రాసిన 'కుయిల్ పాట్టు' (కోయిల పాటలు) ఒక కథా కావ్యం. ఇందులో ఒక అందమైన కల్పన చేశాడు కవి. ఇది ఒక పగటి కల అన్నాడు. దీనికి నాయిక ఒక కోయిల. ఈ కోయిల గాన మాధుర్యానికి కవి వలచాడు. కోయిల మాత్రం ముందు ఒక కోతితో, తర్వాత ఒక ఎద్దుతో సరాగాలాడింది. కవికి కోపం వచ్చింది. కోయిల పూర్వ జన్మ వృత్తాంతం చెప్పింది. ఆమె ఒక అరణ్య రాజకుమారి. ఆమెను మదనుడూ (ఇప్పటి ఎద్దు,) కురంగుడూ (ఇప్పటి కోతి) ప్రేమించారు. ఆమె మాత్రం వంచీ రాజకుమారుణ్ణీ వలచి వలపించు కుంది. ఆకథ విషాదాంత మైంది. కవి స్పర్శతో కోయిల అందమైన అమ్మాయిగా మారి పోయింది. కౌగలించుకోబోగా కల కరిగి పోయింది. కవి వాస్తవంలో పడ్డాడు. ఇది కథ. దీని వెనుక ఏదో అంతరార్థ ముందని కవి సూచించాడు. ప్రేమయే సౌందర్యమని చెప్పడం, ప్రేమ పారమ్యాన్ని చెప్పడం లక్ష్యం కావచ్చు.

పాండిచ్చేరిలో ఉన్నప్పుడు ఎదుర్కొన్న బాధల ఫలితంగా వచ్చిన వచన కవితలు దృశ్యం, శక్తి, పవనం, సాగరం, పృథివీ దృశ్యం, స్వేచ్ఛ అని ఆరు గుచ్ఛాలుగా రూపొందాయి. బాధలనుంచి వచ్చినా ఆశాభావంతోనే ముగుస్తాయివి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతి పత్రికలలో రాసిన వ్యాసాలు ఎన్నో. ఉపన్యాసాలు, అనువాదాలు, నివేదికలు, కథలు ఎన్నో రాశాడు. వీటిలో చాలా భాగం అనేక మారు పేర్లతో రాసినవి. ఆయన రాసిన ఒకే ఒక నవల 'చంద్రికాయిన్ కథై' (చంద్రిక కథ). ఇది అసంపూర్ణం. ఈ నవలలో కందుకూరి వీరేశలింగం పంతులుగారు ఒక పాత్ర కావడం విశేషం. స్త్రీ పునర్వివాహం, విద్య, బాల్యవివాహాల విమర్శ ఈ నవల ఉద్దేశించింది. వితంతు వివాహం అనగానే దక్షిణ భారతదేశంలో వీరేశలింగం పంతులుగారే గుర్తు వస్తారనడానికి ఈ నవల ఒక నిదర్శనం. భారతికి పంతులుగారితో ప్రత్యక్ష పరిచయంఉన్న ఆధారాలు లేవు కాని భారతికి పంతులుగారిమీద అపారమైన గౌరవంఉన్నట్టు ఈ నవలవల్ల తెలుస్తుంది.

భారతి కొన్ని కథలు కూడా రాశాడు. ఏది రాసినా తన అభిప్రాయాలను, సిద్ధాంతాలను చెప్పడానికే వినియోగిస్తాడు. ఒక సందేశాన్ని ఇవ్వడానికి ప్రయత్నిస్తాడు. నిరర్థకంగా రాయడు. 'స్వర్ణకుమారి' అన్న కథలో తిలక్ రాజకీయ సిద్ధాంతాలను వ్యతిరేకించిన యువకుణ్ణి వివాహం చేసుకోవడానికి ఒక యువతి నిరాకరిస్తుంది. 'ఆరోవంతు' కథలో వర్ణసమానత్వాన్ని బోధించాడు. అస్పృశ్యతా నిర్మూలనం 'ఏడు బురుజుల కోట'కు ఇతివృత్తం. తరాసు, సుమ్మ అనే రెండు వ్యాస గుచ్ఛాలు సులభమైన శైలిలో మనల్ని ఆలోచనల్లో ముంచుతాయి. భారతి 'జ్ఞానపథం' ఒక విచిత్రమైన రచన. నాసికేతో పాఖ్యానం పోలిక కొంచెం ఉంది. ఊహ వాస్తవం రెండూ కలిసిన రచనయిది. భారతి ఆదర్శ రాజ్యంకూడా ఇందులో వర్ణన మిస్తుంది. భారతి ఇంగ్లీషులో కూడా కొన్ని రచనలు చేశాడు. భగవద్గీతను ఆయన తమిళంలోకి అనువదించాడు.

భారతి భాషావిషయంలో తమిళ సాహిత్యంలో ఒకమార్పు తెచ్చాడు. అంతవరకూ అలంకార భరితమైన గ్రాంధికభాషనే తమిళ కవులువాడుతూ వచ్చారు. వస్తువు విషయంలో, శైలి విషయంలో సంగం కవులు పాడుతూ సాధించిన నిరాడంబరతను, సామాన్య జనులకు దగ్గరగా ఉండడాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరువాత తమిళ కవులు సాధించలేక పోయారు. 'పౌరాణి'క ఇతివృత్తాలతో, ప్రాబంధిక శైలితో అలంకార భూయిష్ఠమైన రచనలు తమిళ కవులు చేశారు. భారతి మళ్ళా తమిళ సాహిత్యాన్ని ప్రజల భాషలోకి తెచ్చాడు. ఈ విషయంలో భారతిని మనం గురజాడతో పోల్చవచ్చు. మామూలు తమిళ పదాలనే ఆయన తన రచనల్లో ఉపయోగించాడు. సామాన్యమైన ఇతివృత్తాన్ని, నిత్యజీవితంలోని వాస్తవికతని.సమస్యల్ని తన రచనలకు వస్తువుగా స్వీకరించాడు. ఛందస్సులలో కూడా చాల వరకు పల్లెపదాల ఛందస్సును ఉపయోగించుకున్నాడు. భాష, వస్తువు ఛందస్సు, వీటిలో భారతి గొప్ప మార్పును సాధించాడు.

ఇరవయ్యో శతాబ్దం ప్రారంభంలో దక్షిణ దేశంలో ఉన్న కొద్ది మంది అభ్యుదయ భావాలు కలిగిన రచయితల్లో సుబ్రహ్మణ్యభారతి ఒకడు. దేశంలో రాజకీయ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ, సామాజిక, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం, ఉన్నతి కోసం భారతి సాగించిన కృషి గణనీయ మైనది.

భారతికి దైవభక్తి ఉంది. సంప్రదాయాల మీద గౌరవం కూడా ఉంది. ప్రాచీన వైభవం మీద గర్వం కూడా ఉంది. అయినా సంస్కరణ వాది.

కేవలం గుడ్డిగా భగవంతుణ్ణి నమ్మినందువల్ల సమస్యలన్నీ తీరిపోతాయన్న భావం భారతికి లేదు. ముందు జ్ఞానాన్ని సంపాదించుకోవాలంటాడు. శ్రమ లేకుండా, కృషిచేయకుండా ఏమీ సాధించలేమన్నది భారతి దృక్పథం. ఆయన ఆధ్యాత్మికత సామాజిక వాస్తవికతకు దూరంగా ఉన్నది కాదు. వర్ణభేదాలు, మత భేదాలు ఆయనకు గిట్టవు. ఆయన రచనలు వీటిని తిరస్కరిస్తున్నాయి.

భారతీయ రచయితల్లో లెనిన్‌ను పేర్కొన్న మొదటి వాళ్ళలో భారతి ఒకడు. లెనిన్ రష్యన్ కార్మిక వర్గనాయకుడనీ, ఆయన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాయకత్వంలో రష్యాలో అద్భుతమైన మార్పులు వచ్చాయనీ, లెనిన్ నాయకత్వంలో రష్యాలోని సోషలిస్టు పార్టీ తన లక్ష్యాన్ని సాధించిందనీ భారతి రాశాడు. అక్కడ వ్యక్తికి స్వంత ఆస్థి లేదనీ, సంపద అంతా మొత్తం దేశానికి చెందుతుందనీ రాశాడు.

సుబ్రహ్మణ్యభారతికి గతంమీద కంటె భవిష్యత్తుమీద విశ్వాసం ఎక్కువ. అందుకే ఆయన అంటాడు.

గతం మళ్ళీ రాదు, మూర్ఖులారా!
దుఃఖంలో మునిగి పోతారెందుకు,
గత స్మృతులచే సర్ప దష్టులై ?
గతాన్ని పలకరించ వద్దు
విశ్వాసం పెంచుకోండి
'మనం ఇవ్వేళ పుట్టాం!'
లోకంతో క్రీడిస్తూ ఆనందంలో జీవిద్దాం.

पुस्तकालय

భారతిలో జాతి, మత, భాషా పరమైన సంకుచితత్వం అసలు లేనే లేదు. ఆయన భారతమాత ఎన్ని వైవిధ్యాలున్నా ఒక్కటే. అందుకే-

"ముప్పై కోట్ల ముఖాలున్నాయి ఆమెకు,
కాని హృదయం ఒక్కటే.
పద్దెనిమిది భాషల్ని మాట్లాడు తుందామె,
కాని ఆమె మనస్సు ఒక్కటే." -అంటాడు
జాతీయ కవి సుబ్రహ్మణ్య భారతి.

GURUKUL KANGRI LIBRARY
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar